
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:25 హైదరాబాద్, ఆదివారం, 6 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00

## సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ( అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, జులై 5: ఆర్టీసీలో 151 మండల మహిళా సంఘాల (గ్రూప్‌లకు (అద్దె బస్సుల యజమానులకు) రూ.1.05 కోట్ల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అందజేశారు. అనంతరం మహిళా రచయితలు, కవులు రాసిన మహాలక్ష్మి (మహిళా సాధికారత లో ప్రగతి చక్రాలు) పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మహిళా సమాఖ్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని.. ఇప్పటికే మహిళల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని వెల్లడించారు.



అవకాశాలు ఉన్న ప్రతీ దగ్గర వ్యాపారం కోసం మహిళా సమాఖ్యలకు ఇస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరీమణులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను గ్రౌండ్ లెవెల్లో తెలిసేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈనెల 10 నుంచి 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజలదన్నారు. కుటుంబ పెద్దలు ఆర్థికంగా ఎదిగేలా చేస్తే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా అభివృద్ధిలో తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.లముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ మరోసారి బతికిందన్నారు. త్వరలోనే దాదాపు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసిన రికార్డు నమోదు కాబోతుందని తెలిపారు. 6500 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం నమోదు కాబోతుందని.. ఈ డబ్బులను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామ గ్రామాన సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మహాలక్ష్మి పథకం విజయవంతం కావడం కోసం డ్రైవర్లు, కండక్టర్లు చాలా కష్టపడుతున్నారని వారికి అభినందనలు తెలియజేశారు. ఆర్టీసీలో కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని.. కొత్త నియామకాలు చేస్తున్నామని చెప్పారు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ ఉచిత బస్సును వాడుకుంటున్నారన్నారు. ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వెళ్తోందని మంత్రి ప్రభాకర్ వెల్లడించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 24 గంటల్లోపే మహిళలకు ఉచిత బస్సు పథకం తెచ్చిందని మంత్రి సీతక్క అన్నారు. ఉచిత ప్రయాణమే కాదు మహిళలను బస్సులకు ఓనర్లను చేసిందన్నారు. మహిళల ఎదుగుదలనే సమాజ ఎదుగుదల అని చెప్పుకొచ్చారు. ఆ స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. గతంలో పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని.. వడ్డీలేని రుణాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన మహిళల అనుభవాలను తెలిపే పుస్తకం ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. మండల సమాఖ్యలో ఉన్న మహిళల కోరికలు నెరవేరుతున్నాయన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి 25 వేల కోట్ల రుణాలను మహిళా సంఘాలు పొందాయని పేర్కొన్నారు. తీసుకున్న రుణాలను ఎప్పటికప్పుడు చెల్లిస్తుండడంతో బ్యాంకులు ఇబ్బందులు లేకుండా రుణాలు ఇస్తున్నాయన్నారు. మహిళలందరూ ఎల్లుండి నుంచి సంబరాలు చేయాలని.. ప్రభుత్వ ప్రోత్సహకాలన్నీ సంఘాలు ఉపయోగించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

## కేటీఆర్, హరీశ్ సెకండ్ బెంచ్ లీడర్స్.. వీళ్ల జోక్యం అవసరం లేదు..

తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం హాట్ హాట్?గా కొనసాగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంపై నిన్న చేసిన సవాల్?పై కేటీఆర్ స్పందించడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై ఇప్పటికే మంత్రి సీతక్క సహా పలువురు




స్పందించగా, తాజాగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రియాక్ట్ అయ్యారు. ఈ క్రమంలో కేసీఆర్, రేవంత్ లాంటి ఫస్ట్ బెంచ్ నాయకుల మధ్య జరిగే చర్చల్లో కేటీఆర్, హరీశ్ రావు వంటి సెకండ్ బెంచ్ నాయకుల జోక్యం అవసరమా అని ఎద్దేవా చేశారు.

ఎందుకంటే రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రమ్మని కేసీఆర్?కు సవాల్ చేస్తే, కేటీఆర్ క్లబ్?కు రా అని సమాధానం ఇస్తున్నారని గుర్తు చేశారు. ఇది వారి మధ్య ఉన్న రాజకీయ నైపుణ్యాన్ని స్పష్టంగా చూపిస్తుందన్నారు జగ్గారెడ్డి. కేసీఆర్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా, పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ జాతీయ పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ ఇద్దరి మధ్య రాజకీయ పోరు ఎప్పుడూ ఉంటుంది. కానీ వీరి మధ్యలో కేటీఆర్ ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.

### కేసీఆర్ వైఖరి ఏంటి..

అంతేకాదు కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు గతంలో ఆంధ్ర నాయకులు, ఆంధ్ర ప్రజలపై కూడా తీవ్ర విమర్శలు చేశారని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఆంధ్రోళ్లను దొంగలని, నీళ్లను ఎత్తుకెళ్లారని ఎన్నో అన్నారని చెప్పారు. కానీ కేసీఆర్ సీఎం అయిన తర్వాత జగన్‌మోహన్ రెడ్డిని ఎందుకు ఇంటికి పిలిచాడని పేర్కొన్నారు. ఈ విషయంలో కేసీఆర్ రాజకీయ వైఖరి ఏంటో స్పష్టంగా తెలుస్తుందని జగ్గారెడ్డి తెలిపారు.

రేవంత్ రెడ్డి సవాళ్లపై కేటీఆర్ ప్రెస్ మీట్‌లు రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపవన్నారు. కేటీఆర్ రాజకీయంగా రేవంత్‌తో సమానంగా తలపడాలంటే, బీఆర్ఎస్ ప్రతిపక్ష హోదాను కేసీఆర్ నుంచి తీసుకుని మాట్లాడాలని జగ్గారెడ్డి అన్నారు. మరోవైపు తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించినట్లు గుర్తు చేశారు జగ్గారెడ్డి. సోనియా గాంధీ ఉద్యమకారులపై ఒక్క బుల్లెట్ కూడా పడకూడదని చెప్పారని, కేసీఆర్‌ను నిమ్స్‌లో చేర్చి, ఉద్యమానికి మద్దతు ఇచ్చింది కూడా కాంగ్రెస్ అని వెల్లడించారు. చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనేనని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## బిజెపి తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరించిన రామచందర్‌రావు

హైదరాబాద్ జూలై 5 భారతీయ జనతా పార్టీ తనకు గొప్ప అవకాశం ఇచ్చిందని తెలంగాణ బిజెపి నూతన అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వం అనేక సంవత్సరాలుగా రాష్ట్ర బిజెపికి మార్గదర్శకంగా ఉన్నారని ప్రశంసించారు. బిజెపి తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్‌రావు బాధ్యతల స్వీకరించారు. కిషన్‌రెడ్డి నుంచి రామచందర్‌రావు బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

## గుండెపోటు మరణాలు.. కొవిడ్ వ్యాక్సిన్.. తేల్చిచెప్పిన నివేదిక..

బెంగళూరు: నెలరోజుల్లో 20 మందికి పైగా యువకులు గుండెపోటుతో మరణించడానికి కొవిడ్ వ్యాక్సిన్ కారణం కావచ్చనే అనుమానాలను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల వ్యక్తం చేశారు. దీంతో కొవిడ్ వ్యాక్సిన్‌కు, గుండెపోటు మరణాలకు ఏదైనా సంబంధం ఉందా? అనే విషయాన్ని తేల్చడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. తాజాగా నిపుణుల కమిటీ అధ్యయనం పూర్తి చేసింది. అధ్యయనంలో తేలిన విషయాన్ని వెల్లడించింది. ఆకస్మిక మరణాలకు, కొవిడ్ టీకాలకు సంబంధం లేదని స్పష్టం చేసింది. యువకుల ఆకస్మిక గుండెపోటు మరణాలకు 'లాంగ్ కొవిడ్' కారణం కావచ్చడనానికి ప్రస్తుత గణాంకాలు ఏమాత్రం సపోర్ట్ చేయడం లేదని తెలిపింది.

'కొవిడ్ ఫేజ్ ముగిసిన వెంటనే ఆకస్మిక గుండెపోటు మరణాలు పెరిగాయి. అయితే కొవిడ్ ముగిసిన సుదీర్ఘ కాలం తర్వాత ఈ తరహా మరణాల్లో ఎంత మాత్రం నిజం లేదు. కొవిడ్ మహమ్మారి ముగిసి మూడేళ్లయింది' అని ఆ నివేదిక పేర్కొంది.

కొవిడ్‌కు, ఆకస్మిక గుండెపోటు మరణాల మధ్య ఎలాంటి సంబంధమైనా ఉందా? అనే అంశంపై అవగాహనకు ప్రపంచవ్యాప్తంగా ప్రచురితమైన పలు రీసెర్చ్ పేపర్లను తాము అధ్యయనం చేసినట్టు నిపుణుల కమిటీ తెలిపింది. అయితే, చాలామటుకు అధ్యయనాలు కొవిడ్ వ్యాక్సిన్‌కూ, ఆకస్మిక గుండెపోటు మరణాలకు సంబంధం లేదని తేల్చినట్టు పేర్కొంది. నిజానికి దీర్ఘకాలంలో గుండెపోటు మరణాలు సంభవించకుండా కొవిడ్ వ్యాక్సిన్ నుంచి రక్షణ లభిస్తున్నట్టు తమ పరిశీలనలో తేలిందని చెప్పింది.

ఈ అధ్యయనం కోసం నిపుణుల కమిటీ 45 ఏళ్ల లోపు వయసున్న 251మంది పేషెంట్లను అబ్జర్వ్ చేసింది. వీరంతా శ్రీజయదేవ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్డియో వాసిక్యులర్ సైన్సెస్‌లో ప్రస్తుతం హృద్రోగ సమస్యలు ఎదుర్కొంటున్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకూ ఈ అధ్యయనం సాగించింది. ఈ డేటాను ఇదే తరహాలో 2019 ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకూ జరిపిన అధ్యయనంతో కూడా సరిపోల్చింది.

## భారీ వరదలు.. 20 మంది మృతి

న్యూఢిల్లీ

ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఒక్క హిమాచల్ ప్రదేశ్లోనే ఆకస్మిక వరదల ధాటికి పలు ఘటనల్లో ఇప్పటివరకు 20 మంది మరణించినట్లు మంత్రి జగత్ సింగ్ తెలిపారు. రూ.వందల కోట్ల నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. ఉత్తరాఖండ్లోని ఉత్తరకాశి జిల్లాలో యమునోత్రి జాతీయ రహదారిలోని సిలాయ్ బైండ్లో ఆదివారం కొండచరియలు విరిగిపడ్డాయి. అటు ఇరు రాష్ట్రాల్లోనూ రెడ్, ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది.

## మోడీ దిగ్రేట్.... 25 దేశాల అవార్డులు..

న్యూఢిల్లీ, జూలై 5,

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ట్రినిడాడ్-టొబాగో అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్-టొబాగో' లభించింది. ఈ గౌరవాన్ని ఆ దేశ అధ్యక్షురాలు క్రిస్టీన్ కంగలూ ఆయనకు ప్రదానం చేశారు. ఇది ఒక విదేశీ దేశం ప్రధానమంత్రి మోడీకి ఇచ్చిన 25వ అంతర్జాతీయ గౌరవం. గతంలో, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా అనేక దేశాల నుండి ఆయన అత్యున్నత గౌరవాలను కూడా అందుకున్నారు. ఇప్పటి వరకు విదేశాల అత్యున్నత పురస్కారాలు పొందిన ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు.ఈ గౌరవంతో, ప్రధానమంత్రి మోదీ రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్-టొబాగో చరిత్రలో ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న తొలి విదేశీ నాయకుడిగా నిలిచారు. ఈ గౌరవాన్ని భారత్-ట్రినిడాడ్ మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాలు, ప్రపంచ వేదికలలో భారతదేశం చురుకైన పాత్ర, ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి గుర్తింపుగా భావిస్తున్నారు.అత్యున్నత జాతీయ పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో'ను అందుకున్నందుకు మీకు, మీ ప్రభుత్వానికి, మీ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని' ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల తరపున ఈ గౌరవాన్ని నేను ఉమ్మడి గర్వంగా అంగీకరిస్తున్నాను. ఈ గౌరవం మొదటిసారిగా ఒక విదేశీ నాయకుడికి ఇవ్వడటం మన ప్రత్యేక సంబంధాల బలాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సంబంధం మన ఉమ్మడి చరిత్ర, సాంస్కృతిక వారసత్వంపై ఆధారపడి ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.180 సంవత్సరాల క్రితం భారతదేశం నుండి ఇక్కడికి వచ్చిన ప్రజలు మన స్నేహానికి పునాది వేశారని ప్రధాని మోదీ అన్నారు. వారి చేతులు ఖాళీగా ఉన్నప్పటికీ, వారి మనస్సులు భారతీయ నాగరికత, సంస్కృతి, వైవిధ్యంతో సమృద్ధిగా ఉన్నాయి. వారు నాటిన పరస్పర సామరస్యం, సద్భావన విత్తనాలు నేడు ట్రినిడాడ్ సాకారం అవుతున్నాయి. మన ఉమ్మడి సంప్రదాయం, సంస్కృతి, ఆచారాలను ఇప్పటికీ భారతీయ సమాజం పరిరక్షించడం చాలా గర్వకారణం అని ప్రధాని మోదీ కొనియాడారు.అధ్యక్షుడు కనగలును ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ, మీ పూర్వీకులు తమిళనాడుకు చెందినవారని, ఇది తిరువళ్ళువర్ జీ పుట్టిన ప్రదేశం అని అన్నారు. బలమైన దేశాలకు 6 విషయాలు ఉండాలని తిరువళ్ళువర్ జీ అన్నారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ధైర్యవంతులైన సైన్యం, దేశభక్తిగల పౌరులు, వనరులు, మంచి ప్రజా ప్రతినిధులు, బలమైన రక్షణ, ఎల్లప్పుడూ మనతో పాటు నిలిచే స్నేహపూర్వక దేశాలు. ట్రినిడాడ్-టొబాగో భారతదేశానికి చాలా స్నేహపూర్వక దేశం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.ప్రధాని మోదీ, ట్రినిడాడ్ అధ్యక్షురాలు క్రిస్టీన్, ప్రధాని కమలాతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరిపారు. ట్రినిడాడ్ పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. 1999 తర్వాత భారత ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి.

భారత శక్తి
VOICE OF INDIAN

# మూడుకి త్వరలోనే జెట్ ఇంజన్ లా ఆర్థిక వ్యవస్థ ఎస్ అండ్ పి

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా భారత్ మాత్రం జీడీపీలో దూసుకెళ్తోంది. అగ్రదేశాల జీడీపీ ఎలా ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని ప్రపంచ సంస్థలే చెబుతున్నాయి. ఇటీవలే జపాన్ ను అధిగమించి ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించింది. 2030 నాటికి జర్మనీని సైతం అధిగమించి మూడో అతిపెద్ద ఎకానమీ దేశంగా భారత్ నిలుస్తుందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 77వ ఫౌండేషన్ డే వేడుకల్లో ఆయన ప్రసంగించారు. గత 11 ఏళ్లలో మన దేశ జీడీపీ డబుల్ అయ్యిందని చెప్పారు. 2014లో దేశ జీడీపీ 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంటే 2025లో అది 4.3ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. మోడీ చేపట్టిన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందన్నారు. పేదల అభ్యున్నతి కోసం మోడీ ఎన్నో పథకాలు తీసుకొచ్చినట్లు తెలిపారు.మోడీ స్కీమ్ లతో 27 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద 4 కోట్ల మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా 15.4 కోట్ల మందికి నల్లా కనెక్షన్ల ద్వారా తాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ స్కిమ్ తో 70కోట్ల మందికి రూ.5లక్షల బీమా అందిస్తున్నామన్నారు. ఇవన్నీ దేశాభివృద్ధికి మోడీ ప్రభుత్వ నిబద్ధతకు అద్దం పడుతున్నాయని చెప్పారు.అంతేకాకుండా విదేశీ పెట్టుబడులను సాధించడంలో భారత్ సక్సెస్ అయ్యిందని పూరీ అన్నారు. ఇది గత దశాబ్దంతో పోలిస్తే 143శాతం పెరిగిందన్నారు. వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్‌లు 2013-14 ఆర్థిక సంవత్సరంలో 3.6 కోట్లుగా ఉంటే.. 2024-25 ఆర్థిక ఏడాదిలో 8.5 కోట్లకు పెరిగాయని తెలిపారు. భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని ఏఐ సాంకేతికతను వాడుకుంటూ చార్టెడ్ అకౌంటెంట్స్ ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలంటే ఇది చాలా అవసరమని హర్దీప్ సింగ్ పూరీ నొక్కి చెప్పారు. 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టి ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని ాడఖ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది.ాడఖ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇ-కామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది.. ఈ ఏడాది వృద్ధికి... బలమైన దేశీయ గిరాకీ, తయారీ, సేవల రంగాల నుంచి మద్దతు లభిస్తుందని పేర్కొంది. చైనాలో ప్రభుత్వ మౌలిక సదుపాయాల పెట్టుబడులు, ప్రైవేట్ పెట్టుబడుల కొరతను పాక్షికంగా భర్తీ చేస్తున్నాయని వివరించింది. అయితే స్థిరాస్తి రంగంలోని సవాళ్ల వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థలో ఎదురు గాలులు వీస్తున్నాయని ఐరాస నివేదిక స్పష్టం చేసింది. భారత్‌లో మాత్రం ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు,బహుళజాతి కంపెనీల పెట్టుబడుల్లో గణనీయంగా వృద్ధి నమోదైందని గుర్తుచేసింది. ఆర్థిక కార్యకలాపాల తీరును తెలియజేసే..మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్-ఖఓఎ2023 మూడో త్రైమాసికంలో ఒక్క భారత్ మినహా ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నింటిలో క్షీణించిందని వెల్లడించింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల కంటే అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే పెట్టుబడులు బలంగా ఉన్నాయని పేర్కొంది. భారత్‌లో 2023లో పెట్టుబడుల సెంటిమెంట్.బలంగానే ఉందని తెలిపింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు తమ సరఫరా గొలుసులను మారుస్తుండడంవల్ల అనేక దేశాలు భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా చూస్తున్నాయని ఐరాస నివేదిక విశదీకరించింది. ఇది భారత్‌కు కలిసొస్తోందని విశ్లేషించింది. 2023లో ప్రకృతి విపత్తులు దక్షిణాసియా ప్రాంతాన్ని ప్రభావితం చేశాయన్న ఐరాస నివేదిక జులై, ఆగస్టులో భారత్, నేపాల్., బంగ్లాదేశ్‌లో చాలాప్రాంతాలు అనావృష్టిని ఎదుర్కొన్నాయని తెలిపింది.

# నాగబాబుకు పదవీ యోగ్యం లేనట్టేనా

విజయవాడ, జూలై 5



జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. ఆయనకు మంత్రి పదవి వస్తుందని అందరూ భావించారు. అంతకు ముందయితే నాగబాబుకు శాఖలను కేటాయిస్తూ కూడా పెద్దయెత్తున ప్రచారం జరిగింది. అయితే ఇప్పటి వరకూ నాగబాబుకు మంత్రిపదవి ఊసే ఇప్పుడు వినపడటకపోవడం వెనక అనేక కారణాలున్నాయని అంటున్నారు. ఎమ్మెల్సీ అయిన వెంటనే నాగబాబును మంత్రి పదవిలోకి తీసుకుంటామని స్వయంగా పవన్ కల్యాణ్ తో పాటు చంద్రబాబు నాయుడు కూడా మీడియా చిట్ చాట్ లో ప్రకటించడంతో ఆయనకు మంత్రి పదవి ఖాయమనుకున్నారు. కానీ తర్వాత ఇటు చంద్రబాబు, అటు పవన్ కల్యాణ్ లు ఇద్దరూ ఈ విషయంలో కొంత ఆలోచనలో పడినట్లు సమాచారం.నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖ ఇస్తారని ప్రచారం కూడా జరిగింది. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల ప్లస్ లు, మైనస్ లు బేరీజు వేసుకుంటే తీసుకోకపోవడమే మంచిదన్న నిర్ణయానికి వచ్చినట్లుంది. ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో ఇంకా ఒక పదవి ఖాళీగా ఉంది. ఆ పదవిలో నాగబాబు కంటే వేరు వారికి ఇస్తే రాజకీయంగా కొంత ప్రయోజనం చేకూరుతుందని చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ భావించినట్లు తెలిసింది. నిజానికి నాగబాబుకు సామాజికవర్గం కూడా శాపంగా మారింది. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కేబినెట్ లో జనసేన నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు ఉన్నారు. అందులో నాదెండ్ల మనోహర్ మినహాయిస్తే మిగిలిన ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారు. నాగబాబుకు కూడా పదవి ఇస్తే నలుగురిలో ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవులు ఇచ్చినట్లవుతుంది. కాపుల్లో అసంతృప్తి... అలాగే తెలుగుదేశం పార్టీలో నూ కాపు సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి టీడీపీ కూడా మంత్రి పదవులు ఇచ్చింది. పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు కూడా కేబినెట్ లో ఉండటంతో ఎక్కువ మంది కాపులకు కేబినెట్ లో అవకాశం ఇచ్చినట్లవుతుందన్న భావన కలుగుతుందని చంద్రబాబు నాయుడు కూడా పవన్ తో చెప్పినట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీలోనూ కాపు సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అనేక మంది మంత్రి పదవి కోసంఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో నాగబాబును మంత్రివర్గంలో తీసుకుంటే కాపు సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఒకింత అసంతృప్తికి లోనయ్యే అవకాశముందన్న అంచనాలు కూడా మంత్రిపదవి దక్కకపోవడానికి కారణంగా చెబుతున్నారు. రాజకీయ నేత కాకపోవడంతో... నాగబాబు రాజకీయ నేత కాదు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశం లేదు. ప్రజల్లో నేరుగా గెలిచింది లేదు. ఇప్పటి వరకూ ఎమ్మెల్సీలకు చంద్రబాబు మంత్రివర్గంలో చోటు కల్పించలేదు. ఎమ్మెల్సీగా ఒకరికి అవకాశమిస్తే వారి నుంచి కూడా డిమాండ్ అధికమవుతుందని అంటున్నారు. సినిమా నటుడిగా ప్రజల్లోకి పెద్దగా తిరగలేని నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చినందున ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువని భావించి చంద్రబాబు పవన్ కల్యాణ్ కు నచ్చ చెప్పి అంగీకరింప చేసినట్లుతెలిసింది. మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతోనే నాగబాబు కూడా ఎమ్మెల్సీ పదవి వచ్చిన తర్వాత పెద్దగా యాక్టివ్ గా కనిపించకపోవడానికి కారణమిదేనని అంటున్నారు. మొత్తం మీద నాగబాబుకు మంత్రి పదవి దక్కడం ఇప్పట్లో లేనట్లే కనిపిస్తుంది.

# అనకాపల్లి జిల్లా కార్యాచరణ సమావేశం పాల్గోన్న మంత్రి కొల్లు రవీంద్ర

అనకాపల్లి

పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే విజన్ 2047-ఖ4 కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి కలక్టరేట్ సమావేశ మందిరంలో స్వర్ణంధ్ర 2047 కార్యక్రమం లో భాగంగా జిల్లా దార్శనికత కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా స్థాయి కమిటీ సమావేశన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, సీ ఎస్ ఆర్ ప్రతినిధులతో జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర ఎక్సయిజ్ మారియు భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అనకాపల్లి లోకసభ సభ్యులు డాక్టర్ సీ ఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , యల మంచిలి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, సుందరాపు విజయ్ కుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ముందుగా జిల్లా ప్రణాళికాధికారి జి .రామారావు ప్రభుత్వ ప్రవేటు ప్రజల భాగస్వామ్యం (పి 4) పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఇంచార్జ్ మంత్రి, కలక్టర్, ఎం పి, శాసనసభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ - స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో విజన్ డాక్యుమెంట్స్ తయారు చేసుకోవాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గాల వారీగా బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ఆదాయం, కుటుంబ ఆదాయాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలపై చర్చించుకున్నామన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయం, సర్వీసు, ఇండస్ట్రీ రంగాల వారిగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు సూచించారని ఆయన పేర్కొన్నారు.

విశాఖ జిల్లా తలసరి ఆదాయ. రూ.4లక్షలుగా ఉంటే.. అనకాపల్లి తలసరి ఆదాయం కేవలం రూ.2లక్షలకు పరిమితం కావడం బాధాకరమని, ఇంత వ్యత్యాసం ఉండటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పి 4 కార్యక్రమం ద్వారా పేదరికంలో ఉండే వారికి ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు చర్యలు తీసుకోబోతున్నామన్నారు. అనకాపల్లి జిల్లాలో 64,518 మంది బంగారు కుటుంబాలను గుర్తించగా, లక్ష మందికి పైగా కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటుగా ప్రైవేట్ వ్యక్తుల ప్రోత్సాహం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో తోడ్పాటు అందించడం ద్వారా మాత్రమే పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. అనకాపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 2104 బంగారు కుటుంబాలు గుర్తించి 1700 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. చదువుతో పాటుగా ఆర్థిక తోడ్పాటు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రపంచంలో ఎవరూ తీసుకొని వినూత్న కార్యక్రమం మన రాష్ట్రంలో రూపొందించామన్నారు. గతంలో జన్మ భూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం దేశ విదేశాల నుండి వచ్చారని, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో ఎన్నారై లను గుర్తించి పేదరికం పట్ల పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని అధికారులను ఇంచార్జ్ మంత్రి ఆదేశించారు.

# ఏపీ పింఛన్ అనర్హులపై వేటు

## 10 శాతం మంది దొంగ సర్టిఫికెట్లే

విజయవాడ, జూలై 5,

దివ్యాంగుల పింఛన్లలో అక్రమాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో అనర్హులు అక్రమంగా సర్టిఫికెట్లు పొందినట్లు గుర్తించారు. ఇప్పటివరకు లక్ష మంది అనర్హులను గుర్తించి పింఛను నిలిపివేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దళారులు, వైద్యులు కుమ్మక్కై ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. పరీక్షలకు హాజరుకాని వారిలోనూ అనర్హులు తేలారు. త్వరలోనే దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్‌ల అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది.. ముఖ్యంగా దివ్యాంగుల పింఛన్లలో అక్రమాలు జరిగాయని గుర్తించింది. గత ప్రభుత్వ హయాంలో కొందరు అనర్హులు అక్రమంగా సర్టిఫికెట్లు పొందారని ఆరోపణలు వచ్చాయి.. ఈ మేరకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఐదారు నెలలుగా అనర్హులను గుర్తించి పింఛన్లు తొలగించే ప్రక్రియను చేపట్టింది. ఈ మేరకు చేపట్టిన తనిఖీల్లో.. ఇప్పటివరకు లక్ష మంది అనర్హులను గుర్తించారు.. వారికి పింఛను ఆపే విషయమై ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.గత ప్రభుత్వంలో కొందరు దళారులు, వైద్యులు కుమ్మక్కయ్యారనే విమర్శలు వచ్చాయి. దివ్యాంగులకు సర్టిఫికెట్లు ఇప్పించేందుకు ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు డబ్బులు వసూలు చేశారనే ఆరోపణల వచ్చాయి. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగ పింఛన్ల కోటాలో వినికిడి లోపంతో పాటుగా మానసికంగా సమస్యలు (ఒకటి కంటే ఎక్కువ వైకల్యాలు) ఉన్నట్లుగా తప్పుడు సర్టిఫికెట్లు సృష్టించారని గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకు రూ.6 వేల చొప్పున 7.86 లక్షల మంది దివ్యాంగులకు పింఛను పంపిణీ చేస్తున్నారు. అయితే వీరిలో చాలామందికి పరీక్షలు నిర్వహించారు.. అయితే చాలామంది ఈ పరీక్షలకు రాకుండా దూరంగా ఉన్నారు.. అయితే వచ్చిన వారిలో కూడా ఎక్కువ మంది అనర్హులుగా తేలారట.

దివ్యాంగులు, ఆరోగ్య పరమైన సమస్యలున్న వారి కోటాలో రూ.6 వేలు, రూ.15 వేల పింఛన్లు తీసుకునే వారు ఉన్నారు. వారిలో చాలామంది అనర్హులు ఉన్నారని ఆరోపణలు రాగా.. వెంటనే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఆరోగ్యశాఖ, సెర్ప్ అధికారుల ఆధ్వర్యంలో దివ్యాంగుల కోటాలో పింఛన్‌లు పొందుతున్నవారికి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.5 లక్షల మందికి పరీక్షలు చేయించుకోవాలని సమాచారం ఇవ్వగా.. వీరిలో 50 వేల మంది అసలు పరీక్షలు చేయించుకోవడానికి రాలేదు. మిగిలిన వారిలో దాదాపు 3 లక్షల మందికి వైకల్యాలు ఉన్నట్లు గుర్తించారు అధికారులు. 'మిగిలిన వారిలో 60 వేల మందికి 40% కంటే తక్కువ వైకల్యం.. మరో 40 వేల మందికి వైకల్యం ఉన్నా కోలుకునే అవకాశం ఉంది' అని తేలిందట. నవంబర్ వరకు ఈ పరీక్షలు జరుగతాయంటున్నారు.ఏపీ వ్యాప్తంగా చూస్తే.. విజయనగరం, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో ఎక్కువమంది అనర్హులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత శ్రీకాకుళం, కృష్ణా, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఎక్కువమంది అక్రమంగా సర్టిఫికెట్లు పొందారని గుర్తించారు. ప్రతి నెలా రూ.15 వేల పింఛను తీసుకునేవారు మొత్తం 24 వేల మంది ఉంటే.. వారిలో 23,763 మందికి పరీక్షలు చేయగా 13 వేల మంది అనర్హులుగా గుర్తించారు. అయితే వీరి పింఛన్ విషయంలో ఏం చేయాలన్న దానిపై అధ్యయనం చేస్తోంది ప్రభుత్వం. ప్రస్తుతానికి వారి పింఛను ఆపే విషయమై ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం. రూ.6 వేల పింఛను తీసుకునే వారు 7.86 లక్షల మంది ఉంటే.. పరీక్షలకు పిలిచిన వారి సంఖ్య 4.50 లక్షలు కాగా.. హాజరు కాని వారు 50 వేలమంది ఉన్నారు. వైకల్య సమస్య ఉన్నవారు 2 లక్షల మంది కాగా.. అనర్హులు లక్ష మంది అని తేలింది.. వీరికి పింఛన్ కట్ చేసే అవకాశం ఉంది.. దీనిపై త్వరలో ఓ క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న ప్రైవేట్ కంపెనీ బస్సు

రేణిగుంటఆగి వున్న లారీని ఒక ప్రైవేట్ కంపేనీ బస్సు ఢీకొట్టింది. ఘటనలో ఒకరు మృతి చెందారు. పదకొండు మందికి గాయాలు అయ్యాయి. రేణిగుంట నారాయణ కళాశాల సమీపంలో ఘటన జరిగింది. మృతురాలు అమర్ రాజా కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ఉషా మహాలక్ష్మి (25)గా గుర్తించారు. గాయపడిన క్షతగాత్రులను అమరాజ హాస్పిటల్ కు తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. రేణిగుంట ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసారు.

# వ్యవసాయ కూలీ రాత మార్చిన డైమండ్

కర్నూలు జూలై 5,

కంటికి కనిపించని ఆశతో.. మట్టిలో మెరిసే ఆ వజ్రం కోసం వెతుకుతూ ఎంతో మంది ఇక్కడకు వస్తుంటారు. వజ్రాల కోసం రేయింబవళ్లు గాలిస్తుంటారు. కానీ ముందే అనుకున్నట్లు మనకంటూ రాసుంటే.. అదే మన ఒళ్లో వచ్చి వాలుతుందని. అలా ఎంతో మంది వజ్రాల కోసం వేట సాగిస్తున్నా దొరకని వజ్రం.. ఓ కూలీకి దొరికింది. దీంతో ఆ కూలీ రాత మారబోతోంది. తొలకరి వర్షాలు ప్రారంభమైన తర్వాత కర్నూలులో వజ్రాలవేట ప్రారంభమవుతుంది. కొంత మంది అదృష్టవంతులకు వజ్రాలు దొరుకుతూ ఉంటాయి. ఇలా అదృష్టం ఓ మహిళా వ్యవసాయ కూలీని వరించింది. కర్నూలు జిల్లాలోని తుగ్గలి మండలంలోని పెండెగల్లు గ్రామంలో ఒక మహిళా వ్యవసాయ కూలీకి 15 క్యారెట్ల వజ్రం దొరికినట్లుత ?లుస్తోంది. కర్నూలు జిల్లాలో, ముఖ్యంగా తుగ్గలి మరియు వజ్రకరూర్ ప్రాంతాల్లో, ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వజ్రాల కోసం పొలాల్లో వెతకడం సాధారణం. ఈ ప్రాంతం వజ్రాల నిక్షేపాలకు ప్రసిద్ధి చెందింది, అదృష్టం కలిసొస్తే జీవితం మారిపోతుందనే ఆశతో స్థానికులు ఈ వేటలో పాల్గొంటారు. ఈ వజ్రాన్ని కొనుగోలు చేసేందుకు ఓ వ్యాపారి పది లక్షలు ఆఫర్ చేసినట్లుగా తెలుస్తోంది. కానీ దాని విలువ యాభై లక్షలు ఉంటుందన్న కారణంగా ఆ వ్యవసాయకూలీ కుటుంబం అమ్మకం జరపలేదు. 15 క్యారెట్ల వజ్రం చాలా ఖరీదైనది. 15 క్యారెట్ల వజ్రం అనేది చాలా పెద్ద పరిమాణంలో ఉంటుంది. సాధారణంగా, అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక క్యారెట్ వజ్రం ధర వి1,000 నుంచి వి20,000 (సుమారు రూ. 85,000 నుంచి రూ. 17 లక్షలు) వరకు ఉంటుంది, ఇది నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. 15 క్యారెట్ల వజ్రం, మంచి నాణ్యత కలిగి ఉంటే, దాని విలువ సుమారు వి15,000 నుంచి వి300,000 (రూ. 12.75 లక్షలు నుంచి రూ. 2.55 కోట్లు) లేదా అంతకంటే ఎక్కువ లభించే అవకాశం ఉంది. పొలం పనులు చేస్తున్న ఓ మహిళా కూలీకి 15 క్యారెట్ల బరువైన వజ్రం దొరికింది. పొలం పనులు చేస్తున్న సమయంలో మట్టిలో మెరుస్తూ ఓ రాయి కనిపించింది. ఏంటా అని చూస్తే.. అది వజ్రం. దీంత ఆ కూలీ పంట పండింది. వజ్రం దొరికిన విషయం తెలిసీ.. ఈ వజ్రం కోసం అప్పుడే బేరసారాలు కూడా మొదలైనట్లు సమాచారం. అయితే బేరం కుదరకపోవటంతో ఆ కూలీ.. వ్యాపారికి అమ్మకుండా వజ్రాన్ని తన వద్దే ఉంచుకున్నట్లు తెలిసింది. వ్యాపారి వజ్రాన్ని రూ.10 లక్షలకు ఇవ్వాలని కోరితే.. ఆ కూలీ రూ.50 లక్షలు చెప్తున్నట్లు తెలిసింది. ఈ వార్త ఇప్పుడు తుగ్గలి మండలంలో హాట్ టాపిక్‌గా మారింది.మధ్యప్రదేశ్‌లోని పన్నా జిల్లాలో 2.69 క్యారెట్ల వజ్రం రూ. 50 లక్షలకు అమ్ముడుపోయిన సందర్భం ఉంది. 15 క్యారెట్ల వజ్రం, సమాన నాణ్యత ఉన్నట్లయితే, దాని విలువ రూ. 2-5 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ కావచ్చునని నిపుణులు చెబుతున్నారు. అయితే కర్నూలులో వ్యవసాయకూలీకి లభించిన 15 క్యారెట్ల వజ్రం ఖచ్చితమైన నాణ్యత, రంగు అధికారిక సమాచారం లేదు కాబట్టి ఖచ్చితమైన విలువ అంచనా వేయడం కష్టమే. వారికి ఈ అంశాలపై అవగాహన ఉండదు కాబట్టి స్థానిక వ్యాపారులకే ఇచ్చే అవకాశం ఉంది. ఒక్క వజ్రం కనుగొనడం వల్ల కూలీలు లేదా రైతుల జీవితాలు ఆర్థికంగా మారిపోతాయి. కర్నూలు ప్రాంతంలో కనుగొనబడే వజ్రాలు వాటి నాణ్యతను బట్టి విలువైనవిగా ఉంటాయి. 15 క్యారెట్ల వజ్రం అనేది అసాధారణమైన పరిమాణం అని చెబుతున్నారు. వజ్రాలు దొరికితే చాలు.. జీవితం మారిపోతుదని కూలీలు అనుకుంటారు. అందుకే ఎక్కువ మంది వర్షాకాలంలో ఇతర పనులు వదిలేసి.. వజ్రాల వేట ప్రారంభిస్తారు. మొత్తం జల్లెడ పడతారు. గతంలో పలువురికి ఇలా వజ్రాలు దొరికాయి. వారి జీవితాల్లో ఆర్థిక కష్టాలు తొలగిపోయాయి.

# నాలుగేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి తీవ్రగాయాలు

సత్తెనపల్లి సత్తనపల్లి పట్టణంలోని 12 వార్డు, రఘురాం నగర్ నందు, వీధి కుక్కలు హల్ చేస్తున్నాయి. తాజాగా దేశినేని అశోక్ (4) అనే బాలుడి పై కుక్క దాడి చేసింది. ఘటనలో ఆరు గాట్లు పడ్డాయి. బాలుడి కేకలకు స్థానికులు అప్రమత్తమై కుక్కను తరిమి కొట్టారు. చికిత్స కొరకు బాలుడిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఏరియా వైద్యశాలలో బాలుడికి చికిత్స అందిస్తున్నారు. బాలుడికి ప్రాణాపాయం తప్పింది. మున్సిపాలిటీ సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుపై ద్విచక్ర వాహనాలు వెళ్తున్న కుక్కలు వాహనదారులు వెంట పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

భారత శక్తి

ఆదివారం, 6 జూలై 2025

## ఇంత అధ్వాన్నంగా రోడ్డుంటే ఏం చేస్తున్నారు?

**బావూపేట రహదారిపై మోకాళ్ల లోతు నీటి నిల్వ**

**కరీంనగర్ సిరిసిల్ల వెళ్లే ప్రయాణీకుల తీవ్ర అవస్థలు**

**అటుగా వెళుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్**

**రోడ్డు దుస్థితిపై ఆరా**

**గత కొద్దిరోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని**

**వాపోయిన స్థానికులు, వాహనదారులు**

**వరుస ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు**

**పట్టించుకోవడం లేదని ఆవేదన**

**వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బి అధికారులకు**

**ఫోన్ చేసి కేంద్ర మంత్రి**

**తక్షణమే రహదారిని బాగుచేయాలని ఆదేశం**

కరీంనగర్

అధికారిక కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ నుండి సిరిసిల్ల జిల్లాకు వెళుతున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గమధ్యలో బావూపేట రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లుండటాన్ని చూసి బండి దిగారు. ఆ నీటిలో ప్రయాణం చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న వాహనదారులను, ప్రయాణీకులను చూశారు. కేంద్ర మంత్రి ఆగడంతో స్థానికులు ఆయన వద్దకు రావడంతో ఈ నీళ్లు ఎప్పటి నుండి ఉన్నాయి? అధికారుల ద్రుష్టికి తీసుకురాలేదా? అని అడిగారు. గత 15 రోజులుగా రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉన్నాయని, అధికారుల ద్రుష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని స్థానికులు వాపోయారు. ఈ నీటిలో ప్రయాణం చేయడంవల్ల భారీగా ట్రాఫిక్ జాం అవుతోందని, వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. నిన్ననే మూడు ఆటోలు బోల్తా పడ్డాయని, అందులో ప్రయాణిస్తున్న వారు గాయాలతో బయటపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంచెం వాన కురిసినా ఈ రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉంటున్నాయని చెప్పారు.

ఇంత జరుగుతున్నా తన ద్రుష్టికి ఎందుకు తీసుకురాలేదని, స్థానిక నేతలు అధికారులపై ఎందుకు ఒత్తిడి తేలేదని అసహనం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే ఆర్ అండ్ బి ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ప్రజలు ఇంతగా ఇబ్బంది పడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తగిన నిధులు లేవని జవాబివ్వడంతో వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేసి తక్షణమే బావూపేట రహదారిని బాగు చేయాలని, ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బంది రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ మేరకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

## సింహాచలంలో భక్తుల రద్దీ

విశాఖపట్నం జూలై 5,

విశాఖ సింహాచలం భక్త జనంతో కోలాహాలంగా మారింది. దక్షిణ భారత దేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహచలం శ్రీవరహా లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో భక్తుల కోలాహాలం నెలకొంది. సింహగిరి భక్తులతో శోభాయమానంగా నిలిచింది. భక్తుల హరి నామస్మరణతో సింహగిరి పులకరించింది. సింహద్రినాధుడు జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకుని ప్రత్య క్షంగా పరోక్షంగా జంటలు స్వామి వారి స్వాతి హోమాన్ని వీక్షించారు. ఆలయ అర్చకులు తెల్లవా రుజామునే సింహగిరిపై ప్రభాత ఆరాధానలు పూర్తిచేశారు. తదుపరి సుదర్శన స్వామిని ఆలయ మండపంలో ఆశీనులను చేసి ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజు స్వామి, మరోవైపు శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా ఆలయ స్థానాచార్యు లు టి పి రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యు లు పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు కలశారాధన, మండ పం, బింభారాధనలు పూర్తి చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ స్వామి వారి స్వాతి హోమం లో పాల్గొని స్వామిని సేవించారు. అనంతరం భక్తులచే నృసింహ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ చేయించారు. సింహద్రినాధుడునకు భక్తులు పూజలు గావించారు. ఇక అగ్ని ప్రతిష్టాపన, పంచ శుక్తాలు, నృసింహ సుదర్శన మూలమంత్రాలు అవహనం గావించారు. మహా పూర్ణాహుతి పూర్తి చేసి కలశతో ఆలయ ప్రదక్షిణ గావించారు. అందులో పవిత్ర జలాలను భక్తులకు ప్రోక్షణ గావించారు. భక్తులకు వేదపండితుల ఆశీర్వాదం అందజేసి యజ్ఞప్రసాద వితరణ అనంతరం భక్తులంతా సింహాద్రినాధుడు ను దర్శించుకుని సేవించుకున్నారు.

## బంజారా మహావీరుడు లక్కీషా చరిత్ర పై పరిశోధన చేయాల్సిన అవసరం వుంది

హైదరాబాద్లక్కీషా బంజారా చరిత్ర పై పరిశోధన చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ అన్నారు. గిరిజన శక్తి, భారత్ గోర్ బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బంజారా మహావీరుడు చక్రవర్తి లక్కీషా బంజారా 445వ జయంతి కార్యక్రమాన్ని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డా. వెంకటేష్ చౌహన్, గిరిజన జేఏసీ చైర్మన్ రాజేష్ నాయక్ సభ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ లక్కీ షాప్ బంజారా గొప్పతనం దేశవ్యాప్తంగా తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

భారత్ గోర్ బంజారా సేవా సమితి జాతీయ అధ్యక్షులు జగన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో ఒక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఆయన చరిత్ర పైన ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలన్నారు.

==============================

# కనిపిస్తున్న కొత్త చంద్రబాబు

తిరుపతి, జూలై 5, (



రేపే నోటిఫికేషన్ వస్తుంది..మరో నెల రోజుల్లో ఎన్నికలు ఉంటాయన్నట్లుగా..ఇప్పటినుంచే దూకుడు పెంచారు టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు. టార్గెట్ 2029 బేస్డ్‌గా పక్కా ప్రణాళిక, పకడ్బందీ వ్యూహమే రచిస్తున్నారట. అటు ప్రభుత్వంగా పాలన పరంగా కీలక నిర్ణయాలు, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూనే..కూటమి వన్స్ అగేయిన్ అంటున్నారు చంద్రబాబు. పార్టీలో అయినా..ప్రభుత్వంలో అయినా ఎక్కడా ఏ చిన్న మిస్టేక్ లేకుండా సెట్ చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ చంద్రబాబు పనితీరు ఇలా ఉండేది కాదంటున్నారు ఆయన గురించి బాగా తెలిసిన వాళ్లు. ఎన్నికల్లో గెలిచామంటే నాలుగేళ్లు పాలన మీదే దృష్టి పెట్టి లాస్ట్ వన్ వయర్‌లో ఎలక్షన్స్ కోసం పని చేసే వారని..కానీ ఇప్పుడు స్ట్రాటజీ మార్చినట్లు కనిపిస్తోందంటున్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకోగానే..ప్రజల తలుపు తట్టడం..ఇంటింటికి టీడీపీ..సుపరిపాలనలో తొలి అడుగు అంటూ..తన మార్క్ రాజకీయమేంటో చూపిస్తున్నారని అంటున్నారు. వాస్తవానికి ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో చెప్పుకోదగ్గ స్థాయి వ్యతిరేకత ఏం రాలేదు. సాధ్యం కాదు..అమలు చేయలేరన్న అపోహ ఉన్న ఒక్కో స్కీమ్ ఇంప్లిమెంట్ అవుతూ వస్తోంది. అమ్మ ఒడి వేసి అందరి దృష్టిని ఆకర్షించారు చంద్రబాబు. అన్నదాత సుఖీభవ ఇస్తే సీన్ మరోలా ఉంటుందని ఎక్స్‌పెక్ట్ చేస్తోంది కూటమి సర్కార్. ఇక మహిళలకు ఫ్రీ బస్ ఆగస్ట్ 15 నుంచి ఇంప్లిమెంట్ చేసేందుకు చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. ఈ క్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలను, ఎంపీలను ప్రజల దగ్గరకు పంపడం వెనుక చంద్రబాబు స్కెచ్చే వేరంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. ప్రతీ ఓటమి నుంచి..సంక్షోభం నుంచి చంద్రబాబు కొత్త పాఠం నేర్చుకుంటారని..ఆ తప్పు మళ్లీ రిపీట్ కాకుండా జాగ్రత్త పడుతారని..అదిప్పుడు ఆయన నిర్ణయాల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం స్కీమ్‌లు ఇస్తుంది. అంతా బానే చేస్తున్నామ్.. అలా అని ధీమాగా ఉంటే సరిపోదంటున్నారు చంద్రబాబు. చేసిన మంచిని..ఇచ్చిన పథకాలపై ప్రచారం చేసుకోకపోతే గుర్తించే వారే ఉండరని..అందుకే మనం చేసిన మంచిని, చేసిన సహాయాన్ని ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేసి మరీ ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను ప్రజల్లోకి పంపిస్తున్నారు సీఎం చంద్రబాబు. ఆయనిలా నిర్ణయం తీసుకోవడానికి వైసీపీ, జగనే ఉదాహరణ అంటున్నారు. బటన్ నొక్కేశామ్..ప్రజలకు డబ్బులిచ్చామ్..ప్రజలు తమకే ఓటేస్తారనుకున్న వైసీపీకి..తీరా రిజల్ట్ వచ్చాక దిమ్మతిరిగే షాక్ తగిలింది. అలా గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణం కూడా క్యాడర్ లీడర్లకు కనెక్షన్ లేకపోవడంతో..ప్రజలతో ఎమ్మెల్యేల బాండింగ్ తగ్గడం ఓ కారణమన్న చర్చ ఉంది. ఇదే తప్పు తను చేయకూడదనుకుంటున్నారట చంద్రబాబు. అందుకే ఇప్పటి నుంచే ఎక్కడా మిస్టేక్స్ జరగకుండా కేర్ తీసుకుంటూ..చేతుల్లో ఉండి చేయగలిగిందంతా చేస్తూనే..ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వెంటనే సెట్‌రైట్ చేసుకుంటున్నారట. చంద్రబాబు సీఎంగా ఇది నాలుగో టర్మ్. నెక్ట్ 5.ాకు కూడా ఇప్పటినుంచే గ్రౌండ్‌ను ఇంకా పటిష్టం చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇక నుంచి నిత్యం ప్రజల్లో ఉండేలా ఎమ్మెల్యేలకు బిగ్ టాస్క్ ఇస్తున్నారట. ఉంటే నియోజకవర్గాల్లోనే ఉండి ప్రజలతో మమేకం కాండి. లేకపోతే వచ్చే ఎన్నికల్లో సీట్ కట్.. ఆల్టర్ నేట్‌గా ఇప్పటి నుంచే మరో అభ్యర్థిని కూడా సిద్ధం చేసి పెట్టుకుంటానని చెప్తున్నారట చంద్రబాబు. మీరు ఓడిపోయి ఇంటికే పరిమితం కావొద్దు..పార్టీకి డ్యామేజ్ చేయొద్దు..అధికారం కోసం కాదు..రాష్ట్ర కోసం..ప్రజల కోసమే నా తపన అని పదేపదే చెప్పుకుంటూ వస్తున్నారట. ఎమ్మెల్యేల విషయంలోనే కాదు ఇద్దరు, ముగ్గురు మంత్రుల పనితీరుపై కూడా చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసిన పరిస్థితి ఉంది. ఏ నియోజకవర్గంలో ఏ నేత పనితీరు ఎలా ఉందని తెలుసుకుంటూ..ఓవరాక్షన్ చేస్తూ ప్రజల దృష్టిలో బ్యాడ్ అవుతూ..పార్టీకి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న లీడర్లకు అయితే..ఎప్పటికప్పుడు వార్నింగ్స్ వెళ్తానే ఉన్నాయట. ఈ ఏడాదిలో చంద్రబాబు పనితీరు..నిర్ణయాలలో దూకుడు స్పష్టంగా కనిపిస్తోంది. ఏ డెసిషన్ అయినా ఇమిడియేట్‌గా తీసుకోవడం..ఏ చిన్న ఇష్యూపై అయినా వెంటనే రియాక్ట్ అవడం..అపోజిషన్ ప్రతి చర్యను ప్రభుత్వానికి అనుకూలంగా మార్చుకోవడం వంటి చర్యలు..కొత్త చంద్రబాబును పరిచయం చేస్తున్నాయంటున్నారు. గతంలో అయితే ఇవేమి పట్టించుకోకుండా..ప్రభుత్వం, పాలన మీదే దృష్టి పెట్టేవారని..ఇప్పుడు సార్ మారిపోయారంటున్నారు తెలుగు తమ్ముళ్లు. నెక్ట్ టర్మ్ కోసమే కాదు..ఫ్యూచర్ బేస్డ్ ప్లాన్స్ కూడా ఉన్నాయంటున్నారు. సేమ్‌టైమ్ జమిలి ఎన్నికలు వస్తాయన్న కోణంలో కూడా చంద్రబాబు దూకుడుగా వ్యవహరిస్తుండొచ్చన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఏదైనా 4.ాలో బాబు దూకుడు సమ్‌థింగ్ స్పెషల్‌గా ఉందంటున్నారు. ఆయన ముందస్తు వ్యూహం, పకడ్బందీ రూట్‌మ్యాప్ ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

## మోదీ కానుకగా.....20 వేల సైకిళ్ల పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందజేయనున్న కేంద్ర మంత్రి ప్రతి మండలానికి అదనంగా వంద చొప్పున సైకిళ్ల సరఫరాడివిజన్లకు అదనంగా 50 సైకిళ్లను పంపిణీ చేసేందుకు సిద్ధమైన కేంద్ర మంత్రిఈనెల 11న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులతోపాటు భారీ ఎత్తున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. తన పార్లమెంట్ పరిధిలోని జిల్లాల వారీగా చూస్తే.... కరీంనగర్ జిల్లాలో పదో తరగతి చదువుకునే బాలబాలికలు 3096 మంది ఉన్నారు. రాజన్న సిరిసిల్లలో 3841, జగిత్యాల జిల్లాలో 1137, సిద్దిపేటలో 783, హన్మకొండ జిల్లాలో 491 మంది వెరసి 9348 మంది బాలబాలికలు టెన్త్ క్లాస్ అభ్యసిస్తున్నారు. అట్లాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్ కు 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు ఒక్కో మండలానికి వంద చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేస్తారు. అట్లాగే హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఒక్కో వార్డుకు 50కి చొప్పున పంపిణీ చేస్తారు. ఇక గ్రామ పంచాయతీల వారీగా 10 నుండి 25 సైకిళ్ల చొప్పున పంపిణీ చేయనున్నారు. వెరసి తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేసేందుకు సిద్దమయ్యారు. ఈ మేరకు సైకిళ్ల తయారీలో పేరుగాంచిన ప్రముఖ సంస్థకు నెల రోజుల క్రితమే ఆర్డర్ కూడా ఇచ్చారు. ఇప్పటికే 5 వేల సైకిళ్లు కరీంనగర్ కు వచ్చాయి. తొలి దశలో ఐదు వేల సైకిళ్లను ఈనెల 8 లేదా 9వ తేదీన పంపిణీ చేసేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. మిగిలిన సైకిళ్లు కూడా వచ్చిన వెంటనే అసెంబ్లీ నియోజకవర్గాల, మండలాల వారీగా పంపిణీ చేయనున్నారు. ఇక సైకిళ్ల ఖర్చు వివరాలకు వస్తే ఒక్కో సైకిల్ ను రూ.5, 300ల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. సైకిల్ రాడ్ కు ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇంకోవైపు బండి సంజయ్ ఫోటోను ముద్రించనున్నారు. టెన్త్ విద్యార్థులకే ఎందుకంటే.... ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం.

# 100 కోట్లతో యోగా, సహజ చికిత్సలాయం

గుంటూరు, జూలై 5,

కేంద్ర ప్రభుత్వం నుంచి మరో శుభవార్త అందింది. గుంటూరు సమీపంలో మరో కేంద్ర సంస్థ ఏర్పాటు కాబోతోంది. ప్రత్తిపాడు మండలం నడింపల్లి సమీపంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర యోగా, సహజ చికిత్సల పరిశోధనాలయం సెంట్రల్ యోగా,రీసెర్చి సెంటర్ ఏర్పాటు కానుంది. 15 ఎకరాల విస్తీర్ణంలో 94కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే ఈ కేంద్రానికి పూర్తి నిధులు కేంద్ర ప్రభుత్వమే అందిస్తుంది. ఈ ప్రాజెక్టును ఆయుష్ మంత్రిత్వ శాఖ మంజూరు చేసిందని కేంద్ర టెలీకమ్యూనికేషన్ల సహాయమంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు ఎంపీగా ఎన్నికైనప్పటి నుంచి కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో డైనమిక్‌గా వ్యవహరిస్తున్న పెమ్మసాని ఈ ప్రాజెక్టును కూడా సాధించారు. దీనికి నడింపల్లి సమీపంలో 15 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. ఇక్కడ 100 పడకల ఆసుపత్రి, పరిశోధనాలయంతో పాటు సిబ్బంది వసతి గృహాలను కూడా నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు పెమ్మసాని కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు." ఈ ప్రాజెక్టుకు పూర్తి నిధులు కేంద్రమే ఇస్తుంది. దాదాపు 150మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. పేదలకు పూర్తి ఉచితంగా, మధ్యతరగతి వారికి తక్కువ ఖర్చుతో ఇక్కడ చికిత్సలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. గుంటూరుకు కేంద్ర సంస్థ రావడం గర్వకారణమని, దానిని మంజూరు చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు "

–డా. పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయమంత్రితెలిపారు.

గుంటూరు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైనప్పటి నుంచి పెమ్మసాని డైనమిక్‌గా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి వీలైనన్ని ఎక్కువ ప్రాజెక్టులు సాధిస్తున్నారు. గుంటూరులో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక పనులు సాధించారు. గుంటూరులో ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న రైల్వే గేట్ల వద్ద ఖీాఃలను సాధించారు. రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు విషయంలో ఏళ్ల తరబడి జాప్యం జరుగుతుంటుంది. కానీ గుంటూరులో ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్న శంకర్ విలాస్ సెంటర్ వద్ద ఖీాఃతోపాటు... శ్యామలా నగర్, సంజీవరెడ్డి నగర్ వంటి మొత్తం 7 ఖీాఃలను సాధించారు పెమ్మసాని. పూర్తిగా 572కోట్ల రూపాయల నిధులు రైల్వేశాఖనే భరించేలా ఒప్పించగలిగారు. మంగళగిరి ంఎటూ కు జాతీయ రహదారి నుంచి ప్రత్యేకమైన రోడ్డు నిర్మాణానికి కూడా అనుమతులు సంపాదించారు.

## నేడు అంతర్జాతీయ ముద్దు దినోత్సవం

పెండ్యాల రామ్ కుమార్, మంథని )అంతర్జాతీయ ముద్దు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. పంతొమ్మిదవ శతాబ్దంలో, ముద్దు రోజు గ్రేట్ బ్రిటన్లో కనుగొనబడింది, కానీ రెండు దశాబ్దాల క్రితం ఈ సెలవుదినం ఐక్యరాజ్యసమితి ఆమోదించింది. ఈ రోజున, భూమిలోని ప్రతి నివాసి ముద్దులో అన్ని వెచ్చని భావాలను వ్యక్తపరచగలడు. ముద్దు అనేది ఒక ఆనందకరమైన అనుభవమని, సాన్నిహిత్యాన్ని వ్యక్తీకరణ చేస్తుందని తెలియజేయడంకోసం ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది. ప్రేమికుల దినోత్సవం మాదిరిగా ఈ దినోత్సవం అంతగా ప్రాచూర్యం పొందలేదు. ముద్దు అనేది మానవ ఎమోషన్. ఎదుటివారిపై తమను ఉన్న ప్రేమను వ్యక్తం చేయటానికి ముద్దు పెడుతుంటారు. భార్యాభర్తలు, ప్రేమికులు, స్నేహుతుల మధ్య అనోత్యను పెంచేందుకు ముద్దు ఒక అద్భుతమైన సాధనం. యునైటెడ్ కింగ్‌డమ్‌లో మొదలైన ఈ దినోత్సవం 2000లో ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ప్రేమికుల దినోత్సవ వారంలో ఫిబ్రవరి 13న కూడా ఈ ముద్దు దినం జరుపుకుంటారు. ముద్దు పెట్టుకోవడం కేవలం లైంగిక చర్యకు, ఇతర కార్యకలాపాలకు ముందడుగుగా కాకుండా, మానవ బంధాలను మరింత బలపరచేందుకు ముద్దు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఒకరి ఒకరికి ఇచ్చే ముద్దు వారి మధ్య ఆత్మీయానుబంధాలను పెంచేదిగా ఉంటుంది.–

# స్ఫూర్తి కలిగించే మాటలతో మాధవుడు

విశాఖపట్టణం జూలై 5, (

ఓ చేతిలో బీజేపీ జెండా..ఇంకో చేతిలో కూటమి అజెండా.. కలిసి నడుద్దామ్. పార్టీ కోసం కష్టపడుదాం. ఏపీ బీజేపీ కొత్త సారథి ఖఎఔ మాధవ్ అధ్యక్షుడి హోదాలో చేసిన మొదటి కామెంట్స్. మనమేం తక్కువ కాదు..అలా అని బలహీనులం కాదంటున్నారు కమలనాథులు. ఏపీలో బీజేపీ బలం ఎంత అని అనేవాళ్లకు అదేస్థాయిలో సౌండ్‌కు రీసౌండ్ ఇస్తున్నారు. ఏపీలో బీజేపీ బలం ఎంతంటే..ఒక పార్టీని అధికారంలోకి తెచ్చేంత..ఇంకో పార్టీని అధికారంలో నుంచి దింపేంత అంటున్నారు కాషాయ లీడర్లు. కొత్త అధ్యక్ష రాక సందర్భంగా పార్టీ కోసం, కూటమి బలోపేతం కోసం..అంతే కాదు పదవుల కోసం ఇలా ఎవరి వాయిస్ వాళ్లు వినిపించారు. కూటమికి తిరుగులేదని కొందరు అంటే..సొంతంగా బలోపేతం కావాలని మరికొందరు ఆకాంక్షించారు. ఏపీలో బీజేపీని తిరుగులేని శక్తిగా తయారు చేయడమే లక్ష్యమంటున్నారు. అనూహ్యంగా బీజేపీ రథసారథి రేసులోకి వచ్చిన మాధవ్..ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. బాధ్యతలు కూడా తీసుకున్నారు. ఈ సందర్భంగా మంచి, చెడు భవిష్యత్ ప్రణాళికపై తమ ఒపీనియన్స్ వ్యక్తం చేశారు లీడర్లు. కూటమిగా ఉన్నామ్. మనకు రావాల్సిన పదవుల వాటా రావాల్సిందేనని కొందరు పట్టుబట్టారు. ఇక మరికొందరు అయితే ఒంటరిగా అధికారంలోకి వచ్చేందుకు శ్రమించాలంటున్నారు. ఇంకొందరు కీలక లీడర్లు అయితే.. చాలా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసి బీజేపీ కార్యకర్తలను ఆలోచింపజేసేలా మాట్లాడారు. కూటమిగా మనకు 57శాతం ప్రజల మద్దతు ఉంది. ఇంకా 43 శాతం జనం మద్దతు బీజేపీ సొంతంగా దక్కించుకునేలా పనిచేయాలన్నది పలువురు లీడర్ల సూచన. ఎవరి వాయిస్ ఎలా ఉన్నా..ఆర్ఎస్ఎస్ బ్యాగ్రౌండ్ ఉన్న మాధవ్‌కు ఏపీ బీజేపీ అధ్యక్ష పగ్గాలు దక్కడం అయితే పార్టీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది. బీజేపీ బలం 5శాతం అన్న కామెంట్స్‌పైనా నేతలు రియాక్ట్ అవుతున్నారు. రాబోయే రోజుల్లో తమ ఓటు షేర్ కూడా 20శాతానికి పెంచుకుంటామని చెప్తున్నారు. వైసీపీ, జగన్ టీడీపీ, జనసేనకే కాదు..బీజేపీకి కూడా రాజకీయ ప్రత్యర్థి అన్న విషయం మర్చిపోవద్దంటున్నారు కమలనాథులు. అందుకే లోకల్ బాడీ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెట్టి దూకుడుగా పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వైసీపీని, జగన్‌ను ఎదుర్కోవడం ప్రధాన ఎజెండాగా పెట్టుకోవాలని..కూటమిగా ఉన్నప్పుడు చిన్న చిన్న సమస్యలు కామన్ అన్నట్లు వాటి గురించి పెద్దగా ఆలోచించొద్దంటూ సీనియర్ లీడర్లు చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. పలువురు నేతలు పదవుల కోసం పదేపదే మాట్లాడుతుండటంతో పార్టీ పెద్దలు అలా రియాక్ట్ అయినట్లు తెలుస్తోంది. బీజేపీ సొంతంగా ఎదిగి అధికారంలోకి రావడం తర్వాత విషయం. ప్రస్తుతం కేంద్రంలో టీడీపీ అవసరం బీజేపీకి ఉంది. టీడీపీ ఎంపీల మద్దతుతోనే కేంద్రంలో ఎన్డీయే సర్కార్ నిలబడుతుందనేది ఓపెన్ సీక్రెట్. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని పలువురు సీనియర్ లీడర్లు కూటమి అవసరం, పొత్తు ఉన్నప్పుడు వ్యవహరించాల్సిన తీరుపై పలు సూచనలు చేశారట. అయితే నామినేటెడ్ పదవుల విషయంలో టీడీపీ, జనసేన అధ్యక్షులతో డిస్కస్ చేసి..తమకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరనున్నారట. ఏదైనా కొత్త అధ్యక్ష ఎన్నిక ఏపీ బీజేపీ నేతలందరినీ ఒకే మీదకు తెచ్చిందన్న చర్చ అయితే జరుగుతోంది. అందులో ఎవరి వాయిస్ వారిది. ఎవరి ఒపీనియన్ వాళ్లది. కానీ పార్టీకంటూ కొన్ని అవసరాలు..ప్రణాళికలు ఉంటాయని వాటి ప్రకారమే పనిచేసుకుంటూ పోతామంటున్నారు ఏపీ బీజేపీ లీడర్లు.

## ఓ మహిళను చిత్ర హింసలు పెట్టిన దొంగ బాబా

నారాయణపేటమద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఓ మసీద్ దగ్గర దారుణం చోటుచేసుకుంది. నేనే దేవున్ని అని అమాయక ప్రజలను బాబాలు మోసం చేస్తూ, వారిని చిత్ర హింసలు పెడుతున్నారు. మంత్రాల, పేరుతో అమాయక ప్రజల దగ్గర వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తూ, తమ జేబులను నింపుకుంటున్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న ఓ మసీద్ దగ్గర విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. ఓ బాబా ఊగుతూ నేనే దేవుడిని అని ఓ మహిళను దారుణంగా లోడ్డుతో కొడుతు చిత్ర హింసలు పెట్టాడు. దేవుని పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న, ఇలాంటి దొంగ బాబాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలు, హిందూ సంఘాలు అతడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అమ్మో..వాళ్లిద్దరూ సామాన్యులు కాదే రాయచోటి ఉగ్రవాదుల లింక్...

కడప, జూలై 3

ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టుతో తెలుగు రాష్ట్రాలు ఉలిక్కిపడ్డాయి. అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ అలీ అనే ఈ ఉగ్రవాదులు చాలాకాలంగా స్థానికుల్లో కలిసిపోయి. ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. వీరి నుంచి పేలుడు పదార్థాలు, పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ టెర్రరిస్టులు పలు కీలక కేసులో వాంటెడ్‌గా ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే 30ఏళ్లుగా ఈ ఉగ్రవాదులు పోలీసుల కళ్లుగప్పి ఎలా తిరిగుతున్నారు? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దిల్‌సుఖ్ నగర్ బాంబు పేలుళ్లు, లుంబినీ పార్కు, గోకుల్ చాట్ బాంబు పేలుడు ఘటనలు గుర్తొస్తే.. ఇప్పటికీ వణుకు పుడుతుంది. ఆ తర్వాత దక్షిణాదిలో ఉగ్రదాడుల ఘటనలు చాలా వరకు తగ్గిపోయాయని భావిస్తుండగా.. తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపాటుకు గురిచేసే వార్త ఒకటి వెలుగులోకి వచ్చింది. ఏపీలోని రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అరెస్టు చేయడం అలజడి రేపింది. వీళ్లు చాలా ఏళ్లుగా స్థానికులుల్లో కలిసిపోయి చాప కింద నీరు లాగా ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలియడం ఆందోళనకు గురిచేస్తోంది. పని మీద బయటకి వెళ్తున్నట్లు చెప్పి, దేశంలో ఎక్కడెక్కడో ఉగ్రవాద దాడులకు ప్రయత్నిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా బాంబులను తయారు చేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని హహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన మారణహోమం తర్వాత.. ఇంటెలిజెన్స్ వర్గాలు, యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ అప్రమత్తమై జరుపుతున్న తనిఖీల్లో భాగంగా రాయచోటిలో ఉగ్రవాదుల కదలికల గురించి వెలుగులోకి వచ్చింది. పహల్గామ్‌లో టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మృతి చెందారు. పేర్లు అడిగి, మతం నిర్ధరించుకుని మరీ భార్యా, పిల్లల కళ్ల ముందే భర్తలను చంపేశారు. పెళ్లి ముచ్చట ఇంకా తీరకముందే.. భర్తను కోల్పోయి మృతదేహం వద్ద నవవధువు రోధించిన దృశ్యాలు ఇంకా కళ్ల ముందే కదలాడుతూనే ఉన్నాయి. ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు చేసింది. అంతేకాకుండా దేశంలో అంతర్గతంగా ఉగ్రకార్యకలాపాలపై కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో ఉగ్ర లింకులు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరు టెర్రరిస్టులను అరెస్టు చేయడంతో దక్షిణ భారతం అంతా ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురైంది. ఏకంగా ఆంధ్రప్రదేశ్ మంత్రి సొంత నియోజకవర్గంలో.. అన్నమయ్య జిల్లా రాయచోటి సమీపంలోని కొత్తపల్లిలో అబూబకర్ సిద్ధిఖీ (అలియాస్ అమానుల్లా), మహమ్మద్ అలీ (అలియాస్ మన్సూర్) అనే ఇద్దరు ఉగ్రవాదులను తమిళనాడు యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. దక్షిణ భారతదేశంలో దశాబ్దాలుగా హై-ప్రొఫైల్ ఉగ్రవాద ఘటనల్లో నిందితులుగా ఉన్న వీరిద్దరిపై.. పెద్ద సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. అయితే, మొత్తం కేసుల సంఖ్యపై స్పష్టమైన సమాచారం లేదు.

అబుబకర్ సిద్ధిక్, మహమ్మద్ అలీపై నమోదైన ప్రధాన కేసులు:

1995 నాగూర్ పోలీస్ స్టేషన్ హత్య, పేలుడు పదార్థాల కేసు: 1990ల మధ్యలో జరిగిన ఈ ఘటనలో అబుబకర్ సిద్ధిక్ ప్రమేయం ఉన్నట్లు తేలింది.

1995 చింతద్రిపేట బాంబు పేలుడు: చెన్నైలోని హిందూ మున్నాని కార్యాలయం వద్ద జరిగిన ఈ బాంబు దాడి కేసులో ఇతడు నిందితుడు.

1995 నాగూర్ పార్సెల్ బాంబు పేలుడు: టి. ముత్తుకృష్ణన్ హత్యకు దారితీసిన పార్సెల్ బాంబు కేసులో కూడా అబుబకర్ నిందితుడిగా ఉన్నాడు.

1999 కో-ఆర్డినేటెడ్ బాంబు పేలుళ్లు: కేరళలోని కొన్ని ప్రాంతాలు సహా తమిళనాడులోని చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూర్ లాంటి ఏడు వేర్వేరు ప్రాంతాలలో జరిగిన ఈ వరుస బాంబు పేలుళ్ల కేసులలో అబుబకర్ సిద్ధిక్ కీలక నిందితుడు. అదే సమయంలో చెన్నై పోలీస్ కమిషనర్ కార్యాలయం (ఎగ్మూర్) వద్ద జరిగిన పేలుడు పేలుడులో అబుబకర్ సిద్ధిక్‌తో పాటు మహమ్మద్ అలీ నిందితుడిగా ఉన్నాడు.

2011 మధురై పైప్-బాంబు అమర్చే ప్రయత్నం: బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్.కె. అద్వానీ రథయాత్రను లక్ష్యంగా చేసుకుని మధురైలో పైప్-బాంబు అమర్చే ప్రయత్నం కేసులో అబుబకర్ ప్రమేయం ఉంది.

2012 వేలూరులో డాక్టర్ అరవింద్ రెడ్డి హత్య కేసులో కూడా అబుబకర్ నిందితుడు.

2013 బెంగళూరు బీజేపీ కార్యాలయం బాంబు పేలుడు: ఈ కేసు చార్జిషీట్‌లో అబుబకర్ సిద్ధిక్ 19వ నిందితుడిగా పేర్కొన్నారు. ఈ బాంబు దాడి కేసులో మన్సూర్ కూడా నిందితుడిగా ఉన్నాడు.

దక్షిణాదిలో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ

కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడించిన కీలక సమాచారం ప్రకారం, స్థానిక పోలీసుల సహాయంతో తమిళనాడు యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు అదుపులోకి తీసుకున్న ఈ ఇద్దరు వ్యక్తులు 'అలూమా' అనే ఉగ్రవాద సంస్థకు చెందినవారు. 'అలూమా' అనేది దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ అని ప్రవీణ్ పేర్కొన్నారు. నిందితులు.. దేశంలోని మూడు ప్రధాన నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు. అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ అలీల ఇళ్లలో సోదాలు చేసిన పోలీసులు ఉగ్రవాదానికి సంబంధించిన పుస్తకాలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. వారి ఇళ్లకు తాళాలు వేశారు. దర్యాప్తులో భాగంగా దాదాపు 50-60 ఐఈడీలు తయారు చేసేందుకు కావాల్సిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు డీఐజీ తెలిపారు. ఒక సూట్‌కేసు బాంబు కూడా స్వాధీనం చేసుకుని, రాయచోటి డీఎస్పీ ఆఫీస్ దగ్గర యాంటీ టెర్రర్ టీమ్- ఆక్టోపస్ డిఫ్యూజ్ చేసింది.

ఇక్కడి నుంచే అంతా నడిపిస్తున్నారా..?

నిందితుల నుంచి పేలుడు పదార్థాలతో పాటు ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, గన్ పౌడర్‌లు, 20కిలో సూట్ కేసులో ఖఇఔ-బేస్డ్ బాంబ్, పొటాసియం నైట్రేట్, పొటాసియం క్లోరైట్, పొటాసియం పర్మాంగనేట్, బాల్ బేరింగ్స్, నట్స్ బోల్ట్స్, క్లాక్ మెకానిజం, ప్రెషర్ స్విచ్‌లు, పుల్ స్విచ్‌లు, స్పీడ్ కంట్రోలర్స్, వాకీటాకీలు, రేడియో ఎక్విప్‌మెంట్, హ్యాకింగ్ సాఫ్ట్‌వేర్, మొబైల్ ఫోన్లు, డిజిటల్ స్టోరేజీ డివైజ్‌లు, కోడింగ్ బుక్స్, దేశంలోని మూడు ప్రధాన నగరాలు, రైల్వే నెట్‌వర్క్‌ల మ్యాప్‌లు, మత సంబంధమైన పుస్తకాలు, చెక్ బుక్స్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడుకు చెందిన అబూబకర్ సిద్ధిఖీ, మొహమ్మద్ అలీలు గత కొన్నేళ్లుగా రాయచోటిలో నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ ఇక్కడే పెళ్లిళ్లు చేసుకుని స్థానికులుగా ఉండిపోయారు. చిన్న, చిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అబుబకర్ రాయచోటిలోని కొత్తపల్లె ఉర్దూ స్కూల్ ఎదురుగా అమానుల్లా పేరుతో షాపు నిర్వహిస్తున్నాడు. మహబూబ్ బాషా వీధిలో మొహమ్మద్ అలీకి సొంత ఇల్లు ఉంది, చీరల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. వీరు కొన్ని నెలలపాటు రాయచోటిలో ఉండకుండా వెళ్లిపోయి, వ్యాపారం కోసం బయటకు వెళ్లినట్లు స్థానికులతో చెప్పేవారని తెలుస్తోంది.

ఇన్నేళ్లు ఇలా తప్పించుకున్నారా?

నకిలీ గుర్తింపులు, స్థానిక సమాజంలో కలసిపోవడం: ఈ నిందితులు దశాబ్దాలుగా నకిలీ పేర్లతో ఆంధ్రప్రదేశ్‌లో సామాన్యుల్లా జీవించారు. చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ, స్థానికంగా పెళ్లిళ్లు చేసుకొని ఎవరికీ అనుమానం రాకుండా మారువేషంలో ఉన్నారు.

రాష్ట్రాల మధ్య సంచారం: వీరు తమిళనాడుకు చెందినవారైనా.. ఆంధ్రప్రదేశ్‌లోతో పాటు వివిధ రాష్ట్రాల్లో దాక్కున్నారు. వివిధ రాష్ట్రాల మధ్య నిఘా సమన్వయం లేకపోవడాన్ని ఉపయోగించుకున్నారు. పరిమిత నిఘా సమాచారం: దశాబ్దాలుగా ఈ ఉగ్రవాదుల కచ్చితమైన ఆచూకీపై ఎలాంటి సమాచారం లేదు. డిజిటల్ అడుగుజాడలు లేకుండా, తక్కువ ప్రొఫైల్‌ను నిర్వహించారు. దీంతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నారు. క్రియాశీల మిలిటెంట్లపై దృష్టి: భద్రతా దళాలు ప్రధానంగా క్రియాశీల ఉగ్రవాద కణాలు, పెద్ద నెట్‌వర్క్‌ల ఛేదనపై దృష్టి సారించాయి. ఇది తక్కువ ప్రొఫైల్‌లో ఉన్నవారికి తప్పించుకోవడానికి అవకాశం ఇచ్చింది. మారుతున్న ఉగ్రవాద వ్యూహాలు: ఉగ్రవాదులు ఆండర్‌గ్రౌండ్‌కి వెళ్లి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్లకు దూరంగా ఉండటం వంటి కొత్త వ్యూహాలను అవలంబించడం నిఘాను కష్టతరం చేసింది. 1995 నుంచి దేశంలోని వివిధ నగరాల్లో జరిగిన ఉగ్ర బాంబు పేలుళ్లకు లింక్ ఉన్న ప్రధాన నిందితులని ఐబీ గుర్తించింది. దీంతో 20 ఏళ్లయినా చట్టం నుంచి తప్పించుకోలేరనడానికి ఇది నిదర్శనం అని డీఐజీ చెప్పారు.

ఈ కేసులో అబుబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌లపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం వారిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ అంశంపై లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. రాయచోటిలో నిందితులకు సహకరిస్తున్న వారిపై కూడా విచారణ చేస్తున్నారు. ఐసిస్, అలూమా సంస్థలు ఒకే విధమైన ఆలోచనలతో పనిచేస్తాయని పోలీసులు తెలిపారు. తాజాగా అరెస్టైన ఉగ్రవాదులు.. మరికొందరికి ఉగ్రవాద శిక్షణ ఇచ్చినట్లు సమాచారం. వీరిద్దరితో ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఉగ్రవాదుల కుటుంబ సభ్యులకు పేలుడు పదార్థాల గురించి తెలుసా? లేదా? అనే విషయంపై కూడా విచారణ జరుగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ ఇద్దరి అరెస్ట్ తర్వాత స్థానికులు ఆందోళనలో ఉన్నారు. వారిని అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా రాయచోటి చుట్టూ 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, పోలీసులతో పికెటింగ్ ఏర్పాటు చేశారు. సమాజంలో ఒకరిగా కలిసిపోయి మేక వన్నె పులుల్లా ప్రజలకే చేటు చేస్తున్నారు కర్కశ టెర్రరిస్టులు. ఉగ్రవాదులకు మతం, జాతి ఏదీ లేదని.. నిర్దాక్షిణ్యంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ఇలాంటి ఘోర నేరాలకు పాల్పడినవారు దశాబ్దాల తరబడి చట్టం నుంచి తప్పించుకుని తిరుగుతుంటే.. ఇంటెలిజెన్స్ వ్యవస్థల పని తీరుపైనా ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

====================================చీచీచీ

## హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి-నేడు తొలి ఏకాదశి పర్వదినం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి ఈ పర్వదినంతోనే మన పండగలు మొదలవుతాయి. వరసగా వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండగలు వస్తాయి. హైందవ సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానముంది. దీన్ని 'శయనైకాదశి' అని, 'హరి వాసరం', 'పేలాల పండగ' అని కూడా పిలుస్తారు. తొలి ఏకాదశి సందర్భంగా.. ఈ పండగ విశిష్టత, పూజా విధానం గురించి తెలుసుకుందాం..ఒక ఏడాదిలో 24 ఏకాదశులు వస్తాయి. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశిని 'తొలి ఏకాదశి ' గా పిలుస్తారు. పురాణాల ప్రకారం.. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు. అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే ప్రబోధినీ ఏకాదశి ఆయన తిరిగి మేల్కొంటాడు. ఈ నాలుగు నెలల్ని చాతుర్మాసాలుగా వ్యవహరిస్తారు. తొలి ఏకాదశి నుంచి 4 నెలల పాటు చాతుర్మాస దీక్షను ఆచరిస్తారు. ఈ నాలుగు నెలలు స్వామి వారు పాతాళ లోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణగాథ ఒకటి ప్రాచుర్యంలో ఉంది. ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా సంభవించే కాలం కూడా ఇదే. కాబట్టి ఈ కాలంలో ఆరోగ్య పరిరక్షణా నియమాలు ఆచరించాలి. అందువల్ల ఈ కాలంలో పెద్దలు వ్రతాలు, పూజలు ఆచరించాలని నిర్దేశించారు. అంటే తొలి ఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్య పరంగానూ మనకు మేలు చేస్తుందన్నమాట. కృతయుగంలో మురాసురుడనే రాక్షసుడు.. బ్రహ్మ వరంతో దేవతలను, రుషులను హింసించాడని మరో కథ ప్రాచుర్యంలో ఉంది. ఆ రాక్షసుడితో శ్రీమహావిష్ణువు వెయ్యేళ్లు పోరాడి, అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా.. శ్రీహరి శరీరం నుంచి ఓ కన్య ఆవిర్భవించి, ఆ రాక్షసుణ్ని అంతం చేసిందట. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా.. తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకోవాలని కోరుకుందట. నాటి నుంచి ఆమె 'ఏకాదశి' తిథిగా వ్యవహారంలోకి వచ్చింది. అప్పటి నుంచి సాధువులు, భక్తులు 'ఏకాదశి' వ్రతం ఆచరించి విష్ణు సాయుజ్యం పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అంబరీషుడు, మాంధాత, తదితర పురాణ పురుషులు ఏకాదశి వ్రతాన్ని ఆచరించినట్లు రుషులు చెబుతారు. చఏకాదశి పర్వదినాన ఏం చేయాలి?చఏకాదశి రోజున ఉపవాసం ఉండాలి. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. ఈ సమయంలో విష్ణు సహస్రనామ పారాయణ, విష్ణుమూర్తికి సంబంధించిన భాగవతాన్ని చదువుకోవడం లాంటివి చేయాలి. మరుసటి రోజైన ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. తొలి ఏకాదశి రోజున ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని చెబుతారు. తొలి ఏకాదశి నాడు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పితృదేవతలకు ఎంతో ఇష్టమైనవి. అంతే కాకుండా మనకు జన్మనిచ్చిన పూర్వీకులను పండగ రోజున గుర్తు చేసుకోవడం మన బాధ్యత. వాతావరణ పరిస్థితుల్లో మార్పు వచ్చే కాలం కాబట్టి మన శరీరం ఆరోగ్యపరంగా అనేక మార్పులకు లోనవుతుంది. గ్రీష్మ రుతువు ముగిసిన తర్వాత వర్ష రుతువు ప్రారంభమయ్యే కాలంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈ సమయంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుంది. అందువల్ల ఈ రోజున ఆలయాల్లో, ఇళ్లలో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా వస్తోంది.

## ఎన్బీడబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్ గా రాచకొండ..

రాచకొండ

కోర్ట్ నుండి నోటిసులు వచ్చిన గైర్హాజరు అవుతుండడంతో నాన్ బెయిలబుల్ వారెంట్స్ (ఎన్బీడబ్ల్యూ)జారీ అవుతున్నాయి..నేరస్థులు బయట తిరిగి మళ్ళీ నేరాలకు పాల్పడుతున్నట్లు రాచకొండ పోలీసుల విచారణలో వెల్లడయింది.

రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో జీరో చెయ్యడమే లక్షంగా ముందుకు సాగం. గత ఏడాదిలో 1088 పెండింగ్ ఎన్బీడబ్ల్యూ కేసులున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నటికి 2847 కేసులు ఉన్నాయి. ఎన్బీడబ్ల్యూ కోసం 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామని అన్నారు. ఎన్బీడబ్ల్యూ కేసుల్లో ఏపీ,మహారాష్ట్ర, రాజేస్తాన్ లో నిందితులు ఉన్నారు. 30రోజుల్లో 2024 మంది నిందితులను కోర్టులో హాజరుపరిచాం. మిగిలిన 823నిందితులకు కోర్ట్ నోటిసులు జారీ చేయాల్సి ఉంది. 1408మందిపై 2023వరకు దీర్ఘకాలిక ఎన్బీడబ్ల్యూ జారీ అయి ఉన్నాయి..అందులో 52మంది మరణించారు.. మిగిలిన నిందితుల కేసులో కోర్టులో ట్రయిల్స్ నడుస్తున్నాయి. ఎన్బీడబ్ల్యూ కేసుల్లో 14మంది జైల్లో ఉన్నారు.. పరారీలో ఉన్న 13మంది కోర్టులో హాజరిపరిచామని అన్నారు.

## పార్టీ నాకు గొప్ప అవకాశం ఇచ్చింది బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు

హైదరాబాద్

పార్టీ నాకు గొప్ప అవకాశం ఇచ్చిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు అన్నారు. శనివారం నాడు అయన పాత బస్తి భాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు జరిపారు. తరువాత మీడియాతో మాట్లాడారు. ఇవాళ అధ్యక్షుడిగా ఛార్జ్ తీసుకుంటున్నాను. కిషన్ రెడ్డి నేతృత్వం అనేక సంవత్సరాలుగా రాష్ట్ర బిజెపికి మార్గదర్శకం అయింది. కిషన్ రెడ్డి నుంచి అధ్యక్షుడిగా చార్జ్ తీసుకుంటున్నందుకు గొప్పగా అనిపిస్తుంది. సంతోషంగా ఉంది. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై నిండుగా ఉండాలి. తెలంగాణ సస్యశ్యామలనీగా ఉండాలని, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నా. తెలంగాణ ప్రజలకు బిజెపి అండగా నిలబడుతుంది. అందుకు శక్తినివ్వాలని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నానని అన్నారు.

==============================

## పొంగులేటీ ఒంటెద్దు పోకడలేనా

హైదరాబాద్ జూలై 5,

తెలంగాణ కాంగ్రెస్ లో తెలిసి చేస్తారో.. తెలియక చేస్తారో కానీ చిన్న వివాదాలే పెద్ద వివాదాలుగా మారుతున్నాయి. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు మీనాక్షి నటరాజన్‌ను విమర్శించారంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్ర పర్యటన సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రె పత్రికలకు ప్రకటనలు ఇచ్చారు. అన్ని



ప్రముఖ దినపత్రికలకు ప్రకటనలు ఇచ్చినప్పటికీ అందులో ఎక్కడా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ ఫోటో కనిపించలేదు. మరో మంత్రి వివేక తన సొంత వెలుగు పత్రికలో ఇచ్చిన ప్రకటనలో మాత్రం మీనాక్షి నటరాజన్ ఫోటో ఉంది. మంత్రి పొంగులేటి వర్సెస్ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అన్నట్లుగా రాజకీయాలు నడుస్తున్నాయని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సాక్షిగా మీనాక్షికి అవమానం జరిగిందని ఫిర్యాదులు చేస్తున్నారు. పొంగులేటి తీరుతో కాంగ్రెస్ లో అసంతృప్తి రేగుతున్నట్లుగా చెబుతున్నారు. ఇటీవలే మీనాక్షి, మంత్రి పొంగులేటికి క్లాస్ పీకినట్లు ప్రచారం జరుగుతోంది. పొంగులేటిని కట్టడి చేస్తుందన్న అక్కసుతోనే మీనాక్షి నటరాజన్ ను అవమానించారని కాంగ్రెస్ నేతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జినే అవమానిస్తారా అంటూ మంత్రి పొంగులేటిపై సీనియర్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖర్గే దృష్టికి పంచాయతీని తీసుకెళ్లారని అంటున్నారు. మంత్రి పొగంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ప్రకటనలు పార్టీ తరపునే ఇచ్చారు. ప్రభుత్వం తరపున ఇచ్చినవి కావు. ప్రభుత్వంలో ఆమెకు ఎలాంటి పదవి లేదు కాబట్టి ఇవ్వలేదని సమర్థించుకోవడావికి కూడా లేదు. పార్టీ తరపున ప్రకటనలు ఇచ్చి.. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌ను మర్చిపోవడం అసాధారణం అని.. ఇది యాధృచ్చికంగా జరిగింది కాదని కాంగ్రెస్ వర్గాలు నమ్ముతున్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఇతర కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ప్రభావాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఈ క్రమంలోనే పొంగులేటిపై అసహనం వ్యక్తం చేశారని అంటున్నారు. అయితే పొంగులేటి వర్గీయులు మాత్రం ప్రకటన ఇవ్వడం వరకు పొంగులేటి చూసుకుంటారు కానీ.. అందులో ఎవరెవరి ఫోటోలు ఉండాలి.. డిజైన్ ఎలా ఉండాలన్నది మొత్తం కాంగ్రెస్ పార్టీ పబ్లిసిటీ సెల్ చూసుకుంటుందని.. పొంగులేటి స్పాన్సర్ చేసినంత మాత్రాన్.. అధి పొంగులేటి ఇచ్చినట్లుగా ఎందుకు అనుకుంటారని ప్రశ్నిస్తున్నారు. కేవలం మంత్రిని టార్గెట్ చేయడానికి కొన్ని వర్గాలు ఇలా ప్రచారం చేస్తున్నాయని అంటున్నారు. ఈ అంశాన్ని ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎలా తీసుకుంటారన్నది ఇప్పుడు కీలకంగా మారింది. అదే సమయంలో మీనాక్షి నటరాజన్ సింప్లిసిటీని కొంత మంది గుర్తు చేస్తున్నారు. ఫ్లెక్సీలు కట్టడం అన్నా, భారీగా పేపర్లలో ప్రకటనలు ఇచ్చి చూపించే విధేయత అన్నా ఆమెకు ఇష్టం ఉండదని.. ఆ విషయం తెలిసే.. ఇలా ప్రకటనలు ఇచ్చారని అంటున్నారు.

## బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం .. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్

సికింద్రాబాద్ లోని. మహంకాళి ఆలయంలో 268 దేవాలయాలకు బోనాల ఉత్సవాలు చెక్కులను పంపిణీ చేసారు. ఎమ్మెల్యే తలసాని, డిప్యూటీ మేయర్ శ్రీలత, సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కోట నీలిమ,అధికారులు చెక్కులను అందజేసారు. తలసాని మాట్లాడుతూ మన బోనాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు వచ్చింది. సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించే విధంగా బోనాలు. ప్రయివేట్ దేవాలయాలకు కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే బోనాలకు రాష్ట్ర పండుగగా గుర్తింపు వచ్చిందని అన్నారు.

## అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన రైల్వే పోలీసులు

సికింద్రాబాద్

సికింద్రాబద్ రైల్వే పోలీసులు అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు చేసారు. ముగ్గురు మహిళలతో పాటు ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వారి నుండి ? 22.93లక్షల విలువైన 46కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులు మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ముఠా పట్టుబడింది. ఒరిస్సా నుండి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు జీఆర్పీ డీస్పీ జావేద్ వెల్లడించారు. జీఆర్పీ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఆకస్మిక తనిఖీల్లో ఆర్పీ ఎఫ్, ఈగల్ టీం పోలీసులు పాల్గొన్నట్లు వెల్లడించారు.

==============================

# రన్యారావు ఆస్తులు జప్తు

బెంగళూరు, జూలై 5,

కన్నడ నటి రన్యా రావు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో బిగ్ అప్డేట్ వచ్చింది. బంగారం అక్రమ రవాణా, మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాత్కాలికంగా ఆమెకు సంబంధించిన రూ.34.12 కోట్ల విలువైన స్థిరాస్తులను జప్తు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద ఈ చర్య తీసుకుంది. స్వాధీనం చేసుకున్న ఆస్తులు బెంగళూరు, తుమకూరు జిల్లాల్లో ఉన్నాయి, వాటిలో విలాసవంతమైన ఇల్లు, ప్లాట్, పారిశ్రామిక భూమి, వ్యవసాయ భూమి ఉన్నాయి.సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసులో ముంబై విమానాశ్రయంలో ఇద్దరు విదేశీయులు (ఒక ఒమన్, ఒక యుఎఇ నివాసి) రూ.18.92 కోట్ల విలువైన 21.28 కిలోల బంగారంతో పట్టుబడ్డారు. దీనికి కొన్ని రోజుల ముందు మార్చి 3న బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో 14.213 కిలోల బంగారంతో రన్యా రావును అరెస్టు చేశారు. దీని విలువ రూ.12.56 కోట్లు. రూ.2.67 కోట్ల నగదు, రూ.2.06 కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు కూడా అతని ఇంటి నుండి స్వాధీనం చేసుకున్నారు.రన్యా రావు అతని సహచరుడు తరుణ్ కొండూరు రాజు ఇతరులు వ్యవస్థీకృత బంగారు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను నడుపుతున్నారని దర్యాప్తులో తేలింది. ఈ బంగారాన్ని దుబాయ్, ఉగాండా ఇతర దేశాల ద్వారా భారతదేశానికి తీసుకువచ్చారు. అక్రమ రవాణా కోసం తప్పుడు కస్టమ్ డిక్లరేషన్‌లను ఉపయోగించారు. బంగారాన్ని స్విట్జర్లాండ్ లేదా అమెరికాకు పంపినట్లు చూపించారు. వాస్తవానికి దీనిని భారతదేశానికి తీసుకువచ్చారు.

# చెరువు కట్టపై నుంచి పడి ఏనుగు మృతి

చిత్తూరు

పుంగనూరు పులిచెర్ల(మం) పెద్దఒడ్డు సమీపంలో చెరువు కట్టపై నుంచి జారి పడి ఏనుగు మృతి చెందింది. గత కొద్దిరోజులుగా పులిచెర్ల కొండ ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి కల్లూరు సమీపంలోకి ఏనుగుల గుంపు వచ్చింది. ఏనుగు మృతి సమాచారం తెలియగానే అటవీ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. పులిచెర్ల(మం)పాత పేట అటవీ ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తున్నట్లు సమాచారం. ఏనుగుల గుంపు మామిడి,అరటి,టమోటా తోటలను తొక్కి నాశనం చేస్తున్నాయి. ఏనుగుల దాడిలో తమ పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయని రైతులు రోధిస్తున్నారు. పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్నారు. అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మొహరం ఉత్సవాల్లో హత్య

ఒంగోలు

ప్రకాశంజిల్లా పెద్దదోర్నాల మండలం నల్లకుంట్ల గ్రామంలోని మొహరం పండుగ ఉత్సవాల్లో హత్య జరిగింది. మూడు సంవత్సరాల క్రితం నల్లకుంట్ల గ్రామ సర్పంచి ముద్దు రవణమ్మ భర్త ముద్దు వెంకటేశ్వర్లును భైరవబోయిన వెంకటేశ్వర్లు హత్య చేసాడు.

ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడైన భైరబోయిన వెంకటేశ్వర్లు శుక్రవారం రాత్రి మొహరం పండుగ గ్రామ ఉత్సవం జరుగుతుండగా వచ్చాడు. కాపు కాచిన సర్పంచి ముద్దు రమణమ్మ అనుచరులు భైరవబోయిన వెంకటేశ్వర్లుపై వేట కొడవళ్లతో దాడి చేసి నరికి చంపారు. .

# స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి రైతు బంధు వెయ్యడు: కేటీఆర్

హైదరాబాద్ రైతులకు ఎకరానికి రూ.15 వేలు మూడు పంటలు వేస్తానని అన్నాడు ఎవరికైనా పడ్డాయా?స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని ఇప్పుడు రైతు భరోసా డబ్బులు వేశాడు ఎన్నికలు అయిపోయాక రైతుబంధుకు రాం రాం..నాలుగు పంటలు కలిసి అసలు పట్టాదారు రైతులకు రూ.24 వేల కోట్లు, కౌలు రైతులకు రూ.15 వేల కోట్లు మొత్తం రూ.39 వేల కోట్లు ఎగగొట్టాడు,రైతు రుణమాఫీ రూ.38 వేల కోట్లు ఎగగొట్టిండు.. కేసీఆర్ నాట్లు వేసేటప్పుడు రైతు బంధు వేస్తే, రేవంత్ రెడ్డి ఓట్లు వేసేటప్పుడు రైతు బంధు వేస్తున్నాడు కేటీఆర్ అన్నారు.

# మృతి చెందిన పోలీసు కుటుంబానికి 'చేయూత' అందజేత

విజయనగరం మృతి చెందిన పోలీసు కుటుంబానికి 'చేయూత'గా రూ.1,47,300/-ల చెక్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అందజేసారు.. జిల్లా పోలీసుశాఖలో ఆర్మ్ డ్ రిజర్వు విభాగంలో కానిస్టేబులుగా పని చేసి, ఇటీవల అనారోగ్యకారణంతో మృతి చెందిన ఎం. సత్తిబాబు కుటుంబానికి చేయూత'ను అందించేందుకు జిల్లా పోలీసుశాఖలో పని చేసే పోలీసు అధికారులు, సిబ్బంది అందించిన రూ.1,47,300/-ల చెక్ ను అతని సతీమణి బి.రాజేశ్వరికి జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత నగదును ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత" గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఆఫీసు సూపరింటెండెంట్ టి. రామకృష్ణ మరియు పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ రావడం ఖాయం..

# రైతులను కలవడం ఖాయం

చిత్తూరు

చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు అవస్థలు పడుతున్నారు. రైతుల కోసం బంగారుపాల్యం గ్రామానికి వై ఎస్ జగన్ వస్తున్నారు. .అప్పుడే కూటమి నాయకులు రైతులను వేదింపులకు గురిచేస్తున్నారని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. జగన్ చూస్తే కూటమి నాయకుల భయం, అందుకే రైతులను రాకుండా అడ్డుకొంటున్నారు. మరోపక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులను భయపెడుతున్నారు. జనసేన, టిడిపి వారు జగన్ పర్యటన రద్దు అయిందని అంటున్నారు. .జగన్ రావడం ఖాయం, రైతులను కలవడం ఖాయం. కర్ణాటక లో మామిడి మంచి ధర కల్పించలేదని కుమార్ అనే రైతు నష్టాలకు బరించలేక, చెట్లు నరికేసాడు. దానికి పారెస్ట్ అధికారులు ఆ రైతును నానా ఇబ్బందులు చేసారు. 16 చెట్లకు గాను, 12,400 రూపాయల ఫైన్ వేసారు. ఒకరోజు రైతును నిర్బంధం చేసారు. ఓ మామిడి రైతు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇది. .అటవీశాఖ పవన్ కళ్యాణ్ అధీనంలో ఉంది. ఓ మామిడి రైతును ఎర్రచందనం స్మగ్లర్ గా చూపించారని అన్నారు.

మామిడి రైతులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుంది. వైఎన్ఆర్ కాంగ్రెన్ నాయకులు నిజాలను చేస్తే తట్టుకోలేకపోతున్నారు.. ఈ ప్రభుత్వం మెడలు వంచడానికి జగన్ వస్తున్నారు. రైతులకు ఇచ్చే రిసిప్టలో వారికి ఎంత ధర ఇస్తారో కూడా చూపడం లేదు. జగన్ పర్యటన పై నిర్బంధాలను విధించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ప్రజాసముద్రాన్ని కూడా అడ్డుకోలేరు. జగన రాష్ట్రంలోనే అత్యధిక, అత్యంత ప్రజాదరణ ఉన్న వ్యక్తి. జగన్ కు రక్షణ కల్పించాల్సిన భద్యత మీదే. వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు పై కేసులు పెట్టే పద్దతి మారాలని అన్నారు.

# ఎపిలో నరకాసుర పాలన జరుగుతోంది

# మనుషుల రూపంలో ఉన్న సైకోల పాలన నడుస్తోంది

# ఎపి మాజీ మంత్రి పేర్నినాని ధ్వజం

అమరావతి జూలై 5 ఎపిలో టిడిపి నేతలు ప్రతి రోజూ వైఎన్ఆర్ సిపి నేతలపై హత్యలు, హత్యాయత్నాలు చేస్తున్నారని,రాష్ట్రము లో నరకాసుర పాలన జరుగుతోందని, మనుషుల రూపంలో ఉన్న సైకోల పాలన నడుస్తోందని ఎపి మాజీ మంత్రి పేర్నినాని ధ్వజమెత్తారు.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో హత్యలు చేస్తున్నారని ప్రతిరోజూ ఆడపిల్లలు బలి అవుతున్నారని అన్నారు విమర్శించారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజల్లో ఏహ్యాభావం ఏర్పడిందని చెప్పారు. వైయస్ఆర్ సిపి వాళ్లకు పనులు చేయొద్దని చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని విమర్శించారు.పోలీస్ వ్యవస్థ ఎక్కడుంది అని ప్రశ్నించారు. చంద్రబాబుతో సహా టిడిపి నేతలు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని దాడులు చేయమని, భయపెట్టమని, ఊళ్లోంచి తరిమేయమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి మంచి పేరుందని, నాగమల్లేశ్వరరావు కుటుంబానికి నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉందని తెలియజేశారు. టిడిపి నేతల దోపిడిని అడ్డుకోవడమే నాగమల్లేశ్వరరావు చేసిన నేరమా? అని వైసిపి మాజీ ఎమ్మెల్యే బాబురావు మీద దాడి చేసి కొడుతుంటే అడ్డుపడింది నాగమల్లేశ్వరరావు కాదా? అని పేర్ని నాని నిలదీశారు.

# నేషనల్ మెడికల్ కమిషన్‌లో ఇంటి దొంగలు..

న్యూఢిల్లీ, జూలై 5, (

దేశవ్యాప్తంగా అనేక మెడికల్ కాలేజీలను తనిఖీ చేయాల్సిన నేషనల్ మెడికల్ కమిషన్‌లో భారీ స్కాం బయటపడింది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా దేశవ్యాప్తంగా 36 మంది వైద్యులు, పలు మెడికల్ కాలేజీలపై సీబీఐ కేసు నమోదు చేసింది. వీరిలో తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పలువురు వైద్యులు సైతం ఉండటం విశేషం. అసలేంటి మెడికల్ స్కాం దీన్ని ఫ్రాడ్ చేశారు.? మెడికల్ కాలేజీలను అనునిత్యం తనిఖీ చేయాల్సిన అధికారుల ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యాలతో కుమ్మక్కయి వారికి ముందస్తు సమాచారం చేరవేస్తూ తనిఖీ జరిగిన సమయంలో ఎలాంటి అవకతవకలు లేవు అని నిరూపించేలా ముందస్తు సమాచారాన్ని లీక్ చేస్తున్నాయి. నేషనల్ మెడికల్ కమిషన్ లోని ఇన్స్పెక్షన్ సభ్యులుగా ఉన్న పలువురితో కలిసి కేంద్ర ప్రభుత్వ హెల్త్ అండ్ వెల్ఫేర్ శాఖలోని పలువురు అధికారులు కలిసి ఈ అక్రమాలకు పాల్పడ్డారు..సాధారణంగా మెడికల్ కాలేజీలో వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంటుంది. మెడికల్ కాలేజీలలో పరికరాలు, వసతులు మెడికల్ కాలేజీల అనుమతులు, రెన్యువల్ చేసుకునే విధానాలపై పటిష్టమైన నిబంధనలు కేంద్ర ప్రభుత్వం విధించింది. వీటి మొత్తాన్ని మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ వెల్ఫేర్ లో పనిచేసే పలువురు అధికారులు పరిస్థితి మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. వీరితోపాటు నేషనల్ మెడికల్ కమిషన్ లో పనిచేసే ఇన్స్పెక్షన్ బృందంలోని సభ్యులు మెడికల్ కాలేజీలకు వెళ్లే ముందే ఏ కాలేజీ కి వెళ్తున్నామో వారికి ముందస్తు సమాచారం ఇచ్చి వారి నుండి పెద్ద మొత్తంలో ముడుపులు వసూలు చేస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా లక్షలు కోట్ల రూపాయలను ఈ తరహాలో అక్రమంగా సంపాదిస్తున్నారు.ఈ భాగోతం కేవలం ఒక రాష్ట్రానికి పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా అనేక మెట్రో నగరంలో ఉన్న మెడికల్ కాలేజీలలో ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో ఈ వ్యవహారం నడుస్తుంది. మెడికల్ కాలేజీలలో తనిఖీకి వెళ్లే ముందే ఆయా కళాశాలలకు ఎంఎంసీలోని కీలక సభ్యుల నుంచి సమాచారం వెళ్ళటంతో మెడికల్ కాలేజ్ యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకొని తనిఖీ సమయంలో వచ్చిన అధికారులకు లక్షల రూపాయలు అప్పజెబుతున్నారు. బెంగళూరు ఇండోర్లీ డిల్లీ ఉదయపూర్ ఏపీ తెలంగాణ ప్రాంతంలో ఉన్న మెడికల్ కాలేజీ ల యాజమాన్యాలను కాలేజీల డైరెక్టర్లను సిబిఐ నిందితుల జాబితాలో చేర్చింది.ముందస్తు సమాచారాన్ని ప్రైవేటు కాలేజ్ యాజమాన్యాలకు చేర్చినందుకు కేంద్ర ప్రభుత్వంలో పనిచేసే అధికారులకు హవాలా మార్గంలో చెల్లింపులు వెళుతున్నట్టు సిబిఐ దర్యాప్తులో బయటపడింది. చతిస్గడ్ లోని రావత్ పురా సర్కార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ చైర్మన్ రవిశంకర్ జి, అదే కాలేజీలో డైరెక్టర్ గా ఉన్న అతుల్ కుమార్ తివారి, రాజస్థాన్ గీతాంజలి యూనివర్సిటీ రిజిస్టర్ మయూర్, ముంబై టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్ ఛాన్సర్ డిపి సింగ్ , వైజాగ్ గాయత్రి మెడికల్ కాలేజ్ డైరెక్టర్ వెంకట్, ఫాదర్ కొలంబో మెడికల్ సైన్సెస్ వరంగల్ కాలేజ్ డైరెక్టర్ జోసెఫ్ పై కేస్ నమోదు చేశారు సిబిఐ అధికారులు. దీనితోపాటు నేషనల్ మెడికల్ కమిషన్ సభ్యులు డాక్టర్ మంజప్ప, డాక్టర్ చరిత, డాక్టర్ రజిని రెడ్డి, డాక్టర్ అశోక్ లను సిబిఐ నిందితులుగా చేర్చింది. ఇక మరోవైపు నేషనల్ హెల్త్ అథారిటీ జాయింట్ డైరెక్టర్‌తో పాటు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులు మొత్తం ఎనిమిది మంది ను సైతం సీబీఐ నిందితుల జాబితాలో చేర్చింది.ఈ విధంగా మొత్తం 36 మందిపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఇక దక్షిణ రాష్ట్రాలకు సంబంధించి హర్యానాకు చెందిన డాక్టర్ వీరేంద్ర కుమార్ కీలకపాత్ర పోషించారు. ఏపీ, తెలంగాణతో పాటు బెంగళూరులో ఉన్న మెడికల్ కాలేజీలలో కావాల్సిన అనుమతులు ఇక్కడ తనిఖీల సందర్భంలో ముందస్తు సమాచారాన్ని కదిరి అనంతపురంకు చెందిన డాక్టర్ హరీ ప్రసాద్ ద్వారా ఏపీ తెలంగాణ్ లో ఉన్న పలు ప్రైవేట్ మెడికల్ కాలేజ్ లకు ముందస్తు తనిఖీ సమాచారం చెప్పిన వీరేంద్ర కుమార్..వీటితో పాటు వైజాగ్ లోని గాయత్రి మెడికల్ కాలేజీ, వరంగల్ లో నీ ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజ్ లకు కావలసిన పనులు మొత్తం హరి ప్రసాద్ తో పాటు డాక్టర్ అంకం రామ్ బాబు, డాక్టర్ కృష్ణ కిషోర్ సరి చేసేవారు. ప్రైవేట్ కాలేజ్ యాజమాన్యాలు ఇచ్చే డబ్బు మొత్తాన్ని దక్షిణ రాష్ట్రాల నుండి డాక్టర్ హరిప్రసాద్ కలెక్ట్ చేసేవారు. డాక్టర్ హరిప్రసాద్ నుండి డాక్టర్ వీరేంద్ర కుమార్ కి హవాలా రూపంలో ఈ డబ్బు చేరేది. వరంగల్ కొలంబో కాలేజ్ కు చెందిన ఫాదర్ జోసెఫ్ 2 దఫాలుగా 66 లక్షల రూపాయలను చెల్లించాడు.కొద్దిరోజులు కూర్చుని అనంతపురం జిల్లా కదిరిలో డాక్టర్ హరిప్రసాద్ ఇంటిపై సీబీఐ అధికారులు తనిఖీలు చేశారు. కీలక డాక్యుమెంట్ లతోపాటు పలు సామాగ్రిని సీబీఐ స్వాధీనం చేసుకుంది. అధికారులు తనిఖీలకు వచ్చిన సందర్భంలో టెంపరరీగా ఫ్యాకల్టీని అద్దెకు తీసుకొచ్చి, ఇక్కడ ఎలాంటి అక్రమాలు జరగడలేదని ఇన్స్పెక్షన్ రిపోర్టు రాయించుకునేవారు. రిపోర్టు రాసినందుకు సభ్యులకు లక్షల రూపాయల కొద్దీ ముడుపులు చెల్లించేవారు. ఇక హెడ్ ఆఫీస్ లోను పలువురు సభ్యుల తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. ఇన్స్పెక్షన్ జరగబోయే కాలేజీ లకు సంబంధించి రిపోర్టులను ఫోటోలు తీసి మరి ఆ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు పంపించి డబ్బులు దండుకున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై అనేక చోట్ల సీబీఐ తనిఖీలు నిర్వహించింది. త్వరలోనే ఈ స్కాంలో అరెస్ట్ ల పర్వం కొనసాగనుంది

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం..

## 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పై మళ్లీ కలిసిన థాక్రే సోదరులు

ముంబై జూలై 5

మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు (ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే) మళ్లీ కలిశారు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు.త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.

==============================

# రచ్చెక్కుతున్న ఇంటి పోరు

హైదరాబాద్, జూలై 5,

బీఆర్ఎస్ లో కల్వకుంట్ల కవిత తుపాను కొనసాగుతూనే ఉంది. నిత్యం ఏదో ఒక కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తూ ఆమె అయితే వార్తల్లో ఉంటున్నారు కానీ పార్టీ మాత్రం బద్నాం అవుతుంది. కల్వకుంట్ల కవిత అసంతృప్తి ఇప్పట్లో చల్లారేటట్లు కనిపించడం లేదు. సొంత సోదరుడు కేటీఆర్ ను ఆమె లక్ష్యంగా చేసుకుని చేస్తున్న కామెంట్స్ పార్టీ క్యాడర్ ను కూడా కొంత ఆవేదనకు గురి చేస్తున్నాయి. కల్వకుంట్ల ఇంట్లో ఈ విభేదాలు ఎవరూ ఊహించనవి. కేటీఆర్, కవిత, హరీశ్ రావు అందరూ కలసి కేసీఆర్ కు అండగా ఉంటారని అనుకున్నారు. కానీ ఇప్పుడు కవిత చేస్తున్న కామెంట్స్ తో పాటు కేటీఆర్ మొండిపట్టు పట్టడం వంటివి చూస్తుంటే రాను రాను ఈ వివాదం మరింత ముదురుతుందని, సద్దుమణిగే అవకాశాలు లేవన్నది స్పష్టంగా తెలుస్తుంది. కల్వకుంట్ల కవిత తన ఫోన తో పాటు తనఇంట్లో వారి ఫోన్లు కూడా గత ప్రభుత్వంలో ట్యాప్ అయినట్లు అనుమానం వ్యక్తం చేయడంతో అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాదనకు ఊతమిచ్చినట్లయింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరు నేరుగా ప్రస్తావించకపోయినప్పటికీ ఆయనతో పాటు మరికొందరు కుటుంబ సభ్యులను కూడా టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. కేసీఆర్ పక్కనే కోటరీలాగా మారి ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని కవిత పదే పదే ఆరోపిస్తున్నారు. సంతోష్ రావు గురించి కవిత ఈ వ్యాఖ్యలు చేశారని అంటున్నారు. ఇక కవిత చేసిన వ్యాఖ్య కూడా పార్టీలోనే కలకలం రేపేదిగా ఉంది. ఎప్పటికైనా తాను ముఖ్యమంత్రిని అవుతానని ఆయన అన్నమాట ఇప్పుడు గులాబీ పార్టీలో గుబులుపుట్టిస్తున్నాయి... కల్వకుంట్ల కవిత అసలు టార్గెట్ ముఖ్యమంత్రి అన్నట్లుగానే మాట్లాడటంతో ఇంక వివాదం మరింత పీక్స్ కు చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంటిపోరు కారు పార్టీలో ఇబ్బందిగా మారిందని సోషల్ మీడియాలో గులాబీ పార్టీకి చెందిన కార్యకర్తలే కామెంట్స్ చేస్తున్నారు. ఈ వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టి పార్టీని అధికారంలోకి తెచ్చే ప్రయత్నం చేయాలని, ఇలాగే కుటుంబంలో వివాదాలు కొనసాగితే కాంగ్రెస్ కు మరోసారి అవకాశం చేజేతులా ఇచ్చినట్లవుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇటు కవిత అటు కేటీఆర్ ఇద్దరూ ఎవరు చెప్పినా వినే పరిస్థితుల్లో లేకపోవడంతో ఇప్పుడప్పుడే ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడే అవకాశం కనిపించడం లేదని స్పష్టంగా తెలిసింది.

# వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష

సిద్దిపేట

ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్షా నిర్వహించారు, ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణజిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2025-26సంవత్సరానికి గాను 6500ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 3400 ఎకరాలు 847 మంది రైతులను గుర్తించడం జరిగిందన్నారు. 258 రైతుల నుండి 1901 ఎకరాల డిడి కలెక్షన్, ని 61 రైతుల నుండి 350 ఎకరాల మొక్కలు పెట్టామని అన్నారు.. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 1850 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట లో ఉన్న ఫ్యాక్టరీ పంపినట్లు తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఫార్మసీ రిజిస్ట్రీ పూర్తి చేసి జిల్లా రైతులకు కేంద్రం అందించే అన్ని సౌలభ్యాలు అందేలా పని చెయ్యాలని ఆదేశించారు.జిల్లాలో పర్టిలైజర్ దుకాణాల పర్యవేక్షణ సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500 ఎకరాల లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయిలో విక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు.ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రేస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి.ఆయిల్ ఫైడ్ అధికారులు ఇదివరకు వేసిన రైతులను ఒక ప్రణాళిక ప్రకారం తరచు కలిసి వారి యొక్క అనుభవాలను, సమస్యలు, ఇతరత్రా విషయాల గూర్చి చర్చించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రేడ్ కార్పొరేషన్ అధికారులు రైతు వేదిక మరియు డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులు ప్రోత్సహించాలని కలెక్షన్ సెంటర్ సైతం ప్రోగ్రెస్ ఉండేలా చూసుకోవాలని అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆయిల్ ఫైడ్ జాయింట్ డైరెక్టర్ సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత - పచ్చదనం - ఆరోగ్యంపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్




భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 5: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో శానిటేషన్, మిషన్ భగీరథ, వనమహోత్సవం, సీజనల్ వ్యాధుల నివారణ వంటి కీలక అంశాలపై సమగ్ర%శీ%గా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరాలో ఆటంకం ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి గ్రామంలో శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తడి-పొడి చెత్త వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించాలన్నారు. వనమహోత్సవంను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఒక వ్యక్తి %-% ఒక మొక్క అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో నీటి సరఫరా, శానిటేషన్, మొక్కల నాటింపు కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ, మిషన్ భగీరథ పనుల పురోగతిపై ప్రతివారం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, మొక్కల సంరక్షణకు గ్రామస్థాయిలో బాధ్యతలు అప్పగించాలన్నారు. పరిశుభ్రత, మంచి నీటి వినియోగం, పచ్చదనం పెంపుతో ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిఆర్డిఓ నాగవర్ధన్, అధికారులు పాల్గొన్నారు.

# గొర్ల పంపిణీ పథకానికి రెండు లక్షల నగదు బదిలీ అమలు చేయాలి.



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూలై5:గొర్రెల మేకల పెంపకం దారులందరికీ గత ప్రభుత్వం గొర్ల పంపిణీ చేస్తామని ప్రకటించి కొంతమందికి ఇచ్చి మరి కొంత మందితో డిపాజిట్ కట్టించుకొని గోర్లు పంపిణీ చేయకుండా మోసం చేసిందని గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై మండిపడ్డారు. గొల్ల కురుమలు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడి సమస్యలు సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజా గాయకుడు కవి వరంగల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మూడో మహాసభ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ప్యారడైజ్ ఫంక్షన్ హల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంఘం జెండాను సీనియర్ నాయకులు తొట్టే ఆగయ్య ఆవిష్కరించారు. దొడ్డి కొమరయ్య సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు క్రీశే కాసాని ఐలయ్య చిత్రపటాలకు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రజా గాయకుడు కవి వరంగల్ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. మహాసభ అధ్యక్షులుగా గంటే సమ్మయ్య,బండి పర్వతాలు వేల్పుల రమేష్ వ్యవహరించారు. ఈ మధ్యకాలంలో చనిపోయిన గొర్ల కాపరులకు ఉగ్రవాద దాడిలో చనిపోయిన పర్యాటకులకు రెండు నిమిషాలు సంతాపం ప్రకటించి,శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కిల్లి గోపాల్ ప్రజా గాయకుడు కవి వరంగల్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రెండు లక్షల నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గొర్ల పంపిణీకి నగదు బదిలీ అమలు చేయకుండా కట్టిన డీడీలు వాపసు ఇచ్చిందని గొల్ల కురుమలకు తీవ్రంగా అన్యాయం చేశారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు ఉచితంగా వ్యాక్సినేషన్ ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికి గొర్రెలకు నట్టల మందులు వేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ బంజర భూములు 559,1016 జీవో ప్రకారం భూముల కేటాయించాలని డిమాండ్ చేశారు. 3 సంవత్సరాల సంఘం రిపోర్ట్ ను జిల్లా ప్రవేశపెట్టారు. మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉత్స రవీందర్ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు దాసరి కోటేశ్వర్ స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,కేయూ ప్రొఫెసర్ గాడవేనా శ్రీకాంత్ యాదవ్,ప్రొఫెసర్ గద్దం కృష్ణ,బండారి నారాయణ వంద్రకోట కుమార్,గంద్రకోట పవన్,కల్వ కుమార్ స్వామి నల్లమెట్ల చిన్నరాజు,కాసాని పరుశురాములు,రొట్టె భీమన్న,నాగన్న,బోయిన బాబురావు,పిండి రాజు మడక ఐలయ్య,బైక్ అని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి లో 2.350 కేజీల గంజాయి పట్టివేత

### -నలుగురు నిందితులు అరెస్ట్

### -2.350 కేజీల గంజాయి,రెండు సెల్ ఫోన్స్,పల్సర్ బైక్ స్వాధీనం: కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 05సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు గరిడేపల్లి ఎస్సై నరేష్ లతో కలిసి మీడియా సమావేశంలో గరిడేపల్లి పీఎస్ పరిధిలో గంజాయి కేసు వివరాలను వెల్లడించారు. గరిడేపల్లి ఎస్సై నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన గనపవరపు శ్రీకాంత్, ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట గ్రామానికి చెందిన బొల్లా బాలకృష్ణ అలియాస్ బాలు, హుజూర్నగర్ పట్టణానికి చెందిన షేక్ నజీర్ కొప్పుల శ్రీకాంత్ లలో ముగ్గురు వ్యక్తులు రాయినిగూడెం గ్రామ శివారులోని కాల్వపల్లి గ్రామానికి వెళ్ళి రోడ్ ప్రక్కన గల డాంపింగ్ యార్డ్ వద్ద గంజాయి క్రయవిక్రయాలు జరుపుచున్నారనే సమాచారం మేరకు సిబ్బంది మరియు పంచులతో యుక్తముగా అట్టి ప్రదేశానికి వెళ్ళి మాటు వేసి ఉండగా ముగ్గురు వ్యక్తులు టీఎస్ 15 ఎఫ్ సి 9289 పల్సర్ మోటార్ సైకల్ పై వచ్చి గంజాయిని తల ఒక ప్యాకెట్ పంచుకొనుచుండగా పెట్టుబడి చేసి, వారి నుండి 330 గ్రాముల గంజాయి, ఒక పల్సర్ మోటార్ సైకల్ బాలకృష్ణ నుండి సెల్ ఫోన్ స్వాధీనపర్చుకొన్నారు.

అక్కడ నుండి వారికి గంజాయి ని అమ్మిన బేతవోలు గ్రామానికి వెళ్ళి గణపవరపు శ్రీకాంత్ ను పట్టుకొని విచారించగా అతను సుమారు నెల రోజుల క్రితం సీలేరు వెళ్ళి కార్తీక్ అను వ్యక్తికి 8000/- ఇచ్చి 4 కేజీల గంజాయి కొనుగోలు చేసుకొని వచ్చి కొంత త్రాగి మరికొంత అవసరం ఉన్నవారికి అమ్మి, తేదీ జూన్ 29న శ్రీకాంత్ , 1000/ - గంజాయి బొల్లా బాలకృష్ణ షేక్ నజీర్ కొప్పుల శ్రీకాంతులకు అమ్మినాడు. మరలా శుక్రవారం కూడా ముగ్గురికి 3000/-గంజాయి అమ్మినానని ఒప్పుకోగా పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అతని నుండి ఒక సెల్ ఫోన్ 2 కేజీల ముప్పై గ్రాముల గంజాయిని స్వాధీనపర్చుకొని వారిపై మాదక ద్రవ్యాల చట్టం క్రైమ్ నెంబర్ 133/2025, యు/ ఎస్ ఆర్/ డబ్ల్యూ20(బి)(??)(ఏ)(బి) ఆఫ్ ఎండిపిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి హుజూర్ నగర్ కోర్ట్ నందు ప్రవేశ పెట్టనున్నామన్నారు.

# అభివృద్ధిలేని బికోడూరు మండలానికి 100 కోట్లు నిధులు కేటాయించాలి సిపిఐ డిమాండ్

### అర్హులైన ప్రతి పేదవాడికి మూడు సెంట్లు ఇంటి పట్టా, రెండు ఎకరాల బంజర భూమి ఇవ్వాలి సిపిఐ



భారత శక్తి ప్రతినిధి, కడప, జూలై 5: కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పాలక ప్రభుత్వం విఫలం అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ముందుగా సిపిఐ అరుణ పతాకాన్ని వీరశేఖర్ ఎగరవేసి, బి కోడూరు నాలుగో మండల మహాసభ ప్రారంభించడం జరిగింది. అలాగే బి కోడూరు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో పేద బడుగు, బలహీన ,వర్గాల కోసం, విద్యార్థి యువజన ,శ్రామిక ,కార్మిక కర్షకవర్గాల కోసం అనునిత్యం పనిచేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. బి కోడూరు మండలంలో ఏ గ్రామంలో చూసినా స్మశానాల సమస్య అధికంగా ఉన్నది వాటిని త్వరగా రెవిన్యూ అధికారులు రికార్డులో రుద్రభూమిగా నమోదు చేయాలన్నారు. అలాగే మున్నిల్లి గ్రామానికి ఇంటి పట్టాలు ఇవ్వడం లో ఉన్న సరదా ఆ భూములు ఎక్కడ ఉన్నాయో చూపించేందుకు సహకరించని రెవెన్యూ అధికారులు ఏమంటారు చెప్పాలన్నారు. మండలంలో 10 సంవత్సరాలుగా ఒక్క అసైన్మెంట్ కమిటీ జరగకపోవడం, దోచుకున్న వానికి దోచుకున్నంత రీతిలో మండలంలోని వందల ఎకరాలు కబ్జా కావడం ఒక్క ఎకరా భూ పంపిణీ చేయాలన్న ఇవ్వలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నదని వారన్నారు. వెంటనే ఉన్నత అధికారులు చొరవ తీసుకొని గ్రామాలలో పార్టీలకు కులాలకు అతీతంగా ఇంటి పట్టా బంజర భూమి కేటాయించాలని సిపిఐ నాలుగవ మండల మహాసభలో మండల సమగ్ర అభివృద్ధి కోసం అలుపెరగని పోరాటాలు చేస్తామని వారు అన్నారు. అనంతరం భోజన ఏర్పాటు చేసుకొని అందరూ ఐక్యమత్యంతో పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పివి రమణ, బి రవి కుమార్, సనమాల చెన్నయ్య, సునీల్ కుమార్, ఎర్రబెల్లి ప్రసాద్, శేఖర్, శ్రీను, రంగమ్మ,, వెంకటసుబ్బయ్య, ప్రసాద్, శ్రీనివాసులు, పోలమ్మ , అధిక సంఖ్యలో ఈ కోడూరు మండల ప్రజలు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై05:విద్యార్థులకి మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆదేశించారు. శనివారం సూర్యాపేట మండలం బాలేంల లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బియ్యం నాణ్యత పరిశీలించారు.

స్టాక్ వివరాలు, కూరగాయలు,వంట సామాగ్రి పరిశీలించారు. వంట గదుల నందు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీనవర్గాల నాయకత్వంలో ప్రభుత్వాలు రావాలి

### సూర్యాపేట నిరుద్యోగవిద్యార్థి మహాసభలో విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై05:నిరుద్యోగులు సంఘటితమై శాంతియుతమైన పోరాటం ద్వారానే నిరుద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు,విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు,తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపకులు,తెలంగాణ ఉద్యమకారులు,డాక్టర్ పృధ్వీరాజ్ యాదవ్, అశోక అకాడమీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పాలకూరి అశోక్ అన్నారు. రెండు లక్షల ఉద్యోగాల సాధనకై అనుములపురి జనార్ధన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో శనివారం ఏర్పాటుచేసిన నిరుద్యోగ విద్యార్థి మహాసభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగులు సంఘటితం కావాలి తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య తాండవిస్తుందని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని, గతంలో తెలంగాణ మహాసభ ఇక్కడి నుంచే ప్రారంభమైందని బండి యాదగిరి లాంటి వాళ్ళు ఈ ప్రాంతం వారేనని గుర్తు చేశారు. నిరుద్యోగ విద్యార్థి మహాసభ ఇక్కడి నుంచే నాంది పలకటం హర్ష నీయమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటుపరంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు నిరుద్యోగులకు కల్పించి ఉద్యోగ కల్పనకు స్కిల్ డెవలప్మెంట్ కొరకు ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే రిటైర్మెంట్ కాల పరిమితిని 61 నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక విలవిలాడుతున్నారని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపే అన్ని ఖాళీలను భర్తీ చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల ప్రభుత్వాలు వచ్చినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని మండల్ కమిషన్ ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు కాకుండా కేవలం 22 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని, మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపకులు సంజీవ్ నాయక్, ఓయూ జేఏసీ నాయకులు వేణు కుమార్, చామకూరి రాజు,జి,వి,గౌడ్, ఇంద్ర నాయక్, అర్జున్, దామోదర్ రెడ్డి, నరసింహ నాయక్,ఎల్, నాగేశ్వరరావు నాయక్,భద్రు,తదితరులు పాల్గొన్నారు.




# 1982-88 ఆత్మకూరు జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 05:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు (ఎస్)నందు 1982 నుండి 1988 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం నెమికల్ ఎవిజి ఫంక్షన్ హాల్ నందు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. వారి యొక్క గురువులైన శర్మ,చిలుమల రామిరెడ్డి ,మహంకాళి కృష్ణమూర్తి, గిలకత్తుల జానయ్య లను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా 37 సంవత్సరాల తర్వాత కలుసుకున్నటు వంటి మిత్రులు ఉద్వేగ భరిత వాతావరణంలో వారి యొక్క పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా కార్యక్రమాలను జరుపుకున్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి
## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..




భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 5: నిర్మల్ జిల్లా లో పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిదని మొక్కలు నాటి పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు శనివారం నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ పార్కులో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, మహిళలు, కాలనీ వాసులతో కలిసి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరిది బాధ్యతగా మొక్కలు నాటడమే కాదు, వాటిని రక్షించడంలో కూడా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా నీరు పోయాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం భాగ్యనగర్, శాంతినగర్ ప్రాంతాల్లోని పార్కులను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఉపయోగించని పార్కులను అభివృద్ధి చేసి వచ్చదనాన్ని పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, బైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, మెప్మా పీడీ సుభాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ కార్మికులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుడా..పోరాటమే నీ ఆయుధం



పోరుమామిళ్ల, భారత శక్తి ప్రతినిధి, జూలై 5: అగ్రకులాల ఆధిపత్యంలో మగ్గిపోతున్న ఓ దళితుడా వాటినుండి విముక్తి పొందాలంటే పోరాటమే నీఆయుధం కావాలని దళిత గిరిజన జేఏసీ బద్వే లు డివిజన్ అధ్యక్షుడు ముత్యాల ప్రసాదరావు,ప్రధానకార్యదర్శిగుడిమే బాలస్వామి,ఎస్సి ఎస్టీ రాయల సీమ అధ్యక్షుడు,మానవ హక్కుల సంఘంనేతజెవిరమణ,సి. ఓబయ్యఎంఈఎఫ్ జిల్లా నాయకులుఈశ్వర య్య,సీపీఐ మండల కార్యదర్శి రవి కుమార్, సునీల్ కుమార్ లు పేర్కొన్నారు.పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ భవనంలో దళిత గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలో ఎస్సి రిజర్వుడు అయి 25 సంవత్సరాలు అవిడుతున్నా నేటికి గెలిచిన ఎమ్మెల్యేలు అగ్రకులాల భూర్జువ పార్టీలకు అమ్ముడుపోయి బానిసలుగా మారిపోయారని,వారికి దళితులంటే ఎవరు,వారి అభివృద్ధి ఎలావుందీ అనేది ఇప్పటికి తెలి యదన్నారు.వీరికి రాజకీయం తప్ప అభివృద్ధి అనేది తెలియదన్నారు. దీంతో ఓసిల పెత్తనం పెరిగిపోయి దళితులపై వివక్ష చూపుతూ నిరాదరణకు గురిచేస్తున్నారన్నారు.వివిధ కార్పొరేషన్లలో లోన్లు దళితుల పేర్లతో ఉంటాయి అనుభవించేది అగ్రకులాలవారన్నారు.దీనికి కారణం మనలో ఐక్యత లేకపోవడం వలన మనం ప్రతి రోజు అణగద్రొక్క బడుతున్నామన్నారు.దళితులు ఎస్సి,ఎస్టీ,బిసి, మైనారిటీ వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా,సమస్యలు వచ్చినా,భూముల ఆక్రమణ, ఎస్సిఎస్టీ అట్రాసిటీ కేసులను నీరు గార్చే ప్రయత్నం చేసినా ఏ సమస్య వచ్చినా జేఏసీ దృష్టికి తెస్తే వారికి ఎల్లవేళలా ముందుండి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పోరుమా మిళ్ల,కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాల్లో భూసమ స్యలు మితిమీరి పోతున్నాయన్నా రు.ఒక్క కాశినాయన మండలంలో స్థానికుల కు ఒక్క సెంటు భూమి దక్కడం లేదని ఎక్కడినుండి వచ్చి న స్థానికేతరులకు వందల ఎకరాల భూములు దక్కుతున్నాయన్నారు.కలసపాడు మండలం చెన్నుపల్లి దళితులకు చెందిన భూములను 13 సంవత్సరాల నుండి సర్వేచేయమని దరఖాస్తులు చేసినా ఇంతవరకు పరిష్కారం కాలేదన్నారు.దీనికి ప్రధాన కారణం ఇప్పుడున్న ఆర్.ఐ సిందూజా,తహశీల్దార్ లే అన్నారు. వీరిని ఇక్కడి నుండి పంపితే గాని వారి సమస్య పరిష్కారం కాదన్నారు.వీరి పై ఎస్సి జాతీయ కమీషన్ కు ఫిర్యాదుచేస్తామన్నారు.బొప్పాపురం లో దళితుడైన తొగురు దానం కు చెందిన భూమిని సిద్ధమూర్తి గురివిరెడ్డి కి తహశీల్దార్ దైవాధీనం,విఆర్వో నాగే శ్వరరావు లు కట్టబెట్టి అన్యాయం చేశారన్నారు.రెవెన్యూ, పోలీసు అధికారులు దళితులు అంటే చులకన భావంతో ఉన్నారని,వారు ఏసమస్యలు తెచ్చినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.మనందరం జేఏసీ ఆధ్వర్యంలో పోరాటానికి నాంది పలికి మన భూములు,హక్కులు సాదించుకుం దామన్నారు.

దళితులని దగాకు గురి చేస్తుంటే అందుకు కొన్ని సంఘాలు వెనుక నుండి నడిపిస్తున్నాయన్నారు.ఏసమస్య అయిన జేఏసీ ఆధ్వర్యంలో పరిష్కారం చేస్తామని, ఒక్కరు మాత్రం జెఎసి ని అడ్డం పెట్టుకొని వెళ్ళితే వారిని బహిష్కరిస్తామన్నారు.అట్రాసిటీ కేసుల్లో మన వంతు కృషి చేద్దామన్నారు.కాశినాయన మండలంలో పెరిగిపోతున్న భూదందా సంచలనం సృష్టిస్తోందన్నారు.వాటికి అడ్డుకట్ట వేసేందుకు త్వరలో పోరాటాన్ని సాగిస్తామన్నారు.కోల్పోయిన హక్కుల సాధన కోసం జేఏసీ మొదటి నాంది పలు కుతుందన్నారు.ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎన్.నారాయణ, టీడీపీ ఎసి సెల్ జిల్లా అధ్యక్షుడు బండి ఓబులేసు,దళితవేదిక నాయ కులు బింగి ఓబులేసు, జయరాజు, లక్ష్మీ, ముత్యాలచెంద్రాయుడు, రాజు,దళిత నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు లేక విద్యార్థులకు ఇబ్బందులు
## బస్సు వస్తే బడికి.. లేకుంటే ఇంటికే - విద్యార్థులు

భారత శక్తి ప్రతినిధి, పోరుమామిల్ల, జూలై 5: పోరుమామిళ్ల మండలంలోని బూరగమని పల్లె ,రామేశ్వరం, నాగలకుంట్ల, అక్కల్ రెడ్డి పల్లె, వెంకటాపురం, ముదిరెడ్డిపల్లి, లింగారెడ్డి పల్లె, శంకవరం, బలిజ పల్లె గ్రామాల విద్యార్థులకు గతంలో అనుకూలంగా ఆర్టీసీ అధికారులు బస్సును నడిపేవారు. పాఠశాలలు తెరిచి 40 రోజులు కావస్తున్న అధికారులు ఆర్టీసీ బస్సులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.బస్సుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం ఎందుకో ?అధికారుల నిర్లక్ష్యం వలన పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు ఇంటి దగ్గరే ఉండి పోవలసిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు అనుకూలంగా ఆర్టీసీ బస్సును నడపాలని విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

# శ్రమ దోపిడి పాల్పడే పని గంటలు పెంచే ప్రయత్నం తిప్పికొట్టాలి:
## టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి


సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 05: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులని తక్షణమే రద్దు చేయాలని శ్రమ దోపిడి పాల్పడే పని గంటలు పెంచే ప్రయత్నం తిప్పికొట్టాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కార్మికులకు పిలుపునిచ్చారు.హుజూర్నగర్ రైస్ మిల్ ఇండస్ట్రీ లో రైస్ మిల్ డ్రైవర్లు దిన కూలీలు హమాలీల సమావేశంలో రోషపతి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలని త్రిప్పి కొట్టాలని ఈ మధ్యకాలంలో మోటర్ బైక్ లకి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటం సరైనది కాదు అన్నారు. ప్రతి ఒక్క కార్మికుడు సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు.




రాష్ట్రములో పరిశ్రమ ప్రాంతమైన సిగాచి పరిశ్రమ కార్మికులను బలిగొన్న పరిశ్రమల యాజమాన్యంనీ వెంటనే అరెస్ట్ చేయాలని కార్మికుల పరిశ్రమని భద్రతపై చెక్ అప్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు గుండెబోయిన వెంకన్న యాదవ్ కంకణాల రామయ్య దినకూలీల యూనియన్ అధ్యక్షులు స్వరూప సుకన్య దీనమ్మ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు









ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), జూలై 05: ఖమ్మం నగరంలోని పలు రెస్టారెంట్లు, వివిధ రకముల మసాలా దినుసులు (స్పైసెస్), పచ్చళ్ల తయారీ, స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఉన్నతాధికారులు, ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి. శివలీల ల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, పి. స్వాతి, శ్రీషిక, సిహెచ్. లోకేష్, శరత్ లతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్ లో గల పి ఎస్ కే ఫుడ్స్ అండ్ స్పైసెస్, ఎన్టీఆర్ సర్కిల్ లో గల జీ.పి. రెడ్డి ఘీ స్వీట్ షాప్, ఐస్ క్రీమ్ యూనిట్, పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ నందు వంట గది అపరిశుభ్రంగా ఉండడం, రిఫ్రిజిరేటర్, కోల్డ్ ఛాంబర్ లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయిన్ టైన్ చేయకపోవడం, సుమారు 2 వేల రూపాయల విలువ కలిగిన 8 లీటర్ల కాలం చెల్లిన ఫ్రూట్ క్రషెస్, సుమారు 19 వేల రూపాయల విలువ గల 40 కిలోల కాజు, షాజీరా, నూడిల్స్, ఇతర ముడి సరుకులపై లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం, అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించి, హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ, అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్.ఎస్.ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే వైరా రోడ్ లో గల పిఎస్కే ఫుడ్స్ అండ్ స్పైసెస్ లో విస్తృత తనిఖీలు చేయగా, ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, తయారీ కేంద్రంలో తగిన లైటింగ్, వెంటిలేషన్ లేకపోవడం, ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం, ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం, ఆహార పదార్థాలు, ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్, మినపప్పు, రాక్ సాల్ట్ , బెల్లం, నూనె, నెయ్యి, మొదలగు పదార్థాలను గుర్తించి యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన టాస్క్ ఫోర్స్ హెడ్ వీ జ్యోతిర్మయి బృందం వాటిని సీజ్ చేసినట్లు, అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ హెడ్ తెలిపారు.ఎఫ్.ఎస్.ఎస్. చట్టం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు.వైరా రోడ్ లో గల ఐబాకో ఐస్ క్రీమ్ యూనిట్లో సరైన పేరుతో లైసెన్స్ లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీములు, చాక్లెట్లు నిల్వ ఉంచడం, తయారీ, ఎక్స్పైరీ డేట్ లను వినియోగదారులకు సరైన విధములో డిస్ ప్లే చేయకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో రిఫ్రిజిరేటర్లలో చాక్లెట్లు ఇతర పదార్థాలను నిల్వ ఉంచడం, సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించడం జరిగింది.ఎన్టీఆర్ సర్కిల్ లో గల జిపి రెడ్డి ఘీ స్వీట్స్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో కేక్స్ తయారు చేయడం, కేక్స్, ఇతర స్వీట్స్ తయారీలో హానికర రసాయనాలు కలిగినటువంటి రంగులు కలపడం, ప్లాస్టిక్ బకెట్లలో క్రీమును నిల్వ ఉంచడం, ఈగలతో కూడినటువంటి కేకు ను నిల్వ ఉంచడం, 20 వేల రూపాయల విలువగల ఐదు కిలోల కాలం చెల్లిన చెర్రీస్, ఫ్రూట్ క్రషెస్, గుర్తించి వాటిని ప్రజారోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన సుమారు 30 వేల రూపాయల విలువ గల 15 కిలోల కన్ఫెక్షనరీ పదార్థాలు, డ్రై ఫ్రూట్స్, మిస్సలేనియస్ పదార్థాలను సీజ్ చేయడం జరిగింది.ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ, అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి, రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను, ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వంకాయలపాటి జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది.ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కుర్రి శ్రీనివాస్ మృతదేహానికి నివాళు లర్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై05:హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సభకు హాజరై తిరుగు ప్రయాణంలో రాత్రి కట్టంగూర్ మండలం పామనగుండ్ల వద్ద హైదరాబాద్ - విజయవాడ హైవేపై రోడ్డు ప్రమాదంలో మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుర్రి శ్రీనివాస్ మరణించారు. నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కుర్రి శ్రీనివాస్ మృత దేహానికి శనివారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. కుర్రి శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు.



# ఐశ్వర్యారాయ్‌తో విడాకులంటూ ప్రచారం.. స్పందించిన అభిషేక్ బచ్చన్

ముంబయి: బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ (, నటి ఐశ్వర్యారాయ్ ) విడిపోతున్నారంటూ కొంతకాలంగా సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా అభిషేక్ బచ్చన్ పరోక్షంగా స్పందించారు. సోషల్‌మీడియా ప్రచారాలకు తాము అంతగా ప్రాధాన్యం ఇవ్వమన్నారు. ఆన్‌లైన్ వేదికగా వచ్చే పోస్టులు, కామెంట్స్ తమపై ప్రభావం చూపించవన్నారు.



''వర్క్‌కు సంబంధించిన చాలా విషయాల గురించి మా కుటుంబమంతా చర్చించుకుంటాం. అలా అని దానికే ప్రాధాన్యం ఇవ్వం. వేరే విషయాల గురించీ మేము మాట్లాడుకుంటాం. సినీ రంగానికి చెందిన కుటుంబంలో పుట్టి పెరిగాను. దానివల్ల ఎలాంటి విషయాలను సీరియస్‌గా తీసుకోవాలి, ఎలాంటి విషయాలను వదిలేయాలనే దానిపై నాకంటూ ఒక అవగాహన ఉంది. సోషల్‌మీడియాలో వచ్చే వార్తలు నాపై ఏరకంగానూ ప్రభావం చూపించవు. మరో విషయం ఏమిటంటే.. మా అమ్మ, నా భార్య బయట ప్రపంచం చేసే వ్యాఖ్యలను మా కుటుంబంలోకి తీసుకురారు'' అని అభిషేక్ బచ్చన్ తెలిపారు. తమ కుటుంబమంతా సంతోషంగా జీవిస్తున్నట్లు వెల్లడించారు.

1995లో స్విట్జర్లాండ్‌లో తాను మొదటిసారి ఐశ్వర్యను కలిశానని చెప్పారు. "మా నాన్న నటించిన ఓ సినిమా షూట్ కోసం స్విట్జర్లాండ్ వెళ్లినప్పుడు.. బాబీదేవోల్ వల్ల అక్కడ ఐశ్వర్యను కలిశా. బాబీదేవోల్, ఐశ్వర్య ఓ సినిమా షూట్ కోసం అక్కడికి వచ్చారు. మేమంతా కలిసి డిన్నర్‌కు వెళ్లాం. ఆ సమయంలో ఆమెతో చాలా విషయాలు మాట్లాడాను. అయితే నా మాటలు తనకు సరిగ్గా అర్థం కాలేదని చాలా కాలం తర్వాత ఆమె నాతో చెప్పింది" అని అన్నారు.

అనంతరం తమ కుమార్తె ఆరాధ్య గురించి మాట్లాడారు. ఆరాధ్యకు ఫోన్ లేదని అన్నారు. "ఆరాధ్య.. మా కుటుంబ గౌరవం, సంతోషం. ఆమె విషయంలో మేము ఎంతో సంతోషంగా ఉన్నాం. తనకు ఫోన్ లేదు. ఏ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లోనూ ఖాతా లేదు. తన వ్యక్తిత్వానికి మేము ఇబ్బంది కలిగించాలనుకోవడం లేదు. తనొక అద్భుతమైన మహిళగా అభివృద్ధి చెందుతోంది. ఆ క్రెడిట్ పూర్తిగా ఐశ్వర్యకే ఇస్తా" అని చెప్పారు.

# సొంతింటికి దూరమైన భావన కలుగుతోంది

%అలంకార పాత్రల కంటే.. యాక్షన్ పాత్రలకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తానని అంటోంది నాయిక ప్రియాంక చోప్రా . హాలీవుడ్‌లో వరుస సినిమాలతో మెప్పిస్తూనే.. మరోవైపు సిరీస్‌లతోనూ సత్తా చాటుతున్న కథానాయికీమె. ఇటీవలే ప్రియాంక 'హెడ్స్ ఆఫ్ స్టేట్' ( చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఇందులో ప్రపంచాన్ని కాపాడే ఏజెంట్ నోయల్ బిస్సెట్ పాత్రలో కనిపించి తన నటనతో ఆకట్టుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియాంక ఈ సినిమా, తన రాబోయే ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.



**ఇలాంటి పాత్రలు రావడం అరుదు**

"దర్శకుడు ఇల్యా నైషుల్లర్ 'హెడ్స్ ఆఫ్ స్టేట్' గురించి నాతో మొదటిసారి మాట్లాడిన రోజే ఇందులో భాగం కావాలని నిర్ణయించుకున్నా. ఈ యాక్షన్ చిత్రానికి ఒక మహిళ నాయకత్వం వహించడం ముఖ్యమని దర్శకుడు భావించారు. అదే నన్ను ఈ సినిమా చేయాలనే కోరికను కలిగించింది. ఇలాంటి పాత్రలు నటీమణుల దగ్గరికి రావడం చాలా అరుదు. సినిమాలు ఎక్కువగా కథానాయకులే ప్రధాన కథాంశంగా రూపొందుతుంటాయి. కానీ ఇలా హీరోలకు దీటుగా యాక్షన్ సీక్వెన్స్ చేసే మహిళా పాత్రల్ని సృష్టించడం గౌరవంగా ఉంది. ఈ ప్రయాణంలో భాగం కావడం సంతోషంగా ఉంది".

**ఈ విషయంలో సంతోషంగా ఉంది**

"సినిమా రంగంలో చాలా మంది అందానికే ప్రాధాన్యతనిస్తుంటారు. కానీ నా దృష్టిలో అందమైన ముఖం మాత్రమే కాదు.. స్క్రీన్‌ను సొంతం చేసుకోవడం చాలా ముఖ్యం. అందుకే నేను ఎక్కువగా అలంకార పాత్రల కంటే యాక్షన్ పాత్రలకే ప్రాధాన్యతనిస్తుంటా. కథను నడిపించే మహిళా పాత్రలపైనా నాకు ఆసక్తి ఎక్కువ. యాక్షన్ కామెడీ నేపథ్యంలో రూపొందిన 'హెడ్స్ ఆఫ్ స్టేట్' చిత్రంలో నటించడానికి ఇదే ప్రధాన కారణం. ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ సినిమాల్ని కొత్తగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్న దర్శకనిర్మాతల పట్ల నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ విధంగానే భవిష్యత్తులో మరింత లోతుగా, బలంగా మహిళా పాత్రల్ని రూపొందిస్తారని ఆశిస్తున్నా".

**వారు చూపిన ప్రేమ విలువైనది**

"ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్నా. కానీ ఇండియాను, హిందీ సినిమాలను చాలా మిస్ అవుతున్నాను. అప్పుడప్పుడు నా సొంత ఇంటికి దూరమయ్యాననే భావన కలుగుతుంటుంది. ఈ ఏడాది ఓ భారతీయ చిత్రంలో నటిస్తున్నా. ఆ ప్రాజెక్టు కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. భారతీయ ప్రేక్షకులు నాపై చూపే ప్రేమ ఎంతో విలువైనది. వారి నుంచి నేను ఎంతో ప్రేమ, మద్దతును పొందాను. ఇకపై కూడా అది ఇలాగే కొనసాగుతుందని కోరుకుంటున్నా".

**వీరిద్దరి సాహసాలంటే ఇష్టం**

"ఎన్ని జానర్లలో నటించినా యాక్షన్ సినిమాలు చేయడమంటేనే నాకు ఆసక్తి ఎక్కువ. హాలీవుడ్ హీరో టామ్ క్రూజ్ ( , అక్షయ్ కుమార్ చేసే సాహసోపేతమైన విన్యాసాలంటే చాలా ఇష్టం. వీరిద్దరూ తరచుగా తమ సినిమాల్లో రిస్క్‌తో కూడిన సీక్వెన్స్‌లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. నాకు కూడా భారీ స్థాయిలో స్టంట్‌లు, సాహసాలు చేసే సినిమాల్లో భాగం కావాలనే కోరిక ఉంది".

# దివాలా రూమర్స్.. స్పందించిన రకుల్ భర్త జాకీ భగ్నానీ

: బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ , టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ వార్తలు వచ్చాయి. తాజాగా వాటి గురించి జాకీ మాట్లాడారు. ఈ విషయంలో ఎవరినీ నిందించాలని అనుకోవడం లేదన్నారు.



"ఈ సినిమా కోసం తనఖా పెట్టిన జూహు కార్యాలయాన్ని తిరిగి సొంతం చేసుకున్నాను. వార్తల్లో నిలిచిన భవనం అదే. నేను దివాలా తీయడం వల్ల దాన్ని అమ్మేయాల్సి వచ్చిందని, నావద్ద ఆహారం కొనడానికి కూడా డబ్బు లేదని ఎన్నో వార్తలు ప్రచారమయ్యాయి. నేను పారిపోయానని కూడా ప్రచారం జరిగింది. ఈ రూమర్స్ విషయంలో నేను ఎవరినీ నిందించాలని అనుకోవడం లేదు. అసలు ఇవి ఎక్కడ ప్రారంభమయ్యాయో కూడా నాకు తెలియడం లేదు" అని జాకీ చెప్పారు. 'బడే మియా.. ఛోటే మియా' విషయంలో దర్శకుడు అలీ అబ్బాస్ జాఫర్‌కు అవకాశం ఇచ్చి తప్పు చేశానని అన్నారు.

సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఫిల్మ్‌గా 'బడే మియా.. ఛోటే మియా' సిద్ధమైంది. అలీ అబ్బాస్ జాఫర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా కీలక పాత్రల్లో నటించారు. సుమారు రూ.350 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.102 కోట్లు మాత్రమే వసూలుచేసింది. ఇక ఈ సినిమా కోసం తన ఆస్తులు తనఖా పెట్టినట్లు కూడా జాకీ గతంలో చెప్పిన విషయం తెలిసిందే. తమ బాధ ఎవరికీ పట్టదని వ్యాఖ్యలు చేశారు.

# నిధి అన్వేషణ మళ్లీ మొదలు



కథానాయకుడు నాగచైతన్య .. దర్శకుడు కార్తీక్ దండు కలయికలో ఓ బహుభాషా చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మీనాక్షి చౌదరి కథానాయిక. బాపినీడు సమర్పిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా రెండో షెడ్యూల్‌ను ప్రారంభించుకున్నట్లు చిత్ర బృందం శుక్రవారం ప్రకటించింది . హైదరాబాద్‌లో మొదలైన ఈ షెడ్యూల్ మూడు వేర్వేరు ప్రాంతాల్లో చిత్రీకరణ చేసుకోనుందని తెలిసింది. ఈ షెడ్యూల్‌లో భాగంగా చైతన్యపై కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఇది నిధి అన్వేషణతో ముడిపడి ఉన్న ఆసక్తికర కథతో రూపొందుతున్న సినిమా. చైతూ ఇందులో అర్జున్ అనే ట్రెజర్ హంటర్‌గా సాహసాలు చేయనున్నారు. ఈ చిత్రానికి శ్రీనాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. సంగీతం: అజనీశ్ లోక్‌నాథ్, ఛాయాగ్రహణం: నీల్ డి కున్హా.

# కళ్లు చెదిరేలా 'రామాయణ' బడ్జెట్.. రూ.1500 కోట్లు పైమాటే

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న 'రామాయణ' సినిమాకు సంబంధించి గ్లింప్స్ తాజాగా విడుదలైన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటినుంచి ఇది భారీ స్థాయిలో రానుందని వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ గ్లింప్స్ విడుదలైన తర్వాత ఆ వార్తల జోరు పెరిగింది. ఈ ప్రాజెక్ట్ రూ.835 కోట్లతో రానుందని టాక్ వినిపించింది. తాజాగా బాలీవుడ్ మీడియాలో ఈ సినిమా రెండు భాగాల బడ్జెట్‌ను వివరిస్తూ కొన్ని కథనాలు వచ్చాయి. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.



**రెండో భాగంలో కేవలం యాక్షన్ సన్నివేశాలు మాత్రమే మిగిలి ఉంటుందట. 'మల్హోత్రా టీమ్ ఈ సినిమాను ఎంతో భారీగా ప్లాన్ చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు ముఖ్యంగా నేటితరానికి రామాయణాన్ని అందించాలనే ఆలోచనతో ముందుకుసాగుతోంది.**

ప్రతిష్ఠాత్మకంగా రానున్న సినిమా బడ్జెట్ రూ.1600 కోట్లని.. మొదటి భాగం రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని సమాచారం దీనికోసం మేకర్స్ ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించారట. మొదటి భాగం కోసం ఎక్కువ సెట్స్ వేస్తారని అందుకే పార్ట్2 కంటే దాని బడ్జెట్ ఎక్కువని హిందీ మీడియా తెలిపింది. రెండో భాగంలో కేవలం యాక్షన్ సన్నివేశాలు మాత్రమే మిగిలి ఉంటుందట. 'మల్హోత్రా టీమ్ ఈ సినిమాను ఎంతో భారీగా ప్లాన్ చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు ముఖ్యంగా నేటితరానికి రామాయణాన్ని అందించాలనే ఆలోచనతో ముందుకుసాగుతోంది. తన పెట్టుబడులు మొత్తం తిరిగి పొందగలరని లాభాలను కూడా ఆర్జించగలమని నమ్మకంగా ఉంది. విజువల్ వండర్‌గా ఇది రానుంది' అని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఈ బడ్జెట్ నిజమైతే అత్యంత ఖరీదైన భారతీయ చిత్రంగా 'రామాయణ' చరిత్ర సృష్టిస్తుంది.

రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి పార్ట్ షూటింగ్ పూర్తయింది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ ( సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి.

# ‘మేం టికెట్ కొనిస్తాం.. భారత్‌కు పంపించేయండి’: ప్రసిద్ధ్‌పై నెట్టింట విమర్శలు

ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ ఒక్క వికెట్ తీయలేకపోయాడు. 13 ఓవర్లు వేసిన ప్రసిద్ధ్ 72 పరుగులు ఇచ్చాడు. షార్ట్ పిచ్ బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లకు పరీక్ష పెడదామని భావించిన టీమ్‌ఇండియా వ్యూహం ఫలించలేదు. ఇంగ్లాండ్ బ్యాటర్ జేమీ స్మిత్ ఎదురు దాడికి దిగాడు. అతడు భారీ శతకం చేయడానికి ఓ రకంగా ప్రసిద్ధ్ బౌలింగ్ కారణమని సోషల్ మీడియా వేదికగా కామెంట్లు వస్తున్నాయి. తొలి టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ప్రసిద్ధ్ ఐదు వికెట్లు తీసినా ఆరు రన్‌రేట్‌తో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 220 పరుగులు సమర్పించాడు. దీంతో లెఫ్ట్‌ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం ఇవ్వకుండా ప్రసిద్ధ్‌ను ఆడించడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. అందులో కొన్ని కామెంట్లు ఇవీ..



“ఇలా అంటున్నందుకు క్షమించాలి.. 35 ఏళ్ల భువనేశ్వర్ కుమార్ కూడా చాలా అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. ప్రసిద్ధ్ కంటే ఇంగ్లిష్ పిచ్‌లపై భువీ ఇంకా బాగా వేయగలడేమో”

“అర్ష్‌దీప్ సింగ్ డ్రెస్సింగ్ రూమ్‌లో కూర్చొని ఉన్నాడు. ప్రసిద్ధ్ కృష్ణ మాత్రం వరుసగా టెస్టులు ఆడేస్తున్నాడు. ఓవర్‌లో ఆరు బంతులు బౌండరీలు పోతున్నాయి. ఇలాంటి సెలక్షన్ చూస్తుంటే వింతగా అనిపిస్తోంది”

“సాధారణంగా విరాట్ కోహ్లీని రన్ మెషీన్ అంటారు. ఇక్కడ ఇంగ్లాండ్‌కు ప్రసిద్ధ్ రన్ మెషీన్‌లా మారినట్లుంది. ప్రసిద్ధ్ భారత వెర్షన్ హారిస్ రవూఫ్”

“ప్రసిద్ధ్ కృష్ణను వెంటనే భారత్‌కు పంపించండి. కావాలంటే నేను బిజినెస్ క్లాస్ టికెట్‌ను స్పాన్సర్ చేస్తా. దయచేసి టెస్టుల్లో మళ్లీ నువ్వు ఆడొద్దు”

# తర్వాత మ్యాచ్‌లో ఆడతానో? లేదో?: ఆకాశ్‌దీప్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఇంగ్లాండ్‌పై సిరాజ్ ఆరు వికెట్లు తీస్తే.. ఆకాశ్ దీప్ నాలుగు వికెట్లు తీసి సత్తా చాటాడు. జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో ఆకాశ్‌కు ఈ అవకాశం వచ్చింది. తనకొచ్చిన ఛాన్స్‌ను రెండు చేతులతో అద్భుతంగా ఒడిసిపట్టాడు. ఒకే ఓవర్‌లో ఓపెనర్ బెన్ డకెట్ (0), ఓలీ పోప్ (0)ను ఔట్ చేసి శుభారంభం ఇచ్చాడు. దూకుడుగా ఆడుతోన్న హ్యారీ బ్రూక్ (158)ను పెవిలియన్‌కు చేర్చి భారత్‌కు ఊపిరి పోశాడు. క్రిస్ వోక్స్‌ను త్వరగా ఔట్ చేసి ఇంగ్లాండ్‌ను కట్టడి చేయడంలో సిరాజ్‌కు సహకరించాడు. ఒకవేళ బుమ్రా మూడో టెస్టుకు సిద్ధమైతే మాత్రం ఆకాశ్‌ను పక్కనపెట్టే అవకాశం చాలా తక్కువే. ప్రసిద్ధ్ కృష్ణ ఇబ్బంది పడుతుండటంతో అతడిని తప్పిస్తారనేది క్రికెట్ వర్గాల మాట. కానీ, ఆకాశ్‌దీప్ మాత్రం తర్వాత మ్యాచ్‌లో తనకు స్థానం ఉన్నా, లేకపోయినా.. ఇప్పుడు వచ్చిన ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని భావించినట్లు వెల్లడించాడు.



“రెండో టెస్టులో ఇంకా రెండు రోజుల ఆట మాత్రమే ఉంది. మాకు ఇందులో విజయం సాధించడం చాలా ముఖ్యం. అంతేకానీ, మూడో టెస్టు గురించి నేను ఆలోచించడం లేదు. అసలు ఆడతానో? లేదో? కూడా తెలియదు. ఈ రెండు రోజుల్లో పూర్తిస్థాయి ఎనర్జీని కేటాయించి జట్టు గెలవడంలో పాత్ర పోషించాలి. ఆ తర్వాతే మూడో టెస్టు గురించి ఆలోచిస్తా. అప్పుడు నన్ను ఆడించడంపై మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకుంటుంది. ఒక్కరోజు ముందే ఆ విషయం తెలుస్తుంది. మైదానంలో దిగాక మ్యాచ్ గురించే ఎక్కువగా మాట్లాడుకుంటాం. సిరాజ్‌తో కలిసి బౌలింగ్ చేయడం బాగుంది. వికెట్లు వచ్చినా, రాకపోయినా ఎక్కువగా పరుగులు ఇవ్వకూడదని ముందే అనుకున్నాం. అదే మా ప్రణాళిక’’ అని ఆకాశ్ దీప్ వ్యాఖ్యానించాడు.



# స్టోక్స్ మాటలను మరోసారి బూమరాంగ్ చేస్తే.. మనదే విజయం

**అదే ఆ జట్టు విజయానికి ప్రధాన కారణం. ఇప్పుడు రెండో టెస్టులో ఇంగ్లాండ్ ముందు కనీసం 450o పరుగులను టార్గెట్‌గా ఉంచాల్సిందే. అప్పుడే ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి తీసుకొచ్చే ఆస్కారం ఉంటుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో నాలుగో ఇన్నింగ్స్ ఆడటం చాలా కష్టమే.**

“ఓ వైపు వికెట్లు పడుతున్నా.. భారీ లక్ష్యం ఎదురుగా ఉన్నా సరే మా ‘బజ్‌బాల్’ ఆటతీరు మాత్రం మారదు. టాప్ ఆర్డర్ నుంచి చివరి వరుస ఆటగాడి వరకూ దూకుడే పాటిస్తాం” ఇవీ భారత్‌తో టెస్టు సిరీస్ సందర్భంగా ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ చేసిన వ్యాఖ్యలు.

ఈ మాటల వెనక తమ జట్టు ఆడే విధానం మాత్రమే కాకుండా.. బ్యాటింగ్ ఆర్డర్‌పై బెన్ స్టోక్స్‌కు ఉన్న నమ్మకం కనిపిస్తోంది. అందుకు తగినట్టుగానే మొదటి టెస్టులో ఇంగ్లిష్ విజయం సాధించింది. ఇప్పుడు రెండో టెస్టుకు వచ్చేసరికి పెద్ద ఎదురుదెబ్బే తగిలింది. ఈ మ్యాచ్‌లో మాత్రం భారత బౌలర్ల విజృంభణతో ఆతిథ్య జట్టు టాప్ ఆర్డర్‌తోపాటు లోయర్ ఆర్డర్ కుదేలైంది. మిడిల్‌లో హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్ భారీ శతకాలు చేశారు కాబట్టే తొలి ఇన్నింగ్స్‌లో కుప్పకూలకుండా బతికిపోయింది. సిరాజ్, ఆకాశ్‌దీప్ దెబ్బకు ఒక దశలో 84 పరుగులకే సగం వికెట్లను కోల్పోయింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (0) డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. లోయర్ ఆర్డర్ ఏమైనా ప్రభావం చూపిందా? అంటే అదీ లేదు. చివరి ఐదు వికెట్లను కేవలం 20 పరుగుల వ్యవధిలో కోల్పోయింది. మొత్తం పది వికెట్లనూ ఆ ఇద్దరు భారత పేసర్లే తీశారు. బ్రూక్ - స్మిత్ ఆడే సమయంలో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడంతో భారత బౌలర్లు శ్రమించినా వికెట్లు దక్కలేదు. ఒక్కసారి కొత్త బంతిని అందుకొన్నాక విజృంభించి ఇంగ్లాండ్ భరతం పట్టారు.

అప్పుడు మనోళ్లు.. ఇప్పుడు వాళ్లు

లీడ్స్ వేదికగా జరిగిన మొదటి టెస్టులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 429/3 స్కోరుతో ఉన్న టీమ్ 471 పరుగులకే కుప్పకూలింది. అంటే 42 పరుగుల వ్యవధిలోనే ఆఖరి ఏడు వికెట్లను నష్టపోయింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లోనూ 31 పరుగులకే చివరి ఆరు వికెట్లను చేజార్చుకొని ఓటమిని కొనితెచ్చుకుంది. తమ లోయర్ ఆర్డర్ బలంగా ఉందని గొప్పలు చెప్పుకొనే ఇంగ్లాండ్‌కు తొలి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు చుక్కలు చూపించారు. కేవలం 21 పరుగుల వ్యవధిలోనే చివరి ఐదు వికెట్లు తీసి దెబ్బకొట్టారు. అందులో క్రీజ్‌లో పాతుకుపోయి భారీ సెంచరీ చేసిన హ్యారీ బ్రూక్ వికెట్ కూడా ఉంది. ఇప్పుడు రెండో ఇన్నింగ్స్‌లోనూ ఇంగ్లాండ్ ఎదుట భారత్ భారీ లక్ష్యం ఉంచేందుకు ప్రయత్నిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా లోయర్ ఆర్డర్ తమవంతు కంట్రిబ్యూట్ చేసింది. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ విలువైన ఇన్నింగ్స్‌లు ఆడారు. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఇదే ఆటతీరు ప్రదర్శిస్తే తిరుగుండదు. అప్పుడు భారమంతా బౌలర్ల పైనే ఉంటుంది. మరోసారి చెలరేగితే ఐదు టెస్టుల సిరీస్‌లో 1-1లోకి రావొచ్చు. ఇంతవరకూ ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌ను విజయం వరించలేదు. ఇప్పుడు ఆ ఘనతనూ ఖాతాలో వేసుకొనే ఛాన్స్ ఉంది.

మరోసారి చుక్కలు చూపిస్తేనే..

తొలి టెస్టులో భారత్ నిర్దేశించిన 370o పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ ఓపెనర్లు తొలి వికెట్‌కు 188 పరుగులు జోడించారు. అదే ఆ జట్టు విజయానికి ప్రధాన కారణం. ఇప్పుడు రెండో టెస్టులో ఇంగ్లాండ్ ముందు కనీసం 450o పరుగులను టార్గెట్‌గా ఉంచాల్సిందే. అప్పుడే ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి తీసుకొచ్చే ఆస్కారం ఉంటుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో నాలుగో ఇన్నింగ్స్ ఆడటం చాలా కష్టమే. స్పిన్‌కు అనుకూలంగా ఉంటుందనే వాదనా ఉంది. ఇది భారత జట్టుకు కలిసొచ్చే అవకాశమే. జట్టులో ఇద్దరు స్పిన్నర్లు ఉన్న సంగతి తెలిసిందే. మ్యాచ్ చివరివరకూ పట్టు వదలకుండా.. తమ జట్టుపై ‘బెన్ స్టోక్స్’ పెట్టుకున్న భరోసాను తిప్పి కొట్టే ఛాన్స్ టీమ్‌ఇండియా ముగింట ఉంది. ఇప్పటికే తొలి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు చేసి చూపించారు.

# సినిమాల్లోకి మిస్టర్ ఐపీఎల్..

టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సురైశ్ రైనాసినిమాల్లో ఎంట్రీ ఇస్తున్నాడు. క్రికెట్ నేపథ్యంలో రానున్న తమిళ చిత్రంతో అరంగేట్రం చేయనున్నాడు. దీనికి లోగాన్ దర్శకత్వం వహిస్తుండగా.. డ్రీమ్ నైట్ స్టోరీస నిర్మాణసంస్థ కింద శ్రవణకుమార్ నిర్మిస్తున్నారు. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో రైనా ఎంట్రీ గురించి డీకేఎస్ అధికారికంగా ప్రకటించింది.



క్రికెట్ అభిమానులు మిస్టర్ ఐపీఎల్, చిన్నతలాగా పిల్చుకునే రైనా.. చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించిన సంగతి తెలిసిందే. దాంతో అతడికి తమిళనాడుతో ప్రత్యేక అనుబంధం ఉంది. నిన్న రాత్రి జరిగిన కార్యక్రమంలో క్రికెటర్ శివమ్ దూబె.. నిర్మాణసంస్థ, లోగోను ఆవిష్కరించారు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న రైనా.. ఈ ఈవెంట్‌లో వర్చువల్‌గా పాల్గొన్నాడు.

ఇప్పటికే పలువురు క్రికెటర్లు సినిమా రంగంలో తమ ప్రతిభ చాటుకున్న సంగతి తెలిసిందే. 2022లో విక్రమ్ హీరోగా వచ్చిన చిత్రం కోబ్రాలో ఇర్ఫాన్ పఠాన్.. ఇంటర్ పోల్ అధికారి పాత్రలో కనిపించాడు. ఫ్రెండ్‌షిప్ చిత్రంలో కన్నడ నటుడు అర్జున్‌తో కలిసి హర్భజన్ సింగ్ అలరించిన సంగతి తెలిసిందే. స్టార్ క్రికెటర్ శిఖర్ ధావన్ ఇప్పటికే బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రముఖ కథానాయికలు సోనాక్షి సిన్హా, హ్యూమా ఖురేషీ ప్రధాన పాత్రల్లో నటించిన ‘డబుల్ ఎక్స్‌ఎల్ )లో ధావన్ అతిథి పాత్రలో దర్శనమిచ్చాడు. శ్రీశాంత్ కూడా సినిమాల్లో కనిపించాడు. టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ ధోనీ తన నిర్మాణ సంస్థ కింద ‘లెట్స్ గెట్ మ్యారీడ్’ (%ా+వీ%) మూవీని రూపొందించిన సంగతి తెలిసిందే.

# సినిమాల్లోకి మిస్టర్ ఐపీఎల్..

టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సురైశ్ రైనా సినిమాల్లో ఎంట్రీ ఇస్తున్నాడు. క్రికెట్ నేపథ్యంలో రానున్న తమిళ చిత్రంతో అరంగేట్రం చేయనున్నాడు. దీనికి లోగాన్ దర్శకత్వం వహిస్తుండగా.. డ్రీమ్ నైట్ స్టోరీస్ నిర్మాణసంస్థ కింద శ్రవణకుమార్ నిర్మిస్తున్నారు. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో రైనా ఎంట్రీ గురించి డీకేఎస్ అధికారికంగా ప్రకటించింది.



**ఇప్పటికే పలువురు క్రికెటర్లు సినిమా రంగంలో తమ ప్రతిభ చాటుకున్న సంగతి తెలిసిందే. 2022లో విక్రమ్ హీరోగా వచ్చిన చిత్రం కోబ్రాలో ఇర్ఫాన్ పఠాన్.. ఇంటర్ పోల్ అధికారి పాత్రలో కనిపించాడు.**

క్రికెట్ అభిమానులు మిస్టర్ ఐపీఎల్, చిన్నతలాగా పిల్చుకునే రైనా.. చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించిన సంగతి తెలిసిందే. దాంతో అతడికి తమిళనాడుతో ప్రత్యేక అనుబంధం ఉంది. నిన్న రాత్రి జరిగిన కార్యక్రమంలో క్రికెటర్ శివమ్ దూబె.. నిర్మాణసంస్థ, లోగోను ఆవిష్కరించారు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న రైనా.. ఈ ఈవెంట్‌లో వర్చువల్‌గా పాల్గొన్నాడు.

ఇప్పటికే పలువురు క్రికెటర్లు సినిమా రంగంలో తమ ప్రతిభ చాటుకున్న సంగతి తెలిసిందే. 2022లో విక్రమ్ హీరోగా వచ్చిన చిత్రం కోబ్రాలో ఇర్ఫాన్ పఠాన్.. ఇంటర్ పోల్ అధికారి పాత్రలో కనిపించాడు. ఫ్రెండ్‌షిప్ చిత్రంలో కన్నడ నటుడు అర్జున్‌తో కలిసి హర్భజన్ సింగ్ అలరించిన సంగతి తెలిసిందే. స్టార్ క్రికెటర్ శిఖర్ ధావన్ ( ఇప్పటికే బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రముఖ కథానాయికలు సోనాక్షి సిన్హా, హ్యూమా ఖురేషీ ప్రధాన పాత్రల్లో నటించిన ‘డబుల్ ఎక్స్‌ఎల్ లో ధావన్ అతిథి పాత్రలో దర్శనమిచ్చాడు. శ్రీశాంత్ కూడా సినిమాల్లో కనిపించాడు. టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ ధోనీ (తన నిర్మాణ సంస్థ (కింద ‘లెట్స్ గెట్ మ్యారీడ్’ () మూవీని రూపొందించిన సంగతి తెలిసిందే.

# ఐఆర్‌సీటీసీ టూర్ ప్యాకేజీ: అయోధ్య టు రామేశ్వరం.. 17 రోజులు 30 పుణ్యక్షేత్రాలు

దిల్లీ: దేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాల సందర్శన కోసం ఐఆర్‌సీటీసీ ప్రత్యేకంగా టూర్ ప్యాకేజీలను (%×=జుజ ౹శీబతీ ౹ాఖఎెఖస్త్రవ%) అందిస్తోంది. శ్రీ రామజన్మభూమి



అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ నాటినుంచి 'శ్రీ రామాయణ యాత్ర' పేరుతో యాత్రికుల కోసం టూర్ ప్యాకేజీని తెచ్చింది. తాజాగా ఈ యాత్ర 5వ ఎడిషన్‌లో భాగంగా 17 రోజుల పాటు శ్రీరాముడికి సంబంధించిన 30 పవిత్ర పుణ్యక్షేత్రాల సందర్శనకు అవకాశం కల్పిస్తోంది.

ఈ 'శ్రీ రామాయణ యాత్ర (%ూప్త్రతీఅ =ఖఝఖఅఖ్ఘేతీఖ%)' జులై 25 నుంచి ప్రారంభం కానుంది. 16 రాత్రులు, 17 రోజుల టూర్ అయోధ్య నుంచి మొదలై సీతామర్హి, వారణాసి, ప్రయాగ్‌రాజ్, నాసిక్ మీదుగా రామేశ్వరం సందర్శనతో ముగుస్తుంది. మొత్తం 150 మంది ప్రయాణికులకు భారత్ గౌరవ్ డీలక్స్ ఏసీ టూరిస్ట్ ట్రైన్‌లో యాత్రకు అవకాశం కల్పిస్తున్నారు. ఒక్కో ప్రయాణికుడికి యాత్ర ప్రారంభ ధర రూ.1,15,180గా ఉంది. ప్రస్తుతం టికెట్లు అందుబాటులో ఉన్నాయి.

టూర్ వివరాలు ఇలా..

జులై 25న దిల్లీలోని సఫ్దార్‌గంజ్ రైల్వేస్టేషన్ నుంచి ఈ ప్రయాణం మొదలవుతుంది. అక్కడినుంచి నేరుగా యూపీలోని అయోధ్య రైల్వేస్టేషన్‌కు చేరుకుంటారు.

మరుసటి రోజు అయోధ్య దర్శనం పూర్తయిన తర్వాత హనుమాన్ గర్హి, స్థానికంగా ఉన్న ఇతర ఆలయాలను సందర్శించుకోవచ్చు. తిరిగి హోటల్‌కు వచ్చి ఆ రాత్రి అక్కడే బస చేయాలి.

మూడో రోజు అయోధ్య నుంచి నందిగ్రామ్ చేరుకుంటారు. అక్కడ దర్శనం పూర్తయిన తర్వాత సీతాదేవి జన్మస్థలమైన బిహార్‌లోని సీతామర్హి, నేపాల్‌లోని జనక్‌పుర్‌ను సందర్శిస్తారు.

ఆ తర్వాత వారణాసి చేరుకొని కాశీ విశ్వనాథ ఆలయం, తులసీ మందిర్, హనుమాన్ మందిర్ సందర్శనతో పాటు గంగాహారతిని తిలకిస్తారు. అక్కడినుంచి రెండు రోజుల పాటు ప్రయాగ్‌రాజ్ తదితర ప్రాంతాల సందర్శన ఉంటుంది.

చిత్రకూట్ నుంచి నేరుగా మహారాష్ట్రలోని నాసిక్ చేరుకొని త్రయంబకేశ్వర ఆలయం, పంచవటిని దర్శించుకుంటారు. అక్కడినుంచి కర్ణాటకలోని హంపీ వెళ్లి అంజనాద్రి హిల్స్, విరూపాక్ష, విఠల ఆలయాన్ని దర్శించుకుంటారు.

చివరగా రామేశ్వరం చేరుకొని రామనాథస్వామి ఆలయం, ధనుష్కోడిని సందర్శిస్తారు. అలా యాత్ర పూర్తి చేసుకొని 17వ రోజున అంటే ఆగస్టు 10న దిల్లీకి చేరుకుంటారు.

దిల్లీలోని సఫ్దార్‌గంజ్, గాజియాబాద్, అలీగఢ్, తుండ్లా జంక్షన్, ఇటావా కాన్పుర్, లఖ్‌నవూ స్టేషన్లలో రైలు ఎక్కొచ్చు.

యాత్రలో ఉండేవి..

భారత్ గౌరవ్ డీలక్స్ ఏసీ టూరిస్ట్ రైలులోని ఏసీ 1 కోప్ అండ్ క్యాబిన్, 2 ఏసీ, 3 ఏసీ క్లాసుల్లో ప్రయాణించొచ్చు.

ప్రయాణంలో భాగంగా 8 రాత్రులు రైల్లో.. మరో 8 రాత్రులు సంబంధిత ప్రాంతాల హోటళ్లలో బస కల్పిస్తారు.

ప్రయాణ సమయంలో రైల్లోని రెస్టారంట్లలోనే అల్పాహారం, భోజనం అందిస్తారు. హోటల్‌లో 3 స్టార్ కేటగిరీ వసతి ఉంటుంది.

ఏసీ బస్సుల్లో సైట్ సీయింగ్‌తో పాటు ప్రయాణికులకు ట్రావెల్ ఇన్సూరెన్స్ అందించనున్నారు.

ప్యాకేజీలో ఉండనివి..

ఆలయాల్లో ప్రత్యేక దర్శనాలకు సంబంధించిన టికెట్ రుసుములు

టూర్ గైడ్లు, డ్రైవర్లు సహా ఇతరులకు ఇచ్చే టిప్స్

ఇతర వ్యక్తిగత ఖర్చులు, రూమ్ సర్వీసులు

ప్యాకేజీ ఛార్జీలు (ఒక్కొక్కరికీ)..

ఏసీ 3 టైర్ : రూ.1,15,180 (హోటల్ గదుల్లో ట్రిపుల్ షేర్), రూ.1,17,975 (డబుల్ షేర్), రూ.1,37,545 (సింగిల్ షేర్)

ఏసీ 2 టైర్ : రూ.1,37,325 (ట్రిపుల్ షేర్), రూ.1,40,120 (డబుల్ షేర్), రూ.1,59,690 (సింగిల్ షేర్)

ఏసీ 1 టైర్ (క్యాబిన్) : రూ.1,63,585 (ట్రిపుల్ షేర్), రూ.1,66,380 (డబుల్ షేర్), రూ.1,85.950 (సింగిల్ షేర్)

ఏసీ 1 టైర్ (కూప్) : రూ.1,79,515 (కేవలం డబుల్ షేర్ మాత్రమే)

5-11 ఏళ్ల పిల్లలకు టికెట్ ప్రారంభ ధర రూ.1,07,615

# స్టాక్ మార్కెట్లను కొల్లగొట్టిన అమెరికా సంస్థ ?

దిల్లీ మన స్టాక్‌మార్కెట్లో చట్టవ్యతిరేక విధానాల ద్వారా, అక్రమంగా రూ.వేల కోట్లు ఆర్జించిన అమెరికాకు చెందిన జేన్ స్ట్రీట్ గ్రూపు అనే సంస్థపై మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిషేధం విధించింది. స్టాక్‌మార్కెట్లో ఇండెక్స్ (ఆయా రంగాల సూచీ) ధరలను ప్రభావితం చేసి, మదుపరుల సొమ్మును కొల్లగొట్టటం ఈ సంస్థ చేసిన నేరం.

జేన్ స్ట్రీట్ దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు సెబీ నిర్ధారించింది. అదే సమయంలో స్టాక్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, నగదు విభాగంలో రూ.288 కోట్లు పోగొట్టుకుంది. ఈ నష్టాలను మినహాయిస్తే, నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించారు. అందులో రూ.4,843 కోట్ల సొమ్మును జరిమానాగా చెల్లించాలని సెబీ ఆదేశించింది.

దేశీయ స్టాక్‌మార్కెట్ల చరిత్రలో సెబీ ఇంత పెద్దమొత్తాన్ని పెనాల్టీ రూపంలో రాబట్టాలని నిర్ణయించటం ఇదే ప్రథమం. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జేన్ స్ట్రీట్ గ్రూపు సంస్థలైన జేఎస్ఐ ఇన్వెస్ట్‌మెంట్స్, జేఎస్ఐ2 ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ సింగపూర్ పీటీఈ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ ఏషియా ట్రేడింగ్ సంస్థలు తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ మనదేశంలోని స్టాక్‌మార్కెట్లలో కార్యకలాపాలు నిర్వహించరాదనీ సెబీ స్పష్టం చేసింది.

ఎక్కడిదీ సంస్థ?

ప్రొప్రైటరీ ట్రేడింగ్ సేవల సంస్థ అయిన జేన్ స్ట్రీట్ గ్రూపు 2000 సంవత్సరంలో ఏర్పాటైంది. అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లో ఈ సంస్థ కార్యాలయాల్లో 2,600 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. మనదేశంలో ముంబయి నుంచి కార్యకలాపాలు సాగిస్తోంది. స్టాక్‌మార్కెట్లో నగదు విభాగంతో పాటు ఫ్యూచర్స్- ఆప్షన్ల ట్రేడింగ్ కార్యకలాపాల ద్వారా.. సూచీల ధరలను కృత్రిమంగా హెచ్చుతగ్గులకు లోను చేయడం ద్వారా, అనూహ్య లాభాలు ఆర్జించే విధానాలను ఈ సంస్థ అమలు చేసింది. ప్రధానంగా లిక్విడిటీ అధికంగా ఉండే బ్యాంక్ నిఫ్టీ, నిఫ్టీ ఇండెక్స్ ఆప్షన్లపై అత్యధికంగా ట్రేడింగ్ కార్యకలాపాలు సాగించింది. ఈ సంస్థ 2023 జనవరి నుంచి 2025 మే నెల మధ్యకాలంలో నగదు, ఫ్యూచర్స్ విభాగాల్లో భారీ లావాదేవీలు సాగించినట్లు, తత్ఫలితంగా ఇండెక్స్ హెచ్చుతగ్గులను ప్రభావితం చేసినట్లు సెబీ గుర్తించి, దర్యాప్తు చేపట్టింది. ఈ దర్యాప్తులో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రధానంగా ఈ సంస్థ అనుసరించిన రెండు వ్యూహాలను పసిగట్టారు.

అక్రమ లావాదేవీలు ఇలా

ఉదయాన్నే స్టాక్‌ఎక్స్ఛేంజీల్లో ట్రేడింగ్ ప్రారంభం కాగానే జేన్ స్ట్రీట్ గ్రూపు తన సంస్థల ద్వారా బ్యాంక్ నిఫ్టీలో భాగంగా ఉన్న షేర్లను నగదు, ఫ్యూచర్ల విభాగంలో భారీగా కొనుగోలు చేస్తుంది. దీనివల్ల ఆ షేర్ల ధరలు పెరిగి, ఆమేరకు బ్యాంక్ నిఫ్టీ ధర పెరుగుతుంది.

మధ్యాహ్నం తర్వాత వాటిని ఒకేసారి విక్రయిస్తుంది. దీనివల్ల ధరలు పడిపోతాయి.

ఈ విషయం ముందే తెలుసు కాబట్టి, ఆమేరకు ఇండెక్స్ ఆప్షన్లలో పొజిషన్లు తీసుకుని, క్యారీ చేస్తూ ఉంటుంది.

ఆ పొజిషన్లు విక్రయించి భారీగా లాభాలు ఆర్జిస్తుంది. ఇదొక వ్యూహం.

మరొక వ్యూహాన్ని కూడా ...

ఫ్యూచర్స్, ఆప్షన్స్ ఎక్స్‌పైరీ రోజు ట్రేడింగ్ ముగియడానికి చివరి 2-3 గంటల్లో బ్యాంక్ నిఫ్టీ, నిఫ్టీ షేర్లు, ఫ్యూచర్స్‌ను శరవేగంగా భారీగా కొనడం, అమ్మడం చేస్తుంది. దీనివల్ల బ్యాంక్ నిఫ్టీ, నిఫ్టీ ధరలు బాగా హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ఆ ధరలకు అనుగుణంగా ఆప్షన్లు కొనడం, అమ్మడం చేసి లాభపడుతుంది. ఈ క్రమంలో నగదు విభాగం, ఫ్యూచర్స్‌లో కొంత సొమ్ము కోల్పోవాల్సి వస్తుంది. దానికి ఎన్నోరెట్లు అధికంగా ఆప్షన్స్‌లో లాభాలు ఆర్జించే అవకాశం సంస్థకు కలుగుతుంది.

ఎఫ్‌పీఐ నిబంధనలు పాటించలేదు

మనదేశంలో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరి (ఎఫ్‌పీఐ) తరగతి కిందకు వచ్చే ఈ సంస్థ.. నగదు, ఫ్యూచర్స్, ఆప్షన్స్ విభాగాల్లో ట్రేడింగ్ చేసే క్రమంలో ఎఫ్‌పీఐ నిబంధనలను ఉల్లంఘించినట్లు సెబీ గుర్తించింది. దాదాపు 21 సందర్భాల్లో లావాదేవీలు సాగించి, భారీ మొత్తాలు ఆర్జించినట్లు నిర్ధారించింది. సెబీ దర్యాప్తును కొనసాగిస్తోంది. ఈ లోపు ఆ గ్రూపు సంస్థల బ్యాంకు ఖాతాల నుంచి, తన ముందస్తు అనుమతి లేకుండా చెల్లింపులు చేయరాదని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు 18 రోజుల బ్యాంక్ నిఫ్టీ, 3 రోజుల నిఫ్టీ ఎక్స్‌పైరీల్లో అవకతవకలను మాత్రమే దర్యాప్తు చేసిన సెబీ.. ఇతర ఎక్స్‌పైరీ రోజులు, ఇతర సూచీలపై కూడా దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది.

బ్రోకరేజీ కంపెనీల షేర్లు డీలా: జేన్ స్ట్రీట్ పరిణామాల నేపథ్యంలో విదేశీ ట్రేడింగ్ కార్యకలాపాలతో సంబంధమున్న నువామా వెల్త్, ఏంజెల్ వన్ లాంటి స్టాక్ బ్రోకింగ్ కంపెనీలు, ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీ బీఎస్ఈ, సీడీఎస్ఎల్ షేర్లపై ఆ ప్రభావం కనిపించింది. నువామా వెల్త్ 11.26%, ఏంజెల్ వన్ 5.94%, బీఎస్ఈ 6.42%, సీడీఎస్ఎల్ 2.29% నష్టపోయాయి.

# అమెరికాపై భారత్ ప్రతీకార సుంకాలు



దిల్లీ: ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనల కింద అమెరికాపై ప్రతీకార సుంకాలను భారత్ ప్రతిపాదించింది. భద్రతా చర్యల పేరిట వాహన ఉత్పత్తులపై అమెరికా విధించిన టారిఫ్‌లు డబ్ల్యూటీఓ నిబంధనల ఉల్లంఘన కిందకే వస్తాయని మనదేశం పేర్కొంది. అందువల్ల అమెరికాకు మినహాయింపులు, ఇతరత్రా చర్యలను రద్దు చేయాలని కోరుతూ డబ్ల్యూటీఓకు చెందిన కౌన్సిల్ ఫర్ ట్రేడ్ ఇన్ గూడ్స్‌ను భారత్ కోరింది.

ఇదీ జరిగింది: భారత్ నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే ప్రయాణికుల వాహనాలు, తేలిక పాటి ట్రక్కులు, వాహన విడిభాగాలపై సుంకాన్ని 25% పెంచుతున్నట్లు అమెరికా ఈ ఏడాది మార్చి 26న ప్రకటించింది. మే 2 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అపరిమిత గడువుకు వర్తించేలా తీసుకున్న ఈ అంశాన్ని డబ్ల్యూటీఓకు అమెరికా నివేదించలేదు.

గాట్-1994నూ పాటించట్లేదు: జనరల్ అగ్రిమెంట్ ఆన్ ట్రేడ్ అండ్ టారిఫ్ (గాట్) 1994, సేఫ్‌గార్డ్స్ అగ్రిమెంట్ కింద అమెరికా చర్యలు సరైనవి కావని భారత్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో భారత విజ్ఞప్తి మేరకు 'మినహాయింపులను ఇతర ప్రోత్సాహకాలను రద్దు చేసేందుకు భారత్‌కు హక్కు ఉందంటూ' డబ్ల్యూటీఓ నోటిఫికేషన్ వెలువరచింది. దీంతో అమెరికా నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే వస్తువులపై అంతే సుంకాన్ని విధించాలని భారత్ ప్రతిపాదించిందనీ తెలిపింది. మరోవైపు, ఉక్కు, అల్యూమినియంపై అమెరికా టారిఫ్‌లకు స్పందనగా ప్రతీకార సుంకాలను విధించే హక్కు తమకుందని డబ్ల్యూటీఓకు భారత్ సమాచారం అందించింది.

అమెరికా సుంకాలు ఇలా

ఏటా భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే 2,895 మిలియన్ డాలర్ల ఉత్పత్తులపై అదనపు సుంకం పడుతోంది. ఇందువల్ల వసూలు చేయబోయే మొత్తం 723.75 మి. డాలర్లు కావచ్చు.

ప్రపంచవ్యాప్తంగా అమెరికా గతేడాది 89 బి. డాలర్ల విలువైన వాహన విడిభాగాలను దిగుమతి చేసుకుంది. ఇందులో మెక్సికో(36 బి.డా.), చైనా(10.1 బి.డా.)లతో పోలిస్తే భారత వాటా(2.2 బి.డా.) చాలా తక్కువ.

9లోగా వాణిజ్య ఒప్పందం

దిల్లీ: అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. వాణిజ్య చర్చల నిమిత్తం అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. వ్యవసాయ ఉత్పత్తులు, వాహన రంగాలతో పాటు మరికొన్ని అంశాలపై ఇరుదేశాల మధ్య చర్చలు కొనసాగనున్నాయని ఒక అధికారి పేర్కొన్నారు. తమ వ్యవసాయ దిగుబడులపై సుంకాల తగ్గింపులను అమెరికా కోరుతోంది. అందుకు ఆమోదిస్తే, మనదేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. డెయిరీ రంగాన్ని సైతం ఏ వాణిజ్య భాగస్వామికీ మనదేశం అందుబాటులో ఉంచలేదు.

# దేవయానీ ఇంటర్నేషనల్, సఫైర్ ఫుడ్స్ విలీనం

దిల్లీ: అమెరికా దిగ్గజ ఫాస్ట్ ఫుడ్ సంస్థ యమ్ బ్రాండ్ ఇంక్‌కు మన దేశంలో ఉన్న రెండు అతిపెద్ద ఫ్రాంఛైజీ భాగస్వాములు దేవయానీ ఇంటర్నేషనల్, సఫైర్ ఫుడ్స్ ఇండియా విలీనానికి చర్చలు జరుగుతున్నాయి. కేఎఫ్‌సీ, పిజ్జా హట్, టాకో బెల్ వంటి బ్రాండ్లు యమ్ బ్రాండ్ చేతిలో ఉన్నాయి. మందకొడిగా ఉన్న వృద్ధిని ఎదుర్కొనేందుకు భారత్‌లో కార్యకలాపాలను ఏకీకరణ చేయాలన్నది యమ్ బ్రాండ్ ప్రతిపాదనగా ఆంగ్ల వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

ప్రతిపాదిత విలీనం ఇలా

సఫైర్ వాటాదార్లు తమ ప్రతి 3 షేర్లకు ఒక దేవయానీ షేరును పొందుతారు. సఫైర్‌కు చెందిన కేఎఫ్‌సీ, పిజ్జా హట్ ఫ్రాంఛైజీ హక్కులను దేవయానీ కొనుగోలు చేస్తుంది. తద్వారా యమ్ భారత కార్యకలాపాలు ఈ సంస్థ కిందకు వస్తాయి.




భారత కుబేరుడు రవి జయ్‌పురియాకు చెందిన ఆర్‌జే గ్రూప్‌లో భాగమైన దేవయానీ ఇంటర్నేషనల్, ప్రస్తుతం భారత్, నేపాల్, నైజీరియా, థాయ్‌లాండ్‌ల్లో 2,030 విక్రయశాలలను నిర్వహిస్తోంది. సునీల్ చందరమణి నేతృత్వంలోని సఫైర్ ఫుడ్స్ ఇండియాకు భారత్, శ్రీలంకల్లో 963 రెస్టారెంట్లు ఉన్నాయి. సఫైర్ మార్కెట్ విలువ రూ.10,313 కోట్లు కాగా.. దేవయానీ మార్కెట్ విలువ రూ.19,935 కోట్లుగా ఉంది. అంటే ఈ రెండు సంస్థల మార్కెట్ విలువ కలిపి రూ.30,000 కోట్ల పైనే.

# ఫిన్‌టెక్‌లోకి రూ.7,600 కోట్లు

దిల్లీ: ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లో భారత ఫిన్‌టెక్ రంగం 889 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.7,600 కోట్లు) సమీకరించిందని మార్కెట్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ ట్రాక్షన్ నివేదిక వెల్లడించింది. 2024 ద్వితీయార్ధంలో సమీకరించిన 1.2 బిలియన్ డాలర్ల (సుమారు 10,300 కోట్ల)తో పోలిస్తే ఇది 26% తక్కువ. 2024 ప్రథమార్ధంలో వచ్చిన 936 మి.డాలర్ల (రూ.8,000 కోట్ల)తో చూస్తే 5% తక్కువని వెల్లడించింది. ఫిన్‌టెక్ సంస్థల్లోకి నిధుల సమీకరణలో.. ప్రపంచంలో భారత్ మూడో స్థానంలో నిలిచింది. మొదటి రెండు స్థానాల్లో అమెరికా, బ్రిటన్ ఉన్నాయి. 'నిధుల సమీకరణలో భారత ఫిన్‌టెక్ రంగం కొద్దిగా నెమ్మదించింది. ప్రారంభ స్థాయి పెట్టుబడులు స్థిరంగా ఉండటం, కొనుగోలు కార్యకలాపాల్లో వృద్ధితో పెట్టుబడిదార్ల ఆసక్తి బలంగా ఉందని స్పష్టమవుతోంది. ముఖ్యంగా వినూత్నత ఆధారిత మోడళ్లపై ఆశావహంగా ఉన్నారు' అని ట్రాక్షన్ సహవ్యవస్థాపకులు నేహ సింగ్ వెల్లడించారు. ఫిన్‌టెక్ రంగంలో బెంగళూరు ఆధిపత్యం కొనసాగుతోందని, తద్వారా అంతర్జాతీయ ఫిన్‌టెక్‌లో భారత్ స్థానం బలంగా ఉందని తెలిపారు.

ఫిన్‌టెక్ రంగ కంపెనీల్లో సీడ్ స్టేజ్, లేట్ స్టేజ్ పెట్టుబడులతో పోలిస్తే ప్రారంభ స్థాయి పెట్టుబడులు మెరుగ్గా ఉన్నాయి. సీడ్ స్టేజ్ స్టార్టప్‌లు 91.2 మి.డాలర్లు సమీకరించాయి. 2024 ద్వితీయార్ధం (126 మి.డాలర్ల)తో చూస్తే ఇవి 27% తక్కువ. 2024 ప్రథమార్ధంలో వచ్చిన 137 మి.డాలర్లతో పోలిస్తే 33% క్షీణించాయి.

ప్రారంభ స్థాయి సంస్థలు మాత్రం 361 మి.డాలర్లు సమీకరించాయి. 2024 ద్వితీయార్ధంలో వచ్చిన 329 మి.డాలర్లతో చూస్తే 10% వృద్ధి నమోదైంది. 2024 ప్రథమార్ధంలో సమీకరించిన 9 శాతంతో పోలిస్తే 9% పెరిగాయి.

లేట్ స్టేజ్ సమీకరణ మాత్రం 437 మి.డాలర్లకు తగ్గాయి. 2024 ద్వితీయార్ధం (745 మి.డాలర్ల)తో పోలిస్తే 41%, 2024 ప్రథమార్ధం (467 మి.డాలర్ల)తో చూస్తే 6% చొప్పున క్షీణత కనిపించింది.

2025 ప్రథమార్ధంలో 16 కొనుగోళు నమోదయ్యాయి. 2024 ప్రథమార్ధంలో 11 కొనుగోళ్లు ఉండగా, 2024 ద్వితీయార్ధంలో 17 కొనుగోళ్లు జరిగాయి. ఫిన్‌డవ్‌ను గ్రో 150 మి.డాలర్లకు కొనుగోలు చేయడం అతిపెద్ద లావాదేవీగా ఉంది. స్టాకోను ఇన్‌క్రెడ్ మనీ 35 మి.డాలర్లకు దక్కించుకుంది.

# ఈ ఆహారాలతో జీవిత కాలం పెంచుకోవచ్చు.. అవేంటంటే..?



ఆహారంలో మార్పులు చేసుకోవడం ద్వారా మన జీవితాన్ని ఆరోగ్యంగా ఉంచుకునే వీలుంటుంది. అదేవిధంగా జీవిత కాలాన్ని కూడా పెంచుకోవచ్చు అంటున్నారు పరిశోధకులు. కొన్ని రకాల ఆహారాలను నిత్యం తీసుకోవడం ద్వారా జీవిత కాలాన్ని పురుషుల్లో 13 ఏండ్ల వరకు.. మహిళల్లో 10 సంవత్సరాల వరకు పెంచుకోవచ్చునంటున్నారు.

పీఎల్ఓఎస్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, ఒక మహిళ తన 20 ఏండ్ల వయస్సులో మంచి ఆహారం తీసుకోవడం ప్రారంభిస్తే.. తన జీవిత కాలాన్ని 10 సంవత్సరాలు పెంచుకోవచ్చు. అలాగే ఒక పురుషుడు తన జీవితానికి 13 సంవత్సరాలు జోడించుకోవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం వృద్ధుల జీవిత కాలాన్ని కూడా పొడిగిస్తుందని ఈ అధ్యయనంలో వెల్లడించారు. నిత్యం తీసుకునే ఆహారంలో పచ్చి ఆకుకూరలు, కూరగాయలు క్రమం తప్పకుండా తీసుకుంటే 80 ఏండ్ల వృద్ధుడు కూడా ప్రయోజనం పొందవచ్చని వారు సూచిస్తున్నారు. ఈ వయస్సులో ఆహారంలో మార్పుతో వృద్ధులు తమ జీవిత కాలాన్ని 3.5 సంవత్సరాల వరకు పెంచుకోవచ్చునని వారు సెలవిస్తున్నారు.

సమతుల ఆహారం దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని, అకాల మరణం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీర్ఘాయువు కోసం అత్యంత ప్రయోజనకరమైన ఆహారాలైన చిక్కుళ్ళు.. ముఖ్యంగా బీన్స్, బఠానీలు, కాయధాన్యాలు తీసుకోవాలి. తృణధాన్యాలే కాకుండా వాల్ నట్స్, బాదం, పిస్తాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కూడా వ్యాధులు రాకుండా ఉంటాయి. ఆకులు, ధాన్యపు ఆహారాలు మనల్ని ఎక్కువ కాలం జీవించడానికి సహాయపడతాయని తమ అధ్యయనంలో పేర్కొన్నారు.

దీర్ఘాయువులో ఆహారం పాత్రపై నార్వేకు చెందిన పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. దీని కోసం ఒక నమూనాను తయారు చేసి.. రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన ఆహారాలు తినడం ద్వారా పురుషులు లేదా స్త్రీలు దీర్ఘాయువుతో ఎలా సంబంధం కలిగి ఉన్నారో పరిశీలించారు. అలాగే, సమతుల ఆహారం తీసుకున్న వారిలో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ఎలా ఆధిపత్యం చెలాయిస్తాయో గుర్తించారు. మన జీవిత కాలాన్ని పెంచుకునేందుకు నిత్యం పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకునేలా ప్లేట్‌ను సిద్ధం చేసుకోవాలి.

# జీర్ణవ్యవస్థ మెరుగవాలంటే ఈ మూడూ కీలకం!



న్యూఢిల్లీ : మనం తీసుకునే ఆహారం సాఫీగా జీర్ణమై మలినాలు విసర్జింపబడితేనే మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుంది. జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తేనే మనం ఆరోగ్యంగా ఉండగలుగుతాం. కొన్ని అనారోగ్యాలు, దురలవాట్లతో జీర్ణవ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. ఇలాంటి పరిస్థితి గ్యాస్, మలబద్ధకం, కడుపునొప్పి వంటి అనర్థాలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ సజావుగా, ఆరోగ్యంగా ఉండాలంటే మూడు అంశాల్లో జాగ్రత్తలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు.

ఆహారం జీర్ణమవడంలో ద్రవపదార్థాలు కీలక పాత్ర పోషిస్తాయి. డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకుంటూ నిత్యం తగినంత నీరు తాగాలి. ద్రవపదార్థాలు శరీరం పోషకాలను గ్రహించేలా చేయడంలో సహకరిస్తాయి. అదేసమయంలో అధిక మోతాదులో చక్కెర కలిసిన శీతల పానీయాలను తీసుకోవడం మానుకోవాలి. ఇక జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేసేందుకు క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక శ్రమ తప్పనిసరని పలు అధ్యయనాలు వెల్లడించాయి.

వాకింగ్, పైలేట్స్, రన్నింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలను ఎంచుకోవచ్చు. ఇక జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేయడంలో ఆహారం పాత్ర ను విస్మరించలేం. ఆహారంలో ఫైబర్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి. ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు తరచూ తీసుకోవాలి. ఇక తీపిపదార్థాలు, ఉప్పు, రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లను పరిమిత మోతాదులో తీసుకోవాలి.

# గర్భిణులు ఈ యోగాసనం వేస్తే ఇంత లాభమా?



గర్భిణులను మానసిక ఒత్తిళ్లు, శారీరక సమస్యలు వెంటాడుతూ ఉంటాయి. వాటినుంచి ఉపశమనం పొందడానికి యోగ సాధన మంచి మార్గం. ప్రసారిత పాద ఉత్థాన ఆసనం వేయడం ద్వారా మెదడుపై ఒత్తిడి తగ్గుతుంది. శారీరక బలం కలుగుతుంది. ఈ ఆసనం ఎలా వేయాలంటే..

ముందుగా రెండు కాళ్ల మధ్య అడుగున్నర దూరం ఉండేలా నిలబడాలి.

తర్వాత రెండు చేతులను నడుము మీద ఉంచాలి. ఊపిరి తీసుకుంటూ చేతులను నిదానంగా ముందుకు చాపాలి. రెండు భుజాలు సమాంతరంగా ఉండేలా చూసుకోవాలి.

ఇప్పుడు శ్వాస వదులుతూ చిత్రంలో చూపించిన విధంగా నడుమును ముందుకు వంచాలి. రెండు అరచేతులను నేలకు ఆనించాలి. తర్వాత కాళ్ల మధ్య దూరం మరికాస్త పెంచాలి. ఈ ఆసన స్థితిలో 20 సెకండ్లు ఉండి, నిదానంగా శ్వాసక్రియ కొనసాగించాలి.

చివరగా చేతుల మద్దతుతో కాళ్లను దగ్గరికి జరపాలి. నెమ్మదిగా పైకి లేచి పూర్వస్థితికి రావాలి.

ప్రయోజనాలు: మెదడుపై ఒత్తిడిని తగ్గిస్తుంది. తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. పొత్తి కడుపు దగ్గర శరీర అంతరభాగాలకు సత్తువనిస్తుంది.

చేయకూడనివారు: కండ్లు తిరుగుతున్న వాళ్లు ఈ ఆసనం చేయకూడదు. యోనా నుంచి రక్తస్రావం అవుతున్నా, వాంతులు అవుతున్నట్లు అనిపించినా ప్రయత్నించొద్దు. డాక్టర్ సలహా తర్వాతే ఆసనం ప్రయత్నించాలి.

# ఈ విషయాల్లో జాగ్రత్తగా లేకుంటే మీ గుండెకు డేంజర్ బెల్ మోగినట్టే !!

సరిహద్దులకు సైనికుడు ఎంతో, మనిషికి గుండె అంత! ఆ పిడికెడంత వ్యవస్థ మనల్ని అనేక అవస్థల నుంచి రక్షిస్తుంది. రెప్పపాటు సమయం కూడా విశ్రాంతి తీసుకోకుండా కంటికి రెప్పలా కాచుకుంటుంది. ఆ విశ్వసనీయ సేవకుడి మీద మరింత భారం వేయడం సరికాదు. అపసవ్య జీవనశైలితో, అనారోగ్యకర ఆహారంతో, అర్థంలేని ఆలోచనలతో గుండెను గండాల పాలు చేస్తున్నాం. గత ఏడాది, ప్రపంచ వ్యాప్తంగా దాదాపు కోటి మంది గుండె సంబంధమైన వ్యాధులతో మరణించారు. వీరిలో 60 లక్షల మంది 30 నుంచి 70 ఏండ్ల వయసు వారే. జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పటి నుంచి అయినా గుండెకు అండ ( %ఎముతీ ఎముశ్రీష్ట% )గా నిలుద్దాం!

గుండె కనుక రక్తాన్ని సరిగ్గా సరఫరా చేయకపోతే, రక్తం పేరుకుపోయి వాపు లాంటి సమస్యలు తలెత్తుతాయి. సాధారణంగా పాదాలు, కాళ్లలో ఈ లక్షణాలు అధికంగా కనిపిస్తాయి.

# పారాసిటమాల్ వాడకంతో గుండె పోటు, స్ట్రోక్ ముప్పు!



లండన్ : నొప్పి నివారణ మాత్ర పారాసిటమాల్‌ను నిత్యం వాడేవారిలో రక్తపోటు పెరిగి గుండెపోటు, స్ట్రోక్ ముప్పులకు దారితీయవచ్చని తాజా అధ్యయనం హెచ్చరించింది. గుండె జబ్బులు, స్ట్రోక్ ముప్పు ఉన్న వారికి పారాసిటమాల్ ప్రిస్క్రైబ్ చేసే ముందు జాగ్రత్తగా వ్యవహరించాలని పరిశోధకులు వైద్యులకు సూచిస్తున్నారు. 110 మంది అధిక రక్తపోటు రోగులపై యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్ పరిశోధకులు ఈ అధ్యయనం చేపట్టారు. అధ్యయనంలో భాగంగా వీరికి రెండువారాల పాటు రోజుకు ఒక గ్రాము చొప్పున నాలుగుసార్లు పారాసిటమాల్ ఇచ్చారు. పారాసిటమాల్ తీసుకున్న వారిలో నాలుగు రోజుల తర్వాత రక్తపోటులో గణనీయంగా పెరుగుదల గుర్తించారు.

గుండె పోటు, స్ట్రోక్ ముప్పు 20 శాతం పెరిగేలా వారిలో బీపీ అధికమైందని గమనించారు. బ్రిటన్‌లో ప్రతి పదిమందిలో ఒకరికి నొప్పుల నివారణ కోసం రోజూ పారాసిటమాల్ తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. ఇది ఎంత ప్రమాదకరమో తాజా అధ్యయనం వెల్లడించింది. ఇక బ్రిటన్‌లో ప్రతి ముగ్గురు పెద్దల్లో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. రక్తపోటును పెంచే ఇబుప్రొఫెన్ కంటే పారాసిటమాల్ సురక్షితమైన ప్రత్యామ్నాయంగా భావిస్తుంటామని అయితే గుండెపోటు, స్ట్రోక్ ముప్పున్న వారిలో పారాసిటమాల్ వాడకాన్ని నిలిపివేయాలని యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్‌కు చెందిన ప్రొఫెసర్ డేవిడ్ వీబ్ స్పష్టం చేశారు. నొప్పి నివారణ కోసం అవసరమైతే పారాసిటమాల్‌ను తక్కువ డోస్‌తో ప్రారంభించి క్రమంగా డోసు పెంచాలని తాము వైద్యులకు సూచిస్తున్నామని చెప్పారు.

అధిక రక్తపోటున్న రోగుల్లో నొప్పి నివారణకు పారాసిటమాల్ వాడితే రక్తపోటు పెరుగుతున్నట్టు కొందరు రోగుల్లో గుర్తించామని తెలిపారు. బీపీ రోగులకు పారాసిటమాల్ సిఫార్సు చేసే వైద్యులు ఈ అధ్యయనం నేపథ్యంలో ఆచితూచి వ్యవహరించాలని వెల్లడైందని చెప్పారు. నొప్పి మాత్రలు తప్పనిసరిగా వాడాల్సిన వారు పారాసిటమాల్‌ను తీసుకుంటే వారి రక్తపోటును నియంత్రణలో ఉంచుకునేందుకు ప్రత్యకంగా మందులు వాడాల్సిన అవసరం ఉందని అన్నారు.

# పీరియడ్స్ సమయంలో కడుపు ఉబ్బరం.. నివారణ ఇలా..!



పీరియడ్స్ సమయంలో మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటుంటారు. ఈ సమయంలో కడుపు ఉబ్బరం సమస్య చాలా సాధారణం. కొంతమందికి బహిష్టు సమయంలో ఈ సమస్య ఉంటే.. కొందరికి పీరియడ్స్ రావడానికి కొన్ని రోజుల ముందు నుంచే ఈ సమస్య మొదలవుతుంది. రుతుక్రమం సమయంలో వచ్చే హార్మోన్ల మార్పుల వల్లనే పీరియడ్స్ సమయంలో కడుపు ఉబ్బరం సమస్య వస్తుందని నిపుణులు సెలవిస్తున్నారు.

పీరియడ్స్ ప్రారంభానికి ముందు శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల పరిమాణం మారుతుంది. పీరియడ్స్ రావడానికి వారం ముందు ప్రొజెస్టెరాన్ హార్మోన్ స్థాయి తగ్గుతుంది. ఇది గర్భాశయం లైనింగ్‌ను విస్తరించడం వల్ల రక్తస్రావం జరుగుతుంది. ఈ మార్పులతో ప్రేగుల పని మందగిస్తుంది. దీని కారణంగా నీరు, ఉప్పు ఇక్కడ పేరుకుపోవడం మొదలవుతుంది. అలాగే, ప్రేగుల్లో సంకోచం కూడా ఉబ్బరానికి కారణమని వైద్య నిపుణులు చెప్తున్నారు.

పీరియడ్స్ ఉబ్బరం నివారణకు హోం రెమెడీస్

నిమ్మరసం: పీరియడ్స్ సమయంలో నిమ్మరసం తీసుకోవడం వల్ల అపానవాయువు సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్ కడుపు ఉబ్బరం సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలిపి తాగాలి.

కొబ్బరి నీరు: కొబ్బరి నీరు గ్యాస్ సమస్యను దూరం చేస్తుంది. అదేవిధంగా చాలా విటమిన్లు, ఖనిజాలను అందిస్తుంది.

అజ్వైన్ వాటర్: ఒక గ్లాసులో ఒక టీస్పూన్ ఓమ (వాము), చిటికెడు ఇంగువ, ఉప్పు కలిపిన నీటిని మరిగించి ఫిల్టర్ చేసి తాగుతూ ఉండాలి.

జీలకర్ర-నల్ల ఉప్పు: నల్ల ఉప్పు, వేయించిన జీలకర్ర పొడిని గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

అలోవెరా జ్యూస్: ఈ జ్యూస్ కడుపులో ఉండే బ్యాక్టీరియాను వదిలించడానికి సహాయపడుతుంది. కడుపు ఉబ్బరాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ రసాన్ని రోజుకు 2, 3 సార్లు త్రాగడం వల్ల మంచి ప్రయోజనాలు పొందవచ్చు.

వ్యాయామం: ఋతుస్రావం సమయంలో వ్యాయామం చేయడం కష్టం. అయితే, తేలికపాటి వ్యాయామాలు లేదా యోగా ఎంచుకోవాలి. నడక వల్ల కడుపు ఉబ్బరం కూడా తగ్గుతుంది.

ఈ పానీయాలను నివారించండి: టీ, కాఫీ, సోడా, కార్బొనేటెడ్ డ్రింక్స్ తాగడం మానుకోవాలి. ఈ డ్రింక్స్ తీసుకుంటే కడుపులో అపానవాయువును సృష్టించి ఇబ్బంది పెడుతుంది.

# వాసన, రుచి గుర్తించలేకపోతున్నారా..? అయితే ఈ విటమిన్ లోపం కావచ్చు..



సూర్యరశ్మి సమృద్ధిగా లభించే మన దేశంలో ఒకప్పుడు విటమిన్ డీ లోపం అనేది వినిపించేదే కాదు. అలాంటిది ఇప్పుడది ఎండమావిగా మారిపోయింది. మన దేశంలో దాదాపు 90 శాతం మందికి డీ విటమిన్ లోపం ఉన్నట్లు అధ్యయనాలు చెప్తున్నాయి. ఉదయం నీరెండలో నిలబడేంత టైం లేకపోవడం, తగిన పోషకాలున్న ఆహారం తీసుకోకపోవడం వల్ల డీ విటమిన్ లోపం కనిపిస్తున్నది.

మన శరీరంపై సూర్యకిరణాలు ప్రసరించడం వల్ల చర్మం కింద పొరల్లోని కొవ్వులు కరిగి డీ విటమిన్ ఉత్పత్తి అవుతుంది. ఈ విటమిన్ లోపం కారణంగా గుండె సంబంధ సమస్యలు, ఎముకలు గుల్లబారిపోవడం, రోగనిరోధక శక్తి సన్నగిల్లడం, కణ విభజన నియంత్రణ కోల్పోవడం వంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంటాం.

అయితే, డీ విటమిన్ తగినంత మోతాదులో కలిగి లేని వారు ఒక వయసు వచ్చాక వాసన, రుచిని కూడా కోల్పోతారు. వయసు కారణంగా బలహీనపడిపోవడం వల్ల ఈ విషయాన్ని త్వరగా గుర్తించలేరు. విటమిన్ డీ లోపం అనేది.. వాసన, రుచి కోల్పోవడం మధ్య సంబంధాన్ని కలిగి ఉంటుంది. ఇలాంటి వారు ఎక్కువ వాసనలను గుర్తించలేరు. ఆరు వాసనలను గుర్తించడం వరకే వీరు పరిమితమవుతారని న్యూట్రియంట్స్ జర్నల్‌లో ప్రచురించిన 2020 నాటి అధ్యయనంలో పేర్కొన్నారు.

ఒక రోజులో తగినంత మొత్తంలో విటమిన్ డీ పొందుతున్న వారితో పోలిస్తే.. ఈ విటమిన్ లోపించిన వారు భవిష్యత్ జీవితంలో రుచి, వాసనను గుర్తించలేని బలహీనతకు గురయ్యే అవకాశం 39 శాతం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు వెల్లడించారు. సరైన మోతాదులో డీ విటమిన్ లేనప్పుడు మనం తీసుకునే కాల్షియంను శరీరం పీల్చుకోదు. శరీరానికి కాల్షియం అందాలంటే డీ విటమిన్ ఉండాల్సిందే.

ఈ విటమిన్ లేమి వల్ల అలసట, నొప్పులు, ఒంట్లో బాగుండనట్లుగా అనిపించడం, మజిల్ పెయిన్, బోన్ పెయిన్, మెట్లు ఎక్కలేకపోవడం, కింద కూర్చుని లేచేప్పుడు ఇబ్బందిగా అనిపించడం, కాళ్ళు, పెల్విస్, హిప్స్ ప్రాంతం లో స్ట్రెస్ ఫ్రాక్చర్స్ వంటి లక్షణాలు కనిపిస్తాయి.

డీ విటమిన్ లోపాన్ని అధిగమించడానికి సూర్యరశ్మి చాలా కీలకమైనది. వేసవి కాలంలో నిత్యం 10-20 నిమిషాలపాటు సూర్య కిరణాలను శరీరంపై పడేలా చూసుకోవడం ద్వారా డీ విటమిన్ లోపాన్ని అధిగమించవచ్చు. అదే చలికాలంలో రెండు గంటలపాటు సూర్యరశ్మి పడేలా చూసుకోవాలని పరిశోధకులు సెలవిస్తున్నారు.

సూర్యరశ్మి నుంచే కాకుండా డీ విటమిన్ ముఖ్యంగా పాలకూర, కాలే, ఓక్రా, సోయా బీన్స్, వైట్ బీన్స్‌తోపాటు సార్డైన్, సాల్మన్ వంటి చేపలను తినడం వల్ల పొందవచ్చు. అలాగే, పాలు, కాడ్‌లివర్ ఆయిల్, గుడ్డు పచ్చ సొన, ఫోర్టిఫైడ్ మిల్క్, ఫోర్టిఫైడ్ యోగర్ట్‌లలో కూడా ఉంటుంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy